



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 305 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 10 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-




# మరోసారి మోసపోను

## మరో జన్మంటూ ఉంటే.. ఏజెన్సీలో పుడతా

- సేంద్రియ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయాలి
- మూడు రెట్లు పెరగనున్న గిరిజనుల ఆదాయం
- పీ4 కోసం బయటి నుంచి మార్గదర్శులను తీసుకొస్తా
- వంజంగి ప్రజావేదికలో సీఎం చంద్రబాబు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

'ఏజెన్సీ అంటే దేవుడు సృష్టించిన అద్భుతం. ఆహ్లాదకరమైన, .అందమైన కొండలే కాదు.. మంచి మనసున్న ప్రజలుండే ప్రాంతం. హెలికాప్టర్‌లో వస్తూ ఆ కొండలు చూస్తుంటే.. మళ్లీ జన్మంటూ ఉంటే ఇక్కడే పుట్టాలని, ఇక్కడే ఉండాలని అనిపించింది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం వంజంగిలో నిర్వహించిన 'ప్రజావేదిక'లో సీఎం మాట్లాడారు. "అరకు కాఫీ.. నేను ప్రమోట్ చేసిన బ్రాండ్. ఆ రుచిని ప్రపంచానికి పరిచయం చేసేందుకు నేను దిల్లీ వెళ్లినా, ప్రపంచం నలుమూలల నుంచి నా దగ్గరకు ఎవరొచ్చినా వారి చేతిలో అరకు కాఫీ పెడుతున్నా. పాడేరు ఏజెన్సీలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగవుతోంది. దీనిపై 2.46 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. ఇక్కడ సేంద్రియ వ్యవసాయం చేసి, దానికి అవసరమైన ధ్రువీకరణ ఇప్పించి, ఆ ఉత్పత్తులను వివిధ దేశాలకు ఎగుమతి చేయాలి. కాఫీ, మిరియాలు, మామిడి, - మిగతా2లో





## సంతకమైనా చేయండి.. క్షమాపణైనా చెప్పండి

- మరోసారి రాహుల్‌ను కోరిన ఈసీ
- "నిబంధనల ప్రకారం తన వ్యాఖ్యలు వాస్తవమని పేర్కొంటూ రాహుల్ సంతకం చేసి డిక్లరేషన్ సమర్పించాలి.

5



## 'ఆర్‌జీ కర్' నిరసనకారులపై లాఠీఛార్జి

- బాధితురాలి తల్లిపైనా పోలీసు బలప్రయోగం
- ర్యాలీలను అడ్డుకునేందుకు కోల్‌కతాలో భారీ ఏర్పాట్లు
- సెక్రటేరియట్ వైపు వెళ్లకుండా ఆందోళనకారుల అడ్డగింత

## బార్‌లా తెరిచేశారు!



- దుకాణాల పక్కనే షెడ్లు, టెంట్ల ఏర్పాటు
- బహిరంగంగా మద్యం సేవిస్తున్న మందుబాబులు
- అటుగా వెళ్లే మహిళలు, బాలలకు తప్పని ఇబ్బందులు
- గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు
- పట్టించుకోని ఎక్సైజ్, పోలీసు అధికారులు

2

## అద్వీక దర్యాప్తుకు సిట్ ఏర్పాటు

**సిట్ చీఫ్‌గా తిరుమలేశ్వర్‌రెడ్డి నియామకం**

**11 మంది ఇన్‌స్పెక్టర్లు, 10 మంది ఎస్‌ఐలు**

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

సంచలనం కలిగించిన అద్వీక ట్రేడింగ్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ కేసు దర్యాప్తునకుప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటైంది. దీనికి సంబంధించి ఎన్టీఆర్ పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బృందంలో 11 మంది ఇన్‌స్పెక్టర్లు, పదిమంది ఎస్‌ఐలను నియమించారు. సిట్‌కు చీఫ్ క్రైమ్స్ డీసీపీ తిరుమలేశ్వర్‌రెడ్డిని నియమించారు. ఇన్‌స్పెక్టర్లు ఆకుల నాగమురళీ (గవర్నర్‌పేట), సీహెచ్ ప్రకాశ్ (మాచవరం), వి.పవన కిషోర్ (పటమట), వాసిరెడ్డి శ్రీనివాస్ (గుణదల), డి.చవాన్ (నందిగామ రూరల్), డి.చంద్రశేఖర్ - మిగతా2లో

## గిరిజనలు అభివృద్ధి చెందితే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- మెలియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తాం
- పాతపట్నంలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

గిరిజనలు అభివృద్ధి చెందితే రాష్ట్రా భివృద్ధి సాధ్యమని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు.శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి మంత్రి వర్యుల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత నందమూరి తారక రామారావు గారు 1982లో గిరిజనుల అభ్యున్నతి కోసం ఐటీడీఏ వ్యవస్థను ఏర్పాటు చేశారని అన్నారు. అప్పటి నుంచి గిరిజనులకు విద్య, వైద్య, - మిగతా2లో

### తిరంగా యాత్రలు, మౌన ర్యాలీలతో

## స్వాతంత్ర్య వేడుకలు



- ఆగస్టు 14వ తేదీ నుంచి దేశ విభజన గాయాన్ని పురస్కరించుకుని మౌన ప్రదర్శనలు
- బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్
- రేపటి నుంచి మండల, జిల్లా స్థాయిలో తిరంగా ర్యాలీ
- ఆజాదికా అమృత మహోత్సవం నుంచి బీజేపీ పరంగా ప్రతి సంవత్సరం తిరంగాయాత్రలు



## ప్రధాని మోదీకి రాఖీ కట్టిన చిన్నారులు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ప్రధాని అధికారిక నివాసంలో రక్షా బంధన్ సందర్భంగా విద్యార్థులు, ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారి సభ్యులు ప్రధాని మోదీకి శనివారం రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. "సోదర సోదరీమణుల మధ్య అపరిమిత ప్రేమకు ప్రతీక ఈ రక్షా బంధన్. ఈ పండుగ మీ బంధాలను మరింత తీపికరంగా చేయాలని, ఆప్యాయత, సామరస్య భావాలను బలోపేతం చేయాలని, ప్రజలంతా ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా" అంటూ మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. సంస్కృతాన్ని ప్రాచుర్యంలోకి తేవడానికి తమ ప్రభుత్వం గత దశాబ్దంలో ఎన్నో ప్రయత్నాలు చేసిందని శనివారం ప్రధాని మోదీ ప్రపంచ సంస్కృత దినోత్సవం సందర్భంగా అన్నారు. "ప్రతి రంగంలోనూ సంస్కృత భాష ప్రతిబింబిస్తోంది. దీని ఉన్నతికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ - మిగతా5లో

# మరోసారి మోసపోను

-మొదటిపేజీ తరువాయి

సపోటా, జీడిపప్పు, పనస, నేరేడు, నిమ్మ, సీతాఫలం, కుంకుమ వంటివి మెరుగ్గా సాగుచేస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది. గిరిజన ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం కొన్ని కేంద్రాలు పెడుతున్నాం. కాఫీ, తేనె, రాగుల్లాంటి ఉత్పత్తులను అంతర్జాతీయ విపణిలోకి తీసుకెళ్లడానికి ప్రైవేటు వ్యక్తులతో జీసీసీ అవగాహన ఒప్పందం చేసుకుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే గిరిజనుల ఆదాయం మూడు రెట్లు పెరుగుతుంది. వెదురు ద్వారా 5వేల మంది డ్వాక్రా మహిళలకు ఏడాదికి రూ.లక్ష వచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం' అని ప్రకటించారు.

జీఓ నం.3పై త్వరలో నిర్ణయం: 'వైకాపా హయాంలో రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారు. ఎన్ని కష్టాలున్నా 'సూపర్ సిక్స్' అమలుచేస్తున్నాం. ఏజెన్సీలో గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేందుకు గతంలో తెదేపా హయాంలో తీసుకొచ్చిన జీఓ నం.3 కాంగ్రెస్, వైకాపా ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా రద్దయింది. అల్లూరి సీతారామరాజు కాలంలో బ్రిటిషువారి గుండెల్లో నిద్రపోయిన గిరిజనులు.. వైకాపా ప్రభుత్వంలో దీనిపై మాట్లాడటానికి భయపడ్డారు. గిరిజనులకు మేలుచేసే జీవో నం.3కి ప్రత్యామ్నాయంపై నిపుణులతో చర్చిస్తున్నాం. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటాం. పీ4 కోసం గిరిజన ప్రాంతాలకు బయట నుంచి మార్గదర్శులను తీసుకొచ్చి మీకు సహాయం చేసే బాధ్యత తీసుకుంటా' అని పేర్కొన్నారు.

'బాబాయిని చంపి వేరేవారిపై నేరం మోపినట్లు, వైకాపా నాయకులు తప్పు చేసి నాపై నేరం వేయాలనుకుంటున్నారు. నేను చాలా మొండివాడిని. ఇలాంటివారిని వదిలిపెట్టను. వై.ఎస్.వివేకానందరెడ్డిని ప్రత్యర్థులే చంపారని చెప్పి ఆయన కుమార్తె సునీతనూ నమ్మించారు. రౌడీయిజం, అబద్ధాలు రాజకీయాలకు అవసరమా? ఇప్పటికీ రౌడీయిజం చేయాలని చూస్తున్నారు. ఒకసారి మోసపోయాను. రెండోసారి మోసపోను. ఏజెన్సీలో గంజాయి పెంచి, పిల్లల జీవితాలు నాశనం చేయాలనుకున్న వ్యక్తులు కపట నాటకాలతో వస్తే క్షమించాలా? నేరస్థులు రాజకీయ ముసుగులో ఉంటే.. ముసుగు తీసి వారిని ఎక్కడ పెట్టాలో అక్కడ పెట్టి, మీకు రక్షణ ఇచ్చే బాధ్యత నాది' అని ముఖ్యమంత్రి భరోసా కల్పించారు. తమ పాలనలో ఏజెన్సీలోనే కాదు.. రాష్ట్రంలో ఎక్కడా గంజాయి పండించడం లేదని ధైర్యంగా చెప్పగలనని ప్రకటించారు. ప్రజావేదిక వద్ద గిరిజన ప్రాంతాల్లో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు.

పాడేరు మండలం వంజంగి ప్రజావేదిక కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**డోలి మోతలు లేని గిరిజన గ్రామాలను సృష్టిస్తాం: పవన్‌కల్యాణ్**

'డోలి మోతలు లేని గిరిజన గ్రామాలను కూటమి ప్రభుత్వం సృష్టిస్తుంది. అడవి బిడ్డలకు సకల సౌకర్యాలు అందాలి. ఆ లక్ష్యం దిశగా సర్కారు కృషిచేస్తోంది' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**ఆదివాసీల సంక్షేమానికి రూ.7,557 కోట్లు ఖర్చు చేశాం: లోకేశ్**

ఆదివాసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో రూ.7,557 కోట్లు ఖర్చు చేసిందని మంత్రి లోకేశ్ తెలిపారు. గిరిజనులకు అండగా ఉంటామని, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని ఎక్స్ వేదికగా హామీ ఇచ్చారు.

# గిరిజనలు అభివృద్ధి చెందితే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రధాన్యత ఇచ్చారని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఏడాదిలో రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు రూ. 1000 కోట్ల రూపాయాలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికే రూ. 230 కోట్ల రూపాయలు తాగునీరు సౌకర్యం కోసం నిధులు మంజూరు చేశామని అన్నారు. చిన్న తరహా పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నటు తెలిపారు.వాటితో పాటు పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గిరిజన యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు, ఉపాధి అవకాశాలు పొందేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ కేంద్ర ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా తీసుకు వెలుతున్నామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలన్ని అమలు చేశామని,తల్లికివందనం,అన్నదాత సుఖీభవ, మహిళలకు గ్యాస్‌సిలెండర్,పింఛన్లు పెంపు, అమలు చేశామని అన్నారు. ఈ నెల 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఒక్క పింఛన్లుకు రూ.32వేల కోట్లు ఖర్చు అవుతుందని అన్నారు. గిరిజన గ్రామాలకు ఇప్పటికే 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రానున్న రెండు సంవత్సరాల్లో అన్ని గిరిజన గ్రామాల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఫోన్లు సిగ్నల్ వ్యవస్థను మెరుగు పరిచేందుకు ఇప్పటికే



రూ.4 కోట్లతో బీఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఉపాధి అవకాశాలు పొందేందుకు 2014–2019 సంవత్సరంలో రుణాలు మంజూరు చేశామని గత ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని విమర్శించారు.

కార్యక్రమంలో శాసన సభ్యులు బి.రమణమూర్తి, మామిడి గోవిందరావు, జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ ఆర్డీవో కృష్ణమూర్తి,ఆదివాసీ సంఘ ప్రతినిధులు, పాల్గొన్నారు.

గత ప్రభుత్వం జిల్లాల విభజన అస్తవ్యస్తంగా చేశారు గత ప్రభుత్వం జిల్లాల విభజన అస్తవ్యస్తంగా చేశారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు, గిరిజన గ్రామాల్లో ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేవదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేశారని అన్నారు. రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ఎంతమంది ఉన్నా అందరికీ అమ్మ ఒడి ఇస్తామని చెప్పి ఒక్కరి మాత్రమే ఇచ్చారని అన్నారు. గత ఐదేళ్లలో ఇటు వంటి కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అధికారం చేపట్టాక మళ్లి ప్రారంభించామని అన్నారు. జిల్లా విభజనలో మన్యంకు వెళ్లిన ఐటీడీఏను కొత్తగా మెలియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

# మద్యం కేసులో జగన్ ఫ్యామిలీ

విజయవాడ

ఏపీలో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో.. ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటయింది. దాదాపు ఈ కేసులో 40 మంది వరకు నిందితులు ఉన్నారు. ఓ 12 మంది అరెస్టు అయ్యారు. మరి కొంతమంది పరారీలో ఉన్నారు. ఈ కేసులో ఏ 5 నిందితుడిగా ఉన్నారు విజయసాయిరెడ్డి. ఆయన అరెస్టు ఇంతవరకు జరగలేదు. ఈ కేసులో తొలుత అరెస్ట్ అయ్యారు రాజ్ కసిరెడ్డి. అనంతరం వైసీపీ హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారిగా పని చేసిన ధనుంజయ రెడ్డి, జగన్ ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి, జగన్ సన్నిహితుడు బాలాజీ గోవిందప్ప రెస్ట్ అయ్యారు. అటు తర్వాత మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అదుపులోకి తీసుకుంది సిట్. అక్కడకు కొద్ది రోజులకే రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. దీంతో ఇక తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం నడిచింది. అయితే ఈ కుంభకోణంలో జగన్ కుటుంబ సభ్యులకు సైతం ప్రముఖంగా వినిపించాయి.తొలి ఛార్జ్ షీట్లో జగన్మోహన్ రెడ్డి పేరు ప్రస్తావనకు తరచూ వచ్చింది. దీంతో అంతిమ లబ్ధిదారుడు ఆయనేనన్న టాక్ వినిపించింది. జగన్ అరెస్టు జరుగుతుందని కూడా ప్రచారం జరిగింది. అయితే ఇది రాజకీయ కక్షపూరిత కేసుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానించింది. ఈ కేసు నిలబడదని కూడా చెప్పుకొచ్చింది. కానీ ప్రత్యేక దర్యాప్తు బృందం లోతైన విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో లిక్కర్ కుంభకోణంలో ఉన్న నిందితులకు సంబంధించిన చిత్రాలు, వీడియోలు సోషల్ మీడియాలో దర్శనం ఇచ్చాయి. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వెంకటేష్ నాయుడు డబ్బుల నోట్ల కట్టలు లెక్కబెడుతూ కనిపించిన వీడియో ఒకటి బయటకు వచ్చింది. మరోవైపు చార్టెడ్ ఫ్లైట్లో ప్రముఖ హీరోయిన్ తో ఉన్న సెల్ఫీ కూడా హల్చల్ చేసింది. ప్రత్యేక విమానంలో డబ్బుల నోట్ల కట్టలు తరలిస్తున్న ఫోటోలు అంటూ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇవన్నీ మద్యం కుంభకోణంలో కొల్లగొట్టిన సొమ్ము అని.. తాడేపల్లి ప్యాలెస్ కు తరలించే ప్రయత్నంలో భాగంగా చిక్కిన ఫోటోలేనని టిడిపి కూటమి ఆరోపిస్తోంది. అయితే సిట్ చేతికి ఇలాంటి ఫోటోలు, వీడియోలు చాలా చిక్కినట్లు ప్రచారం నడుస్తోంది.అయితే ఈ లిక్కర్ కుంభకోణంలో ప్రధాన నిందితులంతా జగన్మోహన్ రెడ్డికి బంధువులేనన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కేసులో కీలక సూత్రధారి రాజ్ కసిరెడ్డి అని అందరికీ తెలిసిన విషయమే. అయితే ఆయన జగన్మోహన్ రెడ్డికి సమీప బంధువు అని టిడిపి సీనియర్ నేత ఆనం వెంకట రమణారెడ్డి వెల్లడించారు. 2019 ఎన్నికలకు ముందు రాజ్ కసిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలా చేరిన మరుక్షణం ఆయన జగన్మోహన్ రెడ్డి కోటరీలో చేరిపోయారు. మద్యం కంపెనీలు నిర్వహించే రాజ్ కసిరెడ్డికి జగన్ ఈమద్య కుంభకోణం బాధ్యతలు అప్పగించినట్లు వెంకట రమణారెడ్డి ఆరోపించారు. అయితే రాజ్ కసిరెడ్డి ఎవరో కాదని.. వైయస్ సుజాత రెడ్డి స్వయానా అల్లుడని సంచలన ప్రకటన చేశారు ఆనం. స్వయానా మేనత్త అల్లుడు కావడం, మద్యం వ్యాపారంలో అనుభవం ఉండడంతోనే జగన్ తన కోటరీలోకి రాజ్ కసిరెడ్డిని తీసుకొచ్చారని టిడిపి నేత తాజాగా ఆరోపించారు. తద్వారా ఈమద్యం కుంభకోణంలో వైయస్ కుటుంబ సభ్యుల హస్తం ఉందని ఆరోపిస్తోంది తెలుగుదేశం పార్టీ.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీని మార్చారు. ప్రభుత్వమే నేరుగా మద్యం దుకాణాలు నడిపింది. ఈ తరుణంలో మద్యం తయారు చేసే కంపెనీలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. డిష్టలరీలను సైతం తమ చెప్పు చేతల్లోకి తెచ్చుకొని.. భారీగా కమీషన్లు దండుకున్నారని తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే అనుమానం వ్యక్తం చేసింది. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. దాదాపు 18 వేల కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని.. 3500 కోట్ల రూపాయలు వైసీపీ నేతలు కొల్లగొట్టారని సిట్ తేల్చింది. అయితే ఈ మొత్తం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారుడు జగన్ అన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే మద్యం కుంభకోణమే అన్నదే జరగలేదని వైసిపి ఆరోపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డికి రాజ్ కసిరెడ్డి సమీప బంధువు అని తేలడం మాత్రం కొత్త మలుపు తిరిగినట్లు అయింది. ఈ అంశాన్ని టిడిపి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే అవకాశం కనిపిస్తోంది. మొత్తానికైతే మద్యం మకిలి జగన్ కుటుంబానికి అంటిందన్నమాట. చూడాలి మరి ఏం జరుగుతుందో..?

## అద్వైక దర్యాప్తుకు సిట్ ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

(మైలవరం), కె. కిషోర్‌బాబు (ట్రాఫిక్–3), ఎం. కిషోర్‌బాబు (సీసీఎస్), ఎ. సుబ్రహ్మణ్యం (టాస్క్ ఫోర్స్), ఎన్.రాజశేఖర్ (వీఆర్), పి.కనకారావు (పీసీఆర్), ఎస్ఐలు జి.రాజేంద్ర (కొత్తపేట), బిఅనూష (భవానీపురం), ఎం.ప్రశాంతి (గవర్నర్‌పేట), జె.భానుప్రసాద్ (కృష్ణలంక), జి.మహాలక్ష్మడు (నున్న సీసీఎస్), వి.రమ్యశ్రీసత్య (అజిత్ సింగ్ నగర్), జి.శంకరరావు (మాచవరం), జి.రేవతి (పటమట), బి. అభిమన్యు (నందిగామ), కె.సుధాకర్ (మైలవరం)తో ఓ టీము కూడా ఏర్పాటు చేశారు. సెంట్రల్ జోన్ ఏసీపీ కె.దామోదరరావు దర్యాప్తు అధికారిగా వ్యవహరిస్తున్నారు. సుమారుగా రూ.300 కోట్ల డిపాజిట్లను అద్వైక వ్యవస్థాపకుడు తాడే పల్లి శ్రీవెంకట ఆదిత్య సేకరించాడు. ప్రస్తుతం అతడిని టాస్క్‌ఫోర్స్‌లో విచారణ చేస్తున్నారు. ఖాతాదారుల నుంచి సేకరించిన డబ్బును దుబాయ్‌లో ఖబానా సంస్థకు హవాలా మార్గంలో మళ్లించినట్లు ఇప్పటికే తేలింది. ఈ కేసులో బ్యాంక్ ఖాతాల్లో జమ అయిన నిధులు, అద్వైక ఖాతాలకు వచ్చిన నిధుల విషయంలో ఎలాంటి రికార్డులు లేకపోవడంతో దర్యాప్తు ముందుకు సాగడం కష్టంగా మారింది. దీంతో అద్వైక అసలు గుట్టును తేల్చి బాధితులకు న్యాయం చేయడానికి సీపీ ప్రత్యేకంగా సిట్‌ను ఏర్పాటు చేశారు. సిట్‌లో ఉన్నవారంతా క్రైమ్స్ డీసీపీకి రిపోర్టు చేయాలని ఆదేశించారు.

# బార్‌లా తెరిచేశారు!



ఎస్.రాయవరం

పలు మద్యం దుకాణాల వద్ద చూస్తే ఇవి మద్యం షాపులా, లేక బార్‌లా అనే సందేహం కలుగుతుంది. పలు చోట్ల మద్యం షాపుల నిర్వాహకులు షెడ్లు, టెంట్లు ఏర్పాటు చేయడంతో మందుబాబులు బహిరంగంగానే మద్యం తాగుతున్నారు. ఎక్సైజ్ అధికారులు, పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఎస్.రాయవరం రెండు, ధర్మవరం అగ్రహారం ఒకటి, వ్యాపార కేంద్రమైన అడ్డరోడ్డు తిమ్మాపురం పరిధిలో ఒకటి, పెదగుమ్ములూరు పరిధిలో ఒకటి, గుడివాడలో ఒకటి, పెదఉప్పలంలో ఒకటి.. మొత్తం ఏడు మద్యం షాపులు ఉన్నాయి. వాస్తవానికి ప్రభుత్వం పర్మిట్ గదులకు అనుమతి ఇస్తే వాటిలో మద్యం తాగవచ్చు. కానీ మద్యం షాపుల వద్ద బహిరంగంగా మద్యం సేవించడం నిబంధనలకు విరుద్ధం. నిబంధనలను అతిక్రమించే షాపులపై చర్యలు తీసుకునే అధికారం ఎక్సైజ్ పోలీసులకు ఉంది. అలాగే బెల్టు షాపులు నిర్వహించకుండా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవచ్చు. కానీ మండలంలో ఇవేవీ అమలు కావడం లేదు.

**షెడ్లు, టెంట్లు ఏర్పాటు చేసి మరీ...**

అడ్డరోడ్డు తిమ్మాపురం, పెదగుమ్ములూరు, గుడివాడ, పెదఉప్పలం, ధర్మవరం అగ్రహారం, ఎస్.రాయవరం గ్రామాల్లో ఉన్న ఏడు మద్యం షాపులు ప్రధాన రహదారుల పక్కనే ఉండడంతో వాటి పక్కనే షెడ్లు, టెంట్లు, బడ్డీలను షాపుల నిర్వాహకులు ఏర్పాటు చేశారు. దీంతో మందుబాబులు బహిరంగంగానే మద్యం సేవిస్తున్నారు. దీని వలన అటుగా వెళ్లే మహిళలు, బాలలు ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా అన్ని గ్రామాల్లో బెల్టు షాపులను దర్జాగా నిర్వహిస్తున్నారు. గెడ్డపాలెం గ్రామంలో రూ.4 లక్షలు, గోకులపాడులో రూ.4.7 లక్షలు, పెట్టిగోళ్లపల్లిలో రూ.2.8 లక్షలకు బెల్టు షాపులు నిర్వహించుకునేలా బహిరంగ వేలం పాటలు నిర్వహించినట్టు తెలిసింది. మద్యం షాపుల వ్యాపారులు బెల్టు షాపుల నిర్వాహకులకు సీసాపై రూ.20 పెంచి అమ్మితే, వారు ఎంఆర్‌పీపై రూ.50లు పెంచి మందుబాబులకు విక్రయిస్తున్నారు. అంతేకాకుండా మండలంలోని పలు దాబాల్లో కూడా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఈ విషయాన్ని పాయకరావుపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా, బహిరంగంగా ఎవరైనా మద్యం సేవిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఎంఆర్‌పీ కన్నా అధిక ధరకు మద్యం విక్రయిస్తే మద్యం షాపులపై కేసులు నమోదు చేస్తామన్నారు.

## తిరంగా యాత్రలు, మౌన ర్యాలీలతో స్వాతంత్ర్య వేడుకలు

విజయవాడ



రేపటి నుంచి ఏపీవ్యాప్తంగా తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. శనివారం మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి బీజేపీ నేతలతో పీవీఎన్ మాధవ్ ఆడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. ఆగస్టు 14వ తేదీ నుంచి దేశ విభజన గాయాన్ని పురస్కరించుకుని మౌన ప్రదర్శనలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రేపటి నుంచి మండల, జిల్లా స్థాయిలో తిరంగా ర్యాలీ నిర్వహించాలని సూచించారు పీవీఎన్ మాధవ్. ఆజాదికా అమృత మహోత్సవం నుంచి బీజేపీ పరంగా ప్రతి సంవత్సరం తిరంగాయాత్రలు నిర్వహిస్తున్నామని వ్యాఖ్యానించారు. రేపటి నుంచి 14వ తేదీ వరకు తిరంగాయాత్రలు చేపడుతున్నట్లు తెలిపారు. తిరంగాయాత్రలు నిర్వహిస్తూ స్థానికంగా స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలను పరిశుభ్రం చేయాలని సూచించారు. స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాల వద్దకు వెళ్లి అక్కడ స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించాలని దిశానిర్దేశం చేశారు పీవీఎన్ మాధవ్ . వీర మరణం పొందిన సైనికుల కుటుంబాలను పరామర్శించి, అంజలి ఘటించాలని సూచించారు. ఆగస్టు 14వ తేదీ దేశ విభజన జరిగిన రోజును.. ఒక కాళరాత్రిగా జాతీయ వాదులం అందరం భావిస్తామని చెప్పుకొచ్చారు. అందువల్ల ఆ రోజు జిల్లా స్థాయిలో విభజన సమయంలో ఏర్పడిన పరిస్థితులపై ఒక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఈనెల(ఆగస్టు) 14వ తేదీ సాయంత్రం క్యాండిల్ లేదా కాగడాలను చేత బూని మౌన ర్యాలీలు నిర్వహించి ర్యాలీ అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడాలని సూచించారు పీవీఎన్ మాధవ్.

ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జాతీయ జెండాను బీజేపీ శ్రేణులు తమ ఇళ్లపై కుటుంబ సభ్యులతో కలసి పతాక ఆవిష్కరణలు చేసి సెల్ఫీ తీసుకోవాలని సూచించారు. బీజేపీ పార్టీ కార్యాలయంలో, బహిరంగ ప్రదేశాల్లో పతాక ఆవిష్కరణలకు స్థానికులను భాగస్వామ్యం చేసి ఒక పండుగ వాతావరణంలో ఆగస్టు 15 వేడుకలు నిర్వహించాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం 10 ఆగస్టు 2025




www.viswamvoice.com

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) కుటుంబం



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట గ్రామానికి చెందిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) తన పుట్టినరోజు పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నా పుట్టినరోజు తో పాటు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రావణ పౌర్ణమి జన్మ నక్షత్రం కావడంతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించాలని జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారని నియోజకవర్గం లోని ప్రముఖులు టిడిపి నాయకులు సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## సోమాలమ్మ ఆలయంలో పంచామృత అభిషేకం

దుర్గా హెూమం నిర్వహించిన భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వాహక రాష్ట్ర అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి



**జగ్గంపేట:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా, జగ్గంపేట హైస్కూల్ సమీపంలోని శ్రీ సోమలమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాస పౌర్ణమి సందర్భంగా కుంకుమపూజ, పంచామృతాభిషేకం, మండపారాధన, దుర్గా హెూమం కార్యక్రమాలను భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వాహక రాష్ట్ర అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి దంపతులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో భారతీయ ధర్మ పరిషత్ కార్యవర్గం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ శ్రీ సోమలమ్మ తల్లి అమ్మవారు జగ్గంపేట గ్రామదేవతల్లో పెద్ద అమ్మగా భక్తులను రక్షిస్తూ కోరికలు తీర్చే మహిమగల కల్పవల్లి అని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో ఆలయ నిర్మాణం జరిగిందని, గత ఎనిమిది సంవత్సరాలుగా ధర్మకర్తగా నేను లలిత బాబు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.

## ఆదివాసీ భూములకు రక్షణ కల్పించాలి




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో ఆదివాసీ సంఘం రాష్ట్ర కన్వీనర్ జక్కంపూడి రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల సాగులో ఉన్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని, నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను షెడ్యూల్డ్ ప్రాంతాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే ఏజెన్సీ వడ్డీ వ్యాపార నియంత్రణ చట్టాన్ని అన్ని ఆదివాసీలకు వర్తింప చేయాలని, ఉపాధి హామీ పథకం కింద వారికి 200 రోజుల పనిని కల్పించాలని కోరారు. తొలగించబడిన ఆదివాసీల జాబ్ కార్డులను పునరుద్ధరించాలని, ఆదివాసీ ప్రాంతాల్లోని అన్ని ఉద్యోగాలను ఆదివాసులకే కేటాయించాలని రాష్ట్ర కన్వీనర్ రాజు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాగులపల్లి అచ్చారావు, మామిడి రాంబాబు, మరిడమ్మ, సంకురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చెందుర్తి దారిదోపిడీ కేసులో ఐదుగురు ముద్దాయిల అరెస్ట్





**కాకినాడసిటీ, విశ్వంవాయిస్:** ఇటీవల జరిగిన దారి దోపిడీ కేసులో పోలీసులు పురోగతి సాధించారు. పిర్యాది సమీర్ ప్రజాపత్, తండ్రి కిరణ్, నల్లమందు వీధి, రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా అను వ్యక్తి భవానీ సిల్వర్స్‌లో గుమస్తాగా పనిచేస్తూ చుట్టుపక్కల ప్రాంతాలలోని వివిధ నగల దుకాణాలకు బంగారం మరియు వెండి వస్తువులను రవాణా చేస్తున్నట్లు, అతను ది. 28.07.2025న ఉదయం తన మోటార్‌సైకిల్ పై పెద్దాపురం, పిఠాపురం, గొల్లప్రోలులోని నగల దుకాణాల నుండి బంగారం, వెండి, డబ్బులు తీసుకోని తన మోటార్ సైకిల్ పై చెందుర్తి వెళుతుండగా రాత్రి సుమారు 08:00 గం.ల సమయంలో మార్గం మధ్యలో కల్వర్ట్ దగ్గరకు వెళ్ళేసరికి వెనుకవైపు నుండి నలుగురు వ్యక్తులు 2 మోటార్‌సైకిళ్ళపై వచ్చి పిర్యాదిని బ్లేడుతో బెదిరించి అతని వద్ద నుండి బలవంతంగా 51 గ్రాముల బంగారం, 12.5 కిలోల వెండి మరియు రూ.60,000/- నగదు దోచుకుని అక్కడి నుండి వెళ్ళిపోయినట్లు పిర్యాది ఇచ్చిన రిపోర్టుపై గొల్లప్రోలు పి.యస్. నందు క్రైమ్ నెంబర్ .145/2025 309(6), 126(2) బి ఎన్ ఎస్ (దారి దోపిడీ) గా కేసు నమోదు చేయడమైనది. కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్, ఆదేశాలమేరకు, కాకినాడ ఎ ఎస్ పి పర్యవేక్షణలో పిఠాపురం సి. ఐ మరియు సర్కిల్ ఎస్.ఐ సిబ్బందితో 4 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు సి సి కెమెరా ఆధారంగా ముద్దాయిలను గుర్తించి ది.09.08.2025 తేదీన జల్లూరు గ్రామ శివారులో ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేయడమైనది. వారిని రిమాండ్ రిపోర్ట్ తో పిఠాపురం జె ఎఫ్ సి ఎమ్ కోర్టు నందు హాజరుపరుస్తున్నామని అన్నారు.

**ముద్దాయిల యొక్క వివరాలు:**

1. రౌతు గోవిందు, తండ్రి (లేట్) బాలయ్య, వయసు 48 సం. లు,
2. గనిరెడ్డి సాయి ప్రసాద్ సాయి, తండ్రి శ్రీనివాస్, వయసు 27 సం. లు,
3. కోన సాయిబాబు సాయి, తండ్రి కృష్ణ, వయసు 20 సం.లు,
4. బొమ్మను విజయ్ ఆనంద్ విజయ్, తండ్రి రాము, వయసు 21 సం. లు,
5. కుక్కల శివ మణికంఠ ఏమణి, తండ్రి మహాలక్ష్మి, వయసు 20 సం. లు

ఐదుగురూ పెద్దాపురంకు చెందినవారు.

దొంగిలించబడిన సొత్తు: 51 గ్రాముల బంగారం, 12.5 కిలోల వెండి మరియు రూ.60,000/- నగదు

రికవరీ చేసిన సొత్తు: 51 గ్రాముల బంగారం, 12.5 కిలోల వెండి మొత్తం వాటి విలువ రూ.18,50,000/- లు

ముద్దాయిలు నేరానికి ఉపయోగించిన 2 మోటార్ సైకిళు ౄ(%ూ్రా39ఎఖీ%2802 యమహా %= 15, ూ్రా40ఖీూా% 4724 యమహా %మీ% 1 5)మరియు 5 సెల్ ఫోన్లు స్వాదీన పరుచుకున్నట్లు తెలిపారు.


## గర్భిణీ స్త్రీలకు పోషకాహారం పంపిణీ చేసిన డాక్టర్ పుల్లా ప్రసాద్



**కాకినాడ రూరల్,విశ్వంవాయిస్:** కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం లోని కరప మండలం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో శనివారం గర్భిణీ స్త్రీలకు మౌర్యా హాస్పిటల్ డాక్టర్ పుల్లాప్రసాద్ ఆధ్వర్యంలో పౌష్టిక ఆహారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గర్భిణీ స్త్రీలకు ఈ సమయంలో పౌష్టికాహారం అవసరమని, మా వంతు సహాయంగా గర్భిణీ స్త్రీలకు పండ్లు, రొట్టెలు, పౌష్టికాలతో కూడిన ఆహారము అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప మెడికల్ ఆఫీసర్ అఫ్రోజ్, యేసు రత్నం, మంగా పరమేష్, పోలిశెట్టి తాతీలు, పేపకాయల తణుకు రాజు, మంచాల శ్రీను, నారాయణమ్మ, సీత తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ సీతమ్మ సేవా సమితి మొదటి వార్షికోత్సవం





**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** డొక్కా సీతమ్మ వారి ఆశీర్వాదంతో మొదలుపెట్టిన అమ్మ సీతమ్మ సేవాసమితి దిగ్విజయంగా ఒక సంవత్సర కాలం ముగియడంతో రెండవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంలో ఈ సంస్థ సభ్యులు వార్షికోత్సవాన్ని కొత్తపేట ప్రభుత్వహాస్పిటల్ లో ఏర్పాటు చేయడం జరిగింది. సమాజం నాకేమి చేసింది అని కాకుండా నేను సమాజానికీ ఏమి చేయగలను అని ఆలోచించి రోజు కూలి నాలి చేసుకుని వ్యవసాయం,పెయింటింగ్,తదితర వృత్తులు చేసుకుంటున్న యువకులు కలిసి ఏర్పాటుచేసిన సేవా సమితి అమ్మ సీతమ్మ సేవా సమితి. ఇందులో ఉన్న సభ్యులు ప్రతినెలా కొంచెం కొంచెం డబ్బులు వేసుకొని చుట్టుపక్కల ఎవరైనా ఇబ్బందులకు గురవుతున్న అనారోగ్యం తొ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ప్రతి నెల ఒకరు లేక ఇద్దరు కు సహాయం చేస్తూ వస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయులు సందీప్ ముఖ్య అతిథిగా విచ్చేసారని తెలియజేశారు. వార్షికోత్సవం సందర్భంగా హాస్పిటల్ లో పేషెంట్స్ కి గర్భిణీ స్త్రీలకు పండ్లు రొట్టెలు పంచి పెట్టడం జరిగిందని 200 మందికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని సంఘ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాన బోయిన బాలాజీ సానబోయిన శ్రీను,మోటూరు శ్రీను, సాన బోయిన బుజ్జి,దొమ్మేటి హరి, సాన బోయిన సత్యనారాయణ సాన బోయిన సాయి, నూరుకుర్తి సత్యనారాయణ,పాశం చింతారావు, కొత్తపేట పంచాయతీ ప్రెసిడెంట్ బూసి విజయలక్ష్మి సలాది రామకృష్ణ గుబ్బల మూర్తి భయ్యా రాంబాబు, మారుతి ప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్స్ కంఠం శెట్టి శ్రీను,సుధీర్, చిట్టూరి లక్ష్మీ శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఆసుపత్రి డాక్టర్స్ కు సిబ్బందికి యాజమాన్యమునకు అమ్మ సీతమ్మసేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## విజయవంతమైన జమాతే ఇస్లాం హింద్ ధార్మిక మహాసభ




**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్** మండపేట జమాత్ ఇస్లాం హింద్ ఆధ్వర్యంలో ఆలమూరు లో నిర్వహించిన ఇస్లామీయ ధార్మిక మహాసభ విజయవంతమైనదని మండపేట జమాతె ఇస్లాం హింద్ అధ్యక్షులు ఫారుఖ్ అలీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండపేట లో ఆయన మాట్లాడుతూ ఆలమూరు పరిసర ప్రాంతాలలకు చెందిన ముస్లింలతో ఈ సభ నిర్వహించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమం లో జమాతె ఇస్లాం హింద్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ రఫీఖ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారనీ చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిలందరు ఇస్లామీయ ధార్మిక విధులను తుచ తప్పకుండా పాటించాలని పిలుపునిచ్చారు. అల్లాహ్ పట్ల అచెంచాల విశ్వాసం కలిగి ఉండాలని కోరారు. అల్లాహ్ ను ఆరాధిస్తూ జీవితం గడపలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జమాత్ ఇస్లాం హింద్ రాష్ట్ర కార్యదర్శులు మొహమూద్ షరీఫ్, ఎస్ ఎం షరీఫ్,హిమాయతుద్దీన్,జిల్లా బాధ్యులు అబుల్ ఆలా, ఆలమూరు మసీదు అధ్యక్షులు అహ్మద్ షా మహిళాజమాత్ బాధ్యులు జరీనా,అయిషా, జమీల పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## జగ్గంపేట సర్కిల్ పరిధి లో జూద క్రీడలపై కఠిన చర్యలు

సి ఐ వై ఆర్ కె శ్రీనివాస్



కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్(ఐపీఎస్ )ఆదేశాల మేరకు జిల్లాలో ఎక్కడా క్రికెట్ బెట్టింగ్లు, కోడిపందాలు, బొమ్మ బొరుసు, గుండాటలు, ఎత్తులాట, కోతా బంతి వంటి జూద క్రీడలు జరగకుండా పోలీసు విభాగం కఠిన చర్యలు చేపడుతోంది.ఈ క్రమంలో శనివారం గండేపల్లి ఎస్సై శివ నాగబాబు సిబ్బందితో కలిసి గండేపల్లి గ్రామంలో పేకాట రాయుళ్లపై దాడి చేసి 5 మందిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.2,850 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. జగ్గంపేట సర్కిల్ పరిధిలో ఎవరైనా జూద క్రీడలకు పాల్పడితే వెంటనే 100, 112, మొబైల్ నంబర్ 94407 96529, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 94949 33233 కు సమాచారం అందించాలని జగ్గంపేట సి.ఐ వై.ఆర్.కె. శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి మండల ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి


**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట మండల పరిధిలోని ప్రజలకు జగ్గంపేట సర్కిల్ పోలీసులు ముఖ్య సూచనలు జారీ చేసింది. ఇటీవల కురిసిన వర్షాల వలన కాలువలు, చెరువులు నీటితో నిండిపోయాయి. ఈ సందర్భంలో యువత నీటిలో స్నానాలు, ఈతలకు వెళ్లకూడదని తల్లిదండ్రులు తమ పిల్లలను నీటి మాస్‌ల దగ్గరికి అనుమతించకూడదని సూచించారు.అలానే దమ్ము ట్రాక్టర్లను తారు రోడ్లపై దమ్ము చక్రాలతో నడపడం వలన ప్రభుత్వం లక్షలాది రూపాయల వ్యయంతో వేసిన గ్రామీణ రహదారులు దెబ్బతింటున్నాయని తెలిపారు. కాబట్టి రోడ్డు మీదికి వచ్చే ముందు దమ్ము చక్రాలను తొలగించి సాధారణ టైర్లు ఉపయోగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. హెవీ లోడ్ వాహనదారులకు కఠిన హెచ్చరిక కొంతమంది హెవీ లోడ్ వాహనదారులు కృష్ణవరం టోల్ ప్లాజా ఫీజును తప్పించుకోవడానికి జగ్గంపేట, కిర్లంపూడి మండల గ్రామాల లోపలి ఇరుకు కాంక్రీట్ రోడ్లలోకి వాహనాలు మళ్లిస్తున్నారని, దీనివల్ల ట్రాఫిక్ అంతరాయం, రహదారి నాశనం, ప్రమాదాల ముప్పు పెరుగుతోందని పోలీసులు పేర్కొన్నారు. ఇకపై ఇలాంటి వాహనాలు గ్రామీణ రహదారుల్లోకి ప్రవేశిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జగ్గంపేట సీఐ వై.ఆర్.కె. శ్రీనివాస్ హెచ్చరించారు.

## కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా ఆళ్ల శ్రీమన్నారాయణ

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలసి ఆశీస్సులు తీసుకున్న టిడిపి మండల ఉపాధ్యక్షులు శ్రీమన్నారాయణ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా జగపతినగరం గ్రామానికి చెందిన ఆళ్ల శ్రీమన్నారాయణ ను జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియమించారు. ఈ సందర్భంగా జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కిర్లంపూడి మండల పార్టీ ఉపాధ్యక్షుడుగా నియమించినందుకు వారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడానికి విచ్చేసానని వారిని నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ మండల అధ్యక్షులు వీరం రెడ్డి కాశిబాబు ఆధ్వర్యంలో కిర్లంపూడి మండలంలో తెలుగుదేశం పార్టీని మరింతగా బలోపేతం చేయడం జరుగుతుందన్న అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్, కాళ్ల వెంకటేష్, హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఆళ్ళ బాబులు, జగపతినగరం ఎంపీటీసీ సభ్యులుఆళ్ల వెంకటరమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## ఎడిటర్ వాయిస్

# శాంతిదూత కాదు.. యుద్ధ పిపాసి

ఒకసారి ఓడి నాలుగేళ్ళ తర్వాత తిరిగి అధికారంలోకి వచ్చి, అమెరికా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టడం చాలా అరుదైన అంశం. అలాంటి అరుదైన అవకాశం దక్కిన అమెరికా అధ్యక్షుల్లో గ్రోవర్ క్లీవ్ లాండ్ ఒకరు కాగా, ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరొకరు. ట్రంప్ రెండవసారి అధికారంలోకి రావడానికి అమెరికాలో స్థిరపడ్డ భారతీయులూ తమవంతు కృషిచేసారు. ఎన్నికల వరకు భారత్ తన మిత్రదేశం, మోడీ తన మిత్రుడంటూ పొగిడిన ట్రంప్‌కు అధికారం రాగానే అహం నెత్తికెక్కింది. అక్రమ వలసదారులంటూ అత్యంత చులకన చేసి, కొంత మంది భారతీయులకు సంకెళ్ళు వేసి యుద్ధ విమానాల్లో భారత్‌కు పంపించి, అత్యంత అవమానకరంగా ప్రవర్తించిన ట్రంప్ భారత్‌పై ఇంకా తన అక్కసును వెళ్ళగక్కుతూ భారత్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలని ప్రయత్నించడాన్ని ప్రపంచ దేశాలన్నీ గుర్తించాలి. అధ్యక్ష ఎన్నికల ముందు వరకు రష్యాకు అనుకూలంగా, పుతిన్ కు రహస్య మిత్రుడిగా పేరొందిన ట్రంప్ తన అవసరం తీరగానే రష్యా పైన, రష్యాకు చిరకాల మిత్రదేశమైన భారత్‌పైన అసూయతో రగిలిపోతూ, టారిఫ్‌ల రూపంలో అర్థరహితమైన ఆంక్షలు విధించడం అనైతికం. ఏఏదేశాలు ఎవరితో స్నేహం చేయాలో, ఎవరి వద్ద ఆయుధాలు కొనాలో నిర్ణయించడానికి అమెరికాకున్న హక్కేమిటి? అర్హతలేమిటి? ప్రపంచాన్ని శాసించమని ట్రంప్‌కు ఎవరు అధికారమిచ్చారు? ఇతర దేశాలపై అమెరికా కర్ర పెత్తనమేమిటి? ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలకు అమెరికా ప్రత్యక్ష, పరోక్ష ప్రమేయం కారణం కాదా? రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి అమెరికా నాయకత్వంలోని నాటో దేశాల నిర్వాకమే మూల కారణం. రష్యాతో చమురు ఒప్పందం కుదుర్చుకోవడమే భారత్ చేసిన తప్పిదంగా అమెరికా భావించడం, భారత్ రష్యాతో ఆయుధ, ఇతర వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం మానుకోకపోతే అధిక టారిఫ్‌లు విధిస్తానని ప్రకటించి, అనుకున్న విధంగానే భారత్‌పై రెండు విడతలుగా 50% వరకు సుంకాలు విధించడం, ఇదే సందర్భంలో చిరకాల ప్రత్యర్థిగా భావించే చైనాపై కేవలం 30 శాతం టారిఫ్ విధించి, టారిఫ్ అమలుకు ఎక్కువ గడువును ప్రకటించడం ట్రంప్ ద్వంద్వ ప్రమాణాలకు దర్పణం పడుతున్నది. మిత్ర దేశమంటూనే భారత్‌కు వెన్నుపోటు పొడవడం ద్వారా ప్రపంచానికి ట్రంప్ ఇచ్చే సంకేతమేమిటి? భారత్ ఆర్థికంగా బలపడకూడదనే ఏకైక లక్ష్యమే ట్రంప్‌లో అగుపిస్తున్నది. రష్యాఉక్రెయిన్ యుద్ధానికి భారత్ కు సంబంధం ఏమిటి? భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కలిగి ఉండడం వలన రష్యా ఆర్థికంగా బలపడి ఉక్రెయిన్‌పై యుద్ధం చేయగలుగుతుందనే ట్రంప్ వాదన సత్యదూరం. ఉక్రెయిన్‌కు అమెరికా, నాటో దేశాలు ఆయుధ సహకారం అందించకపోతే ఇన్ని సంవత్సరాలుగా ఉక్రెయిన్ రష్యాతో యుద్ధం చేయగలిగి ఉండేదా? నాటోలో చేరాలనే జెలెన్ స్కీ నిర్ణయమే పుతిన్ ఆగ్రహానికి, ఉక్రెయిన్‌తో యుద్ధానికి మూలకారణం. ఇప్పటికైనా ఉక్రెయిన్ అధ్యక్షుడు తమ దేశం నాటోలో చేరబోదనే హామీ ఇవ్వగలడా? అమెరికా అందుకు ఉక్రెయిన్ ను ఒప్పించగలదా? ఉక్రెయిన్- రష్యా యుద్ధానికి చరమగీతం పలుకుతానని ప్రగల్భాలు పలికిన డొనాల్డ్ ట్రంప్, యుద్ధం ఆపలేక చివరికి ఉరిమురిమి మంగళం మీద పడినట్టు నెపమంతా భారత్‌పై నెట్టి, ప్రతీకార సుంకాలతో భారత్‌ను బెదిరించడం దశాబ్దాల ప్రజాస్వామ్య అమెరికా చరిత్రకు మాయనిమచ్చ. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీనుంచి తప్పుకుని ట్రంప్‌కు మద్దతునిచ్చిన రిపబ్లికన్ పార్టీ నాయకురాలు నిక్కీ హేలీ భారత్‌పై ట్రంప్ విధిస్తున్న వాణిజ్య సుంకాలను తప్పుబడుతూ, భారత్ వంటి బలమైన దేశంతో సంబంధాలను తెంపుకోరాదని సూచించడం గమనార్హం. అమెరికాలో ఇప్పటి వరకు ఎంతో మంది అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. కాని ట్రంప్ వంటి నాయకుడొస్తే ఏం జరుగుతుందో బహుశా అమెరికన్లు ఊహించి ఉండరు. ఇప్పటివరకు తాను ఆరు యుద్ధాలను ఆపానని, తాను లేకపోతే అణ్వాయుధ యుద్ధం జరిగి ఉండేదని, భారత్- పాక్ మధ్య కూడా తానే మధ్యవర్తిత్వం వహించి, యుద్ధాన్ని నివారించానని ట్రంప్ పదేపదే పేర్కొనడంలో ఎలాంటి ఔచిత్యం లేదు. నోబెల్ శాంతి బహుమతి కోసం ట్రంప్ ఇంతగా దిగజారిపోవడం సిగ్గుచేటు. ఉగ్రవాద దేశమైన పాక్‌కు మద్దతునీయడమే కాకుండా ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాక్ సైనికాధిపతి మునీర్‌తో కలిసి శ్వేతసౌధంలో విందారగించడం ట్రంప్ దిగజారుడు తనానికి నిదర్శనం. అన్ని రంగాల్లోను అభివృద్ధి సాధించానని చెబుతున్న అమెరికా నేడు ఆర్థికంగా పతనమైపోయింది. ఇతర దేశాల బలహీనతలపై దెబ్బకొట్టి, కొర్రీలుపెట్టి పరాన్నజీవిలా మనుగడ సాగించే దుస్థితి అగ్రరాజ్యానికి ఏర్పడడం దౌర్భాగ్యం.తమ వద్దే ఆయుధాలు కొనాలని అమెరికా వాంఛించడం మూర్ఖత్వం. శాంతి వచనాలు వల్లించే అగ్రరాజ్యాధినేత ట్రంప్‌కు ఆయుధాలతో సంబంధమేమిటి?



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ఆదివాసీ హక్కుల హననం ఇంకెన్నాళ్లు?

కొండకోనల్లో గలగలాపారే సెలయేళ్ళ మధ్య, పచ్చని ప్రకృతివడిలో జీవించే ఆదివాసీల హక్కులు, సంస్కృతులు, భాషలు, జీవనశైలుల గురించి చైతన్యం కల్పించాలనే లక్ష్యంతో ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ ఆదివాసీ దినం ముఖ్యఉద్దేశాన్ని మరచి మూడు దశాబ్దాలకు పైగా అయింది. పాలకులు దీన్ని ఒక జాతరలాగా లేదా ఒక పండుగగా దీన్ని మార్చేశారు. అభివృద్ధి పేరుతో జరుగుతోన్న విధ్వంసం వారి జీవితాల పాలిట శాపంగా మారింది. నేటికీ విద్య, ఉద్యోగ, ఉపాధి, వైద్యావకాశాలు గానీ, కనీస మౌలిక సదుపాయాలు గానీ వారికి అందుబాటులోకి రాలేదు. తమదైన ప్రత్యేక ఆచార వ్యవహారాలను, హక్కులను కోల్పోతున్నారు. తాము పోరాడి సాధించుకున్న హక్కులు క్రమంగా ఒక్కొక్కటిగా కనుమరుగవుతున్నాయి. అటవీ వనరులపై ఆదివాసీల హక్కుల పరిరక్షణకు సంబంధించిన సమస్యలపై 1982 ఆగస్టు 9వ తేదీన జెనీవాలో 26 మందితో ఒక సమావేశాన్ని నిర్వహించారు. 140 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలోనే అంతర్జాతీయ ఆదివాసీ దినం తేదీని ఖరారు చేశారు. ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం నేటికి ఐదువేల ఆదివాసీ తెగలు, 6700 భాషలు మనుగడలో ఉన్నాయి. మన దేశంలో 467 ఆదివాసీ తెగలు ఉండగా, వాటిలో 92% ఈనాటికీ అడవిపైనే ఆధార పడి, అర్ధాకలితో జీవిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 37 కోట్ల మంది ఆదివాసీలు వివిధ రకాల వివక్షలు ఎదుర్కొంటున్నారు. ఆదివాసీల హక్కులు, సంస్కృతుల రక్షణ కోసం ఐక్యరాజ్య సమితి ఆమోదించిన తీర్మానాలు, విధానాలు, అభివృద్ధి ఆశయాలు ఆచరణలో తుంగలో తొక్కేస్థితి. ఆదివాసీల అభివృద్ధిపై ఐక్యరాజ్యసమితిలో సంతకం చేసిన భారతదేశంలో ఆదివాసీలపై అనుసరిస్తున్న అత్యంత అమానుష విధ్వంసకాండ ఫలితంగా నిలువనీడ కూడా లేని పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వం చేపడుతోన్న ఆదివాసీ వ్యతిరేక చర్యలు వారిని నిత్యనిర్వాసితులుగా తయారు చేసింది. ద్రౌపది ముర్ముకి రాష్ట్రపతి పదవి ఇచ్చినంత మాత్రానే మోడీ ప్రభుత్వం ఆదివాసీలకు ఎంతో చేసినట్లు ప్రచారం చేస్తోంది. కానీ కనీసం రాష్ట్రపతి స్వగ్రామంలో సైతం కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడాన్ని కప్పిపెడుతోంది కేంద్రంలోని ప్రభుత్వం. 805 ఆదివాసీ గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలని 1980లో వేసిన భూరియా కమిషన్ చేసిన సిఫార్సులను సైతం బుట్టదాఖలు చేశారు. ఐదవ షెడ్యూల్‌లో ఈ ఆదివాసీ గ్రామాలు లేకపోవడం వల్ల 1 ఆప్ 70 లాంటి చట్టాలు అమలు కావడం లేదు. ఆదివాసీ హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం, తమ సంస్కృతీ సాంప్రదాయాల పరిరక్షణ కోసం శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా ఆదివాసీలు అనేక హక్కులు సాధించుకోగలిగారు. ఆ



ఉద్యమాల ఫలితంగా 1 ఆఫ్ 70 చట్టం, పెసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టాలు ఆదివాసీలు సాధించుకోగలిగారు. కానీ ఆచరణలో అవి అమలు చేయడంలేదు. ఇక అడవులనూ, వనరులనూ, ఖనిజాలనూ కార్పొరేట్లకు ధారాదత్తం చేసే ప్రయత్నంలో మోడీ ప్రభుత్వం చేస్తోంది. అదానీకి, అంబానీకి, మిట్టల్‌కు అటవీ సంపద కట్టబెడుతోంది మోడీ ప్రభుత్వం. అంతకంటే ఘోరంగా 2019లో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం చట్టప్రకారం ఆదివాసీలుగా నిర్ధారించబడని వారంతా నేరస్థులు. కనుక వారిని అడవుల నుంచి గెంటివేయాలన్న తీర్పు ఆదివాసీల నెత్తిన కత్తిలా వేలాడుతూనే ఉంది. అటవీ, అటవీయేతర భూములను, ఉమ్మడి భూములను ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేయడానికి పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలు ఆటంకంగా వున్నందున వీటిని నిర్దాక్షిణ్యంగా రద్దు చేయడానికి అటవీ సంరక్షన నియమాల పేరుతో 2023 లో తీసుకొచ్చిన చట్టంతో ఆదివాసీలు ఇప్పటి వరకు పోరాడి సాధించుకున్న అన్ని హక్కులూ అణచివేతకు గురవుతాయి. మరోవైపు ఆపరేషన్ కగార్ పేరుతో, మావోయిస్టు రహిత భారత్‌ను సృష్టిస్తామంటూ మోడీ ప్రభుత్వం ఆదివాసీలపై యుద్ధం ప్రకటించింది. గత మార్చిలో చత్తీస్ గఢ్ రాష్ట్రంలో 7000 ఎకరాల్లోని చెట్ల నరికివేతకు నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రలో గత మే నెలలో 2324 ఎకరాల్లో 1,23,000 చెట్లు నరికివేతకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు గత ఫిబ్రవరి, మార్చి నెలల్లో బైలదిల్లా 1, బైలదిల్లా 2, బైలదిల్లా 3 గనులను ప్రైవేటుపరం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన దంతెవాడ, కాంకేరు జిల్లాల్లో 7000 ఎకరాల గనులు 50 సంవత్సరాలకు లీజుకిచ్చారు. బాక్సైట్ ఖనిజాల కోసం తూర్పు కనుమలు జల్లెడ పడుతున్నారు. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం టెండర్లు పిలిస్తే 58 జాతీయ, అంతర్జాతీయ బహుళజాతి సంస్థలు దానికి హాజరయ్యారంటే ఆదివాసీ ప్రాంతాల్లో జరుగుతున్నదేమిటో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు ఎపిఓ అభివృద్ధి పేరుతో ప్రభుత్వం చేస్తోన్న చర్యలు ఆదివాసీల జీవితాల్లో కల్లోలం సృష్టిస్తున్నాయి. అటవీ భూములలో టైగర్ జోన్లు, ఎలిఫెంట్ జోన్లు, ఎకో టూరిజం సౌకర్యాలు వంటి కొన్ని అటవీయేతర కార్యకలాపాలను ప్రభుత్వం అనుమతిస్తోంది. వీటికి ప్రపంచ బ్యాంకు నిధులను సమకూరుస్తోంది. అభివృద్ధి ప్రాజెక్టుల కారణంగా భారత దేశంలో గత 50 ఏళ్ళలో దాదాపు 5 కోట్ల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఆదివాసీ ప్రాంతాల్లోని దీర్ఘకాలిక పోషకాహార లోపం, రక్తహీనత వారిని అనారోగ్య కుహరంలోకి నెడుతోంది. రక్షిత మంచినీరు, వైద్యం వారికి అందని ద్రాక్షగానే మిగిలింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆదివాసీలు తమ హక్కుల కోసం, ప్రత్యేక సంస్కృతీ సాంప్రదాయాల రక్షణకోసం, అడవులు, పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమాజ మార్పుకోసం జరిగే ఉద్యమాల్లో ఆదివాసీల హక్కుల సాధన కూడా ఒక భాగం. ఆ ఉద్యమాల ద్వారానే ఆదివాసీల హక్కుల సాధన సాధ్యమవుతుంది.

# బీహార్‌లో ఈసీ ఘరానా మోసం

ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమిషన్-ఇ.సి) తాజాగా విడుదల చేసిన అడ్వర్టయిజ్‌మెంట్ల హడావుడి పచ్చి కపటత్వానికి పరాకాష్టగా వుంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందుగా తాను చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓట్ల పరిశీలన(సర్)లో అందరినీ కలుపుకుని పోతున్నట్టు చాటుకునేందుకే అది ఉద్దేశితమైంది. ఈ ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలూ పాల్గొంటున్నాయని ఆ అడ్వర్టయిజ్‌మెంట్ చెబుతున్నది. ఇప్పటి వరకూ దేశంలో తీసుకువచ్చిన ఎన్నికల సంస్కరణలన్నీ ఇ.సి, రాజకీయ పార్టీల భాగస్వామ్యంతోనే జరిగాయి. ఆఖరుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎం.సి.సి) కూడా రాజకీయ పార్టీల ఏకాభిప్రాయం ప్రాతిపదికతోనే రూపొందింది. ఎం.సి.సి కి ఎలాంటి రాజ్యాంగ ఆధారం లేకున్నా ఈ పద్ధతికి వున్న బలం, దృఢత్వం వల్ల దాని అమలుకు సవాళ్లు లేకుండా పోయాయి.బీహార్‌లో సర్ నేపథ్యంలో జాతీయ పార్టీలన్నీ ఇ.సి తో చర్చలు జరిపినా ఈ భారీ కసరత్తు చేపట్టబోతున్నట్టు కనీస సూచనగా కూడా చెప్పింది లేదు. కనుక ఇ.సి చెబుతున్నట్టు ఇది అందరి భాగస్వామ్యంతో నడుస్తున్నదనడం కన్నా సత్యదూరం మరేమీ వుండదు.ఏమైనా, ఈ విషయంలో మొదటి దశలో ఇ.సి ఒక బూటక లక్ష్యం వెల్లడించిన తీరులోనే తేలిపోయింది. ఇది అత్యంత ఆందోళన కలిగించేదని. ఇది ఏ విధంగానూ పున:పరిశీలన కానే కాదు. నిజానికిది మొత్తం తిరగదోడే తతంగం. స్వతంత్ర భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని పాదుకొల్పిన తీరు మౌలికంగా వయోజన ఓటింగు హక్కు ప్రాతిపదిక పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి గొప్ప నమూనాగా తీర్చిదిద్దబడింది. మొదటి ఎన్నికల కమిషనర్ దీనికి రెండు ప్రాథమిక కొలబద్దలపై వాస్తవ రూపమిచ్చారు. మొదటిది- సర్వజనులకూ ఓటు హక్కు ఇవ్వడం. రెండవది-ఓటర్ల జాబితా రూపకల్పన బాధ్యత ఎన్నికల సంఘానిది తప్ప వ్యక్తిగతంగా ఆ ఓటర్లపై వుంచకపోవడం. రాజ్యాంగంలోని 326వ అధికరణం సార్వత్రిక ఓటు హక్కు కల్పించాలని స్పష్టంగా చేస్తున్న నిర్దేశం వల్లనే ఇది జరిగింది. పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఏ సమయంలోనూ ఓటరుపై పెట్టింది లేదు. 326వ అధికరణాన్ని గనక లోతుగా పరిశీలిస్తే ఓటు హక్కు సార్వత్రిక కల్పనపై తప్ప పౌరసత్వంపై వక్కాణింపు ఇవ్వలేదు. ఓటర్ జాబితాల పరిశీలన నిరంతరం జరుగుతుంటుంది. ఆ విధంగా తాజా పర్చే ప్రక్రియకూ భరోసా వుంటుంది. ప్రస్తుత ఇ.సి పరమ పవిత్రమైందిగా చెబుతున్న 2003 ఓట్ల సవరణలో కూడా ఓటర్ల నుంచి పౌరసత్వ ఆధారం ప్రత్యక్షంగా అడిగింది లేదు. ఇ.సి పాత రికార్డులు, ఆ కాలపు మీడియా నివేదికలు ఈ వాస్తవానికి నిదర్శనంగా వున్నాయి. కానీ సర్ ప్రక్రియ కృత్రిమంగా సృష్టించిన పేరు గనకే ఈ రికార్డులలో ఎక్కడా కనిపించదు. అది సమగ్రమైంది కాదు, స్థూలమైందీ కాదు. ఇది పౌరసత్వాన్ని నిరూపించే బాధ్యత ఓటరుపై మోపుతున్నది. మొదటి నుంచి అనుసరిస్తున్న ప్రాథమిక సూత్రాలకే ఇది వ్యతిరేకం. జులై 27న ఇ.సి విడుదల చేసిన పత్రికా ప్రకటన మేరకు 7.24 కోట్ల నమోదు (ఎన్యూమరేషన్) పత్రాలు




సేకరించబడ్డాయి. ఈ పేర్లు మాత్రమే రిజిస్టర్‌లో చోటు పొందుతాయి. కానీ 2025 జూన్ 24న సర్ ప్రారంభించిన రోజున రాష్ట్ర ఓటర్ల జాబితాలో 7.89 కోట్ల ఓట్లు వున్నాయి. మిగిలిన వారు చనిపోయారనీ (22 లక్షల మంది) తమ నివాసాన్ని శాశ్వతంగా మార్చుకోవడమో లేక ఆచూకీ తెలియకపోవడమో (36 లక్షలు) జరిగిందనీ, ఒకటి కన్నా ఎక్కువ చోట్ల నమోదైనారనీ (7 లక్షలు) ఇ.సి చెబుతున్న మాట. తక్కిన వారు కారణమేదైనా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఇష్టపడటం లేదని (వీరి సంఖ్య చెప్పడం లేదు) అంటున్నది. సర్ ఉత్తర్వు ప్రకారం ఈ 65 లక్షల మందికి ఓటర్ల జాబితా డి.ఇ.ఆర్ లో చోటు వుండదు. నిజంగా ఇంత పెద్ద సంఖ్య చాలా ఆందోళన కలిగిస్తుంది. 2020 ఎన్నికలలో బీహార్ ఓటర్ల సంఖ్య 7.36 కోట్లయితే 2025లో అంతకన్నా తక్కువగా వుంటుందన్న మాట. గత రికార్డులను బట్టి చూస్తే ఇది అత్యంత అసాధారణ పరిణామం. అదే అనేక ప్రశ్నలు లేవనెత్తుతుంది. ఎవరైనా సరే శాశ్వతంగా రాష్ట్రం నుంచి వలస వెళ్లిపోయారని నిర్ధారించే ముందు ఒక్కొక్కరి విషయమై క్షుణ్ణంగా విచారణ జరపాల్సిన అవసరం వుండదా? కేవలం 30 రోజులలో 36 లక్షల మంది వ్యక్తులు శాశ్వతంగా వలస పోయారని విచారణ చేయడం ఎలా సాధ్యమవుతుంది? బీహార్‌కు చెందిన వలస కార్మికులపై చేసిన ఒక అధ్యయనం ప్రకారం వారిలో 90 శాతం మందికి ఈ ఫారాలు సమర్పించడం మాట అటుంచి అసలు సర్ గురించి తెలియనే తెలియదు. ఇక పెద్ద సంఖ్యలో చనిపోయినట్టుగా ప్రకటించిన వారి విషయానికి వస్తే 2025 సంపూర్ణ జాబితాలో ప్రస్తావనే లేకుండా దీన్ని ఎలా నిర్ధారిస్తారన్నది కూడా ప్రశ్న. ఒక్కసారి గనక అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా మొత్తం డి.ఇ.ఆర్ ప్రచురించినట్టయితే ఇది మరింత స్పష్టమవుతుంది. తీవ్రమైన తేడాలున్నట్టు అర్థమవుతుంది. జాబితా ప్రామాణికత గురించి ఒక అంచనాకు రావడానికి వీలుగా ప్రముఖ సెఫాలజిస్టు యోగేంద్ర యాదవ్ ఓటరు జనాభా నిష్పత్తి (ఇ.ఆర్) అనేది రూపొందించారు. జులై నెల మొదట్లోనే బహుళ పార్టీల ప్రతినిధివర్గం కలుసుకున్నప్పుడు బీహార్ ఓటర్ల జాబితాలో 20 శాతం బూటకమని సి.ఇ.సి ప్రకటించారు. ఆ కారణంగా వాటిని తొలగించాలని సి.ఇ.సి చెప్పిన నేపథ్యంలో ఈ లెక్క అవసరమవుతుంది. అసలు మొత్తం ప్రక్రియ ముగియకుండానే ఇలాంటి నిర్ధారణ ప్రకటించడమంటే దాన్ని ముందే నిర్ణయించారనీ, ఇష్టానుసారం నిర్ణయించారని భావించాల్సి వుంటుంది. జనాభా అంచనాలపై సాంకేతిక బృందం నివేదిక (2019) లోనూ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలు రాష్ట్రాల వారీగా సంవత్సరాలు, వయస్సుల వారీగా జనాభా లెక్కల ప్రాతిపదికన తయారు చేసిన అంచనాలు ఇందుకు అత్యుత్తమమైన ఆధారవనరుగా వుంటాయి. ఇటీవల అంటే జనవరి 2025లో కూడా భారత ప్రభుత్వం, ఇ.సి.ఐ లు ఈ అంకెలనే ఉపయోగించుకున్నాయి. డి.ఇ.ఆర్ లో అర్హులైన ఓటర్ల సంఖ్యను ఆ వయస్సుల వారీ సంఖ్యతో భాగిస్తే ఇ.ఆర్ నిష్పత్తి వచ్చేస్తుంది. ఈ స్కోరు వంద శాతం వస్తే బాగా చక్కగా సరిపోయినట్టు భావించాలి. 2024లో చూస్తే ఈ అఖిల భారత స్కోరు 99 శాతం వుంది. తేడా ఒక్క శాతమే గనక ఇది ఆరోగ్యకరమైన పరిస్థితి. 97 శాతం స్కోరుతో బీహార్ జాతీయ సగటు కంటే కొంత వెనకబడి వుంది. అంటే ఆ ఓటర్ల జాబితా పెంచడంగాక కొంచెం తగ్గించబడిందని భావించాలి. జూన్ 24న సర్ ప్రకటన వెలువడిన రోజున బీహార్‌లో ఇ.ఆర్ నిష్పత్తి 97 శాతం. అప్పటికి ఇ.సి చెప్పినట్టు సర్ ప్రకారం మరింత కుదించక ముందే అంత తక్కువగా వుందన్నమాట. గత అయిదు ఎన్నికలతో పోలిస్తే ఇది చాలా ఆకస్మికమైన తీవ్రమైన తగ్గుదల. అంతేగాక మిగిలిన అన్ని రాష్ట్రాల కన్నా తక్కువగా వుంది.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# ప్రతిఇంటిపై జాతీయ జెండా ఎగరవెయ్యాలి

దేశం పట్ల ప్రజల ఐక్యత,దేశభక్తిని మరింతగా చాటేలా ఉండాలి

హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను విజయవంతం చేయండి

ఎమ్మెల్సీ సోము వీర్రాజు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణ ఏర్పాట్లు సమావేశం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శనివారం ఉదయం బిజెపి తూర్పు గోదావరి జిల్లా కార్యాలయంలో రాజమండ్రి సిటీ,రూరల్ అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు,శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బిజెపి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణ గురించి కార్యాచరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ దేశం పట్ల ప్రజల ఐక్యతను మరియు దేశభక్తిని మరింతగా చాటే విధంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో ప్రజలు కూడాపెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని తిరంగా యాత్రలను, హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను




విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ జిల్లాలో ఆగష్టు 10 నుంచి 13వ తేదీ వరకూ మండలాల వారీగా తిరంగా యాత్రలు, ఆగస్టు 14వ తేదీన దేశ విభజన కారణాలు – తదానంతర పరిస్థితి గురించి నేటి తరం వారికి తెలిసేలా ఎగ్జిబిషన్, ఆగస్టు 13వ తేదీ ఉదయం రాజమహేంద్రవరం లో జాతీయ జెండాలతో భారీ బైక్ ర్యాలీ, ఆగస్టు 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని కార్యక్రమాలు రూపొందించామని, ఈ కార్యక్రమాలను పార్టీలకు అతీతంగా నిర్వహిస్తామని,దేశభక్తి కలిగిన పౌరులందరూ ఉత్సాహంగా పాల్గొనాలని పిక్కి నాగేంద్ర కోరారు. ఈ సమావేశంలో బిజెపినాయకులు రేలంగి శ్రీదేవి,బొమ్ముల దత్తు, రొంగల గోపి శ్రీనివాస్,అడబాల రామకృష్ణ,ఉన్ని కృష్ణన్,నర్సిపల్లి హారిక,మద్దిపాటి రజిని, కురగంటి సతీష్,ఎనుముల రంగబాబు, పన్నాల లక్ష్మి సంతోషి,ఆకుల శ్రీధర్, మట్టాడి రమణ,పాతూరి రవిశంకర్, స్వామి సూర్య కిరణ్,తగరం సురేష్, వీర వీరాంజనేయులు,కందుకూరి మనోజ్,రత్నా రెడ్డి,నిల్లా ప్రసాద్, మీనాక్షి,బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక భవనం పూర్తి చేయాలని కోరడం తప్పా : మండిపడిన బొజ్జ రామకృష్ణ

నేను ఎలక్ట్రికల్ వర్క్ చేస్తాను

– యాళ్ళ శ్రీనివాసరావులా రాజకీయ నాయకుల బూట్లు తుడవను

– నేను క్లైములో కమీషన్లు తీసుకుంటానని నిరూపించగలరా?

– బొజ్జ రామకృష్ణ సవాలు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** నేను ఎలక్ట్రికల్ కార్మికుడినని,తన కూడా వస్తే తాను ఏ విధంగా ఆపని చేసి సంపాదించుకుంటానో టీఎన్టీయూసీ నాయకుడు యాళ్ళ శ్రీనివాసరావుకు తెలుస్తుందని గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బొజ్జ రామకృష్ణ అన్నారు.తాను ఎలక్ట్రికల్ వర్కర్ ను కాదని తనపై యాళ్ళ శ్రీనివాసరావు చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బొజ్జ రామకృష్ణ మాట్లాడుతూ తాను ఎన్నో ఏళ్లుగా కార్మికుల సంక్షేమం కోసం పోరాటం చేస్తున్న సంగతి అందరికి తెలుసని,యాళ్ళ శ్రీనివాసరావు మాదిరి రాజకీయ నాయకులు బూట్లు తుడవనని, సాయంత్రం అవగానే మద్యం సేవించి పడుకోనని ఘాటుగా విమర్శించారు. క్లైములు చెల్లించిన సమయంలో తాను వారి నుంచి రూ.మూడువేలు, నాలుగు వేలు కమీషన్లు తీసుకుంటానని నిరూపించగలరా అని ఆయన




ప్రశ్నించారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కూడా తాను సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని,క్లైములు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేశానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంద రోజుల్లో తమ కోర్కెలు నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని నాడు చంద్రబాబు,పవన్ కల్యాణ్ ఎన్నికల్లో హామీ ఇచ్చారని,400 రోజులు దాటినా ఇంతవరకు ఎందుకు నెరవేర్చలేదని బొజ్జ రామకృష్ణ ప్రశ్నించారు. రాజమండ్రిలో శ్రామిక భవనం నిర్మాణం పూర్తి చేయించాలని కోరుతూ రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ను మూడుసార్లు కలిశామని ఆయన తమను వైసీపీ వారిమని నిందించి పని చేయకుండా బయటకు పంపించారని ఆయన ఆరోపించారు.గతంలో నాటి ఎంపీ మార్గాని భరత్, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆశీస్సులతో క్వారీ మార్కెట్ సెంటర్ లో శ్రామిక భవనానికి శంకుస్థాపన చేసుకున్నామని ఇప్పుడు కూటమి ప్రభుత్వం హయాంలో దానిని పూర్తి చేయాలని కోరడం తప్పా అని ఆయన ప్రశ్నించారు.పార్టీలకు అతీతంగా పని చేయాల్సిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తమపై ఓ పార్టీ ముద్రవేసి దూరం పెట్టడం సమంజసం కాదని ఆయన కోరారు.ఇకనైనా కూటమి ప్రభుత్వం సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, పెండింగ్ లో ఉన్న క్లైములు చెల్లించాలని కార్మికులకు సెస్సు చెల్లించాలని బొజ్జ రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ గుర్తింపు కార్డులు పొందిన ఎలక్ట్రికల్ సోదరులు వారి పొందిన కార్డులను ప్రదర్శించారు. పాత్రికేయుల సమావేశంలో కార్మిక నాయకులు ఆశపు శ్రీనివాసరావు, ఎస్.వైకుంఠరావు, పి.విజయకుమార్, చక్రరావు,వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట నియోజకవర్గ పరిధిలో 2024 డిసెంబర్ నెలలో మండల కేంద్రమైన రాయవరం గ్రామానికి చెందిన యువకుడు చింతా సాయిరాం(23) రోడ్డు ప్రమాదంలో తీవ్రమైన గాయాలపాలై, అనంతరం చికిత్స పొందుతూ,2025 జనవరి 13న మృతి చెందారు, ఆర్థికంగా అంతంత మాత్రంగానే ఉన్న ఆ కుటుంబం పరిస్థితి సాయిరాం ప్రమాద ఘటన,ఆసుపత్రి ఖర్చులతో మరింత కష్టతరంగా మారగా, ఆ కుటుంబ సభ్యులు సహాయం కోరుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1,00,457 లు మంజూరు చేయబడిన చెక్కును శనివారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు సాయిరాం తల్లికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, కుమారుని మరణంతో ఆర్థికంగా , మానసికంగా కృంగిపోయిన కుటుంబానికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిన ఈ సహాయం కొంతమేర ఊరట కలిగిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ టిడిపి సీనియర్ నాయకులు వుండవిల్లి రాంబాబు, చల్లా సత్యనారాయణ, ఐటిడిపి నాయకులు దొంతంశెట్టి బాలకేదారేశ్వరుడు(బాల) తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ళ...



**మండపేట మండలం... విశ్వంవాయిస్ న్యూస్...** మండపేట మండలం, ఇప్పనపాడు గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజియస్ నిధులు రూ.80.06 లక్షలతో నిర్మించిన సచివాలయం 1, 2 భవనాలను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శనివారం ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక దృష్టి సారించటమే కాకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్యోగులకు సూచించారు. అనంతరం సచివాలయ గదులను పలువురితో కలసి ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే వేగుళ్ళకు కూటమి శ్రేణులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, యువనాయకులు వేగుళ్ళ అజయ్ కుమార్,చోడె పెదకాపు, సర్పంచ్ కుంచె వీరమణి ప్రసాద్, మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, మండపేట మండల టీడీపీ అధ్యక్షులు కర్రి తాతరావు,మాజీ అధ్యక్షులు యరగతపు బాబ్జి,రిమ్మలపూడి యామిని శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్** ఇటీవల ప్రైవేట్ హాస్పటల్స్ నందు వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కొరకు ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న 36 మందికి 20,13,759/- రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కాగా సదరు చెక్కులను బుధవారం మండపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు చేతులమీదిగా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, ఆయా గ్రామాల కూటమి

## గౌతమీ జీవకారుణ్య ఆశ్రమంలో ఆదిత్య రక్షాబంధన్ కార్యక్రమం.








**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఆదిత్య స్కూల్ ఆఫ్ యానిమేషన్ మరియు ఆదిత్య బిజినెస్ స్కూలుకు చెందిన ఎన్ఎస్ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు రామకృష్ణ మిషన్ పక్కన గోదావరి ట్యాంక్బండ్ వద్ద "రక్షాబంధన్ కార్యక్రమం " గౌతమీ జీవ కారుణ్య సంఘం అనాథ ఆ శ్రమంలోనూ నిర్వహించారు.
రాజమండ్రి ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి,ఈ.వో తారకేశ్వరరావు,యానిమేషన్ ఫ్యాకల్టీ బి విమల తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పోలు కొండ సాయి, శ్రీమతి శిరీష పాల్గొన్న ఈ కార్యక్రమానికి డాక్టర్ బిహెచ్. వి.రమాదేవి సహకరించారు.ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమం ఇలాగే సాగుతూ ఉన్నదని చెబుతూ ఈ సంవత్సరం బాలలకు రాఖీలు కట్టడం ఒక విశేషమని ఈ సందర్భంగా డాక్టర్ జి..వి.ఎస్.నాగేశ్వరరావు తెలిపారు. ఎన్.ఎస్.ఎస్.నాయకుడు యశస్విని, తదితర ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుకుగా ఉత్సాహంగా పాల్గొన్నారు. సోదర సోదరీమణుల అనుబంధాన్ని గుర్తుచేసే సంప్రదాయ రాఖీ పండుగను ప్రతి సంవత్సరం నా అనే వాళ్ళు లేని వాళ్లకు తోడుగా వారు వీళ్లకు ఇవ్వబోయే కానుకలు కూడా వాళ్లకు ఇచ్చి తీపి పదార్థాలను పంచుతూ, ఆదిత్య మానవత్వానికి సంప్రదాయానికి పెద్దపీట వేస్తున్నదని చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి ఈ సందర్భంగా వాలంటీర్లను అభినందించారు. ప్రిన్సిపాల్స్ సిహెచ్ ఫణి కుమార్ ఎస్. కె. ఎన్. రహమాన్, డి.రామకృష్ణ,చంద్రశేఖర్ లు ఎన్ఎస్ఎస్ మరియు రెడ్ క్రాస్ వాలంటీర్లను అభినందించారు.

# ఆదివాసీ స్వయం పాలన రాష్ట్రం ప్రకటించాలి





కారం తమ్మన్న దొర పేరుతో రంపచోడవరం కేంద్రంగా జిల్లా ప్రకటించాలి

– షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలి.

– ఏపీ ఆదివాసీ జేఏసీ డిమాండ్.

**దేవీపట్నం,విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదివాసీ స్వయం పాలన రాష్ట్రం ప్రకటించాలని షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమకాల చట్టం ప్రకటించాలి, కారం తమ్మన్న దొర పేరుతో రంపచోడవరం కేంద్రంగా జిల్లా ప్రకటించాలని,షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగాలన్నీ స్థానిక ఆదివాసుల తోనే భర్తీ చేస్తామన్న సీఎం చంద్రబాబు నాయుడు హామీ అమలు చేయాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ శేఖర్ డిమాండ్ చేశారు... సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ముందుగా ఆదివాసీ పోరాటయోధుల చిత్ర పటాలకి పువ్వుల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తరువాత సర్పంచ్ కారం కృష్ణ బాబు దొర,తుర్రం లక్ష్మణ్ దొర చేతుల మీదుగా ఆదివాసీ జెండా ఆవిష్కరించారు.తరువాత ఆదివాసీలందరూ కలసి ఇందుకూరు పేట గ్రామం నుండి ఆర్ అండ్ ఆర్ కాలనీ పెద్ద భీం పల్లి 2 పెనికిల పాడు గ్రామం వరకు బైక్ ర్యాలీగా వెళ్లి అక్కడ మానహారంగా నిలబడి నినాదాలు ఇవ్వడం జరిగింది. అక్కడనుండి మళ్లీ బైక్ ర్యాలీగా ఇందుకూరుపేట దుర్గమ్మ తల్లి గుడి మెయిన్ సెంటర్ వరకు చేరుకొని ఆదివాసి భవనం స్థలం నుండి ర్యాలీగా వెళ్లి బస్టాండ్ సెంటర్లో సంస్థలపై నినాదాలు ఇవ్వడం జరిగింది.అక్కడనుండి ర్యాలీగా స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటుచేసిన ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు సభా స్థలానికి సభ అధ్యక్షులు కుంజం శ్రీను వాసు దొర అధ్యక్షతన మొదలైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవీపట్నం మండల మెజిస్ట్రేట్,తహసిల్దార్ కె.సత్యనారాయణ, ఎంపీడీవో సాల్మన్ రాజు,ఎంఈఓ కె.త్రిమూర్తులు,ఎంపీడీవో



కార్యాలయం ఏవో వెంకటేశ్వర్లు, అతిథులు సర్పంచ్ కారం కృష్ణ బాబు దొర,తుర్రం లక్ష్మణ్ దొర,చిచ్చడి శేషారావు,మడకం కన్నం రాజు,తుర్రం రామకృష్ణ దొర,సోదే నాగేశ్వరరావు,కారం పోచమ్మ,కందికొండ గౌరీశ్వరి, కురసం వెంకన్న దొర,మడకం బంగారు బాబు దొర,దూడ దైవబిక్షం,మడకం రామకృష్ణ దొర,కారం రామన్న దొర,యలగాడ నాగేశ్వరరావు,పెసా ఉపాధ్యక్షులు జీడి రామారావు మొదలైన వక్తులు సభకు వచ్చిన ఆదివాసి ప్రజలకు ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలు హక్కులు చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం అన్ని గ్రామాల నుండి వచ్చిన గ్రామ పెద్దలకు శాలువలుతో ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగింది.అనంతరం దేవీపట్నం మండల మెజిస్ట్రేట్, తహసిల్దార్ కె.సత్యనారాయణ కి సమస్యలతో కూడిన పత్రాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో అరగంటి వీరభద్ర రెడ్డి,కెచ్చల అబ్బాయి రెడ్డి,మడి మురళి,చవలం విద్యాసాగర్,తెల్లం సింగరాజు దొర,కొమరం సూర్య చంద్రం దొర,కొమరం సూరిబాబు దొర,కుంజం పండు దొర,కుండ్ల సాయిరాం రెడ్డి,నడిపూడి భాను శంకర్ రెడ్డి,పెసా ఉపాధ్యక్షులు కుండ్ల సురేష్ రెడ్డి,సోదే వెంకన్న దొర మాజీ సర్పంచ్,పచ్చుకూరి అర్జునుడు,పొడియం సురేష్ దొర,దూసరి కనకదుర్గ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ గీతాల ముద్రణ కార్డ్స్ ఆవిష్కరించిన మంత్రి కందుల

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్** 79వ భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలో గల ఉన్నత పాఠశాల,జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వందేమాతరం,జనగణమనణ దేశభక్తి పెంపొందించేవిధంగా ఇరవై వేల కార్డులు "రాకా"కల్చరల్ అసోసియేషన్, గోదావరి కల్చరల్ అసోసియేషన్ సంయుక్తంగా ముద్రించిన కార్డులను రాష్ట్ర సాంస్కృతిక, సినిమా టోఫీగ్రఫీ మరియు పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ చే వారి నివాసంలో ఆవిష్కరణ జరిగింది,సమైఖ్యత, జాతీయభావం,నైతిక విలువలు పెంపొందించే విధంగా విద్యార్థులను బాల్యం నుండే ప్రేరేపించే విధంగా మీ మీ సంస్థలు చెస్తున్న క్రుషి అభినందనీయమని మంత్రి అసోసియేషన్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో రాకా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.వి.రమణ, గోదావరి కల్చరల్ అసోసియేషన్ కార్యాద్యక్షులు యర్రమోతు ధర్మరాజు, కోశాదికారి సూరపరెడ్డి తాతారావు పాల్గొన్నారు.



# ఆరోగ్యశ్రీ పనిచేయదు.. ప్రభుత్వ ఆసుపత్రిలో రద్దీ కారణంగా వైద్యం అందదు

**విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు.. రాష్ట్రంలో దాదాపు 60వేల బెల్ట్ షాపులు**

**వీధికొక బెల్టు షాపు, రోడ్డుమీదే పర్మిట్ రూమ్స్.. స్థానిక ఎమ్మెల్యేలకు ఏ రోజు వాటా ఆరోజే వెళ్ళిపోవాల్సిందేనా**

**మాజీ ఎంపీ భరత్ ప్రెస్ మీట్ లో వ్యాఖ్యలు**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రోడ్డు మీద పర్మిట్ రూమ్స్, వీధికొక బెల్ట్ షాపు వంతున విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారని, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆరోపించారు. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తితో కల్సి శనివారం నాడు సిటీ వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 60వేల బెల్ట్ షాపులు ఉన్నాయన్నారు. ఏ షాపు దగ్గర చూసినా రోడ్డుమీద తాగేస్తున్నారని, ఈవిధంగా ప్రతి షాపు దగ్గర రోడ్డుమీదే పర్మిట్ రూమ్ అన్నట్లుగ ఉందని భరత్ విమర్శించారు. మద్యం, ఇసుక అదీ ఇదీ అనే తేడా లేకుండా అన్నింటా రాబందుల్లా దోచేస్తున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యేలకు ఏరోజు వాటా ఆరోజే వెళ్ళిపోతోందని ఆయన ఆరోపించారు. సిటీలో చూస్తే 27వరకు మద్యం



షాపులు ఉంటె ప్రతిచోటా పర్మిట్ రూము ఉందని, కాదని చెప్పమ నండి అని భరత్ ఛాలెంజ్ చేసారు. పోలీసులు వెళితే అక్కడే ఎన్నో కేసులు దొరుకుతాయని, ఎందుకంటే అనధికార పర్మిట్ రూమ్స్ ఉండడమే కారణమని అన్నారు. ఉదయం ఆరు గంటలకే మద్యం షాపులు తెరిచేస్తున్నారని కొందరు చెబుతుంటే, అసలు కడితే కదా తెరవడానికి అని కొందరు అంటున్నారని ఆయన ఎద్దేవా చేసారు. 24గంటలూ మదం షాపులు తెరిచే ఉంటున్నాయని దీన్నిబట్టి అర్ధం అవుతోందని అన్నారు. అసలు రెండేళ్లకు మద్యం పాలసీ రూపొందించాక, మధ్యలో కమీషన్లు పెంచడం ఏమిటని భరత్ ప్రశ్నించారు. కమీషన్లలో 90శాతం నేరుగా సూటు కేసులు వెళ్లిపోవడానికే పెంచారా అని ఆయన అనుమానం వ్యక్తంచేసారు. ఇది స్కామ్ కాదా అని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో చూస్తే పారిశుధ్యం ఎంత అధ్వానంగా ఉందో వేరే చెప్పక్కర్లేదని, లాస్ట్ ర్యాంక్ వచ్చినా ఆశ్చర్య పోనవసరం లేదని ఆయన అన్నారు. ఎంతో కష్టపడి రాజమండ్రి అభివృద్ధి కోసం కృషిచేసి, కమిషనర్ తో అధికారులతో సమన్వయము చేసుకుని పనిచేశామని అన్నారు. నమామి గోదావరి పరిశుభ్రం చేయాలని మిషన్ గంగలో భాగంగా రూ 88కోట్లు తీసుకొస్తే, ఆ నిధులను ఇప్పటికీ వాడడం చేతకావడం లేదని భరత్ ఆరోపించారు. ఎస్టీపీ నిర్మాణం ఇప్పటికీ పూర్తికాలేదన్నారు. ఎస్టీపీ కాంట్రాక్టరు కమీషన్లు ఇవ్వకపోవడం వల్లనే పని ముందుకు కదలడం లేదని ఆయన ఆరోపించారు.

అఖండ గోదావరి ప్రాజెక్టులో రూ 100కోట్లు వచ్చినా అందులో 34కోట్ల రూపాయలు మాత్రమే హేవలాక్ బ్రిడ్జికి ఖర్చు చేస్తారని, అందులో 18శాతం జిస్టి కి పోతుందని భరత్ అన్నారు. వాస్తవానికి హేవలాక్ వంతెన ప్రాజెక్ట్ పూర్తిచేయాలంటే కనీసం 400, 500కోట్ల రూపాయలు కావాలని పేర్కొన్నారు. ఇసుక యథేచ్ఛగా తవ్వేస్తున్నారని, ప్రతి ర్యాంపులో 10,20డ్రెజ్జింగ్ బోట్లు ఉంటున్నాయని, కనీసం కేసు కూడా కట్టడం లేదని భరత్ విమర్శించారు. ఆరోగ్యశ్రీ కార్డులు పనిచేయడం లేదని, అదే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర రద్దీ పెరగడంతో పేదప్రజలకు వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని అయన అన్నారు.

## ఎమ్మెల్యే ఆదిరెడ్డి ఇంట రాఖీ వేడుకలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాఖీ పౌర్ణమి వేడుకలు తిలక్ రోడ్డులోని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఇంట జరిగాయి. తెలుగు మహిళలు అధిక సంఖ్యలో చేరుకుని ఆయనకు రాఖీలు కట్టి మితాయి తినిపించారు. దీంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. అలాగే బ్రహ్మ కుమారీలు కూడా ఆయనకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రక్షా బంధన్ అనేది



తోబుట్టువుల ప్రేమ, రక్షణను జరుపుకునే హిందూ పండుగని అన్నారు. ఇది ఒక సోదరి తన సోదరుడి మణికట్టుపై "రాఖీ" అనే పవిత్ర దారాన్ని కట్టే సంప్రదాయం ద్వారా ప్రేమ, ఐక్యతను పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ చైతన్య ఆశ్రమంలో బలరామ జయంతి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆర్యాపురం శ్రీకృష్ణ చైతన్య ఆశ్రమంలో జరుగుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా శ్రీ త్రిదండి స్వామి భక్తి కంకణ బన మహారాజ్ఆధ్వర్యంలో బలరామ జయంతి సందర్భంగా శనివారం ఉదయం గోపూజ నిర్వహించారు. గోకుల్ టీవీఎస్ అధినేత ఎన్ వి వి సత్యనారాయణ, పివిఎస్ కృష్ణారావు, ఆశ్రమ ఇంచార్జి శ్రీపాద హరిదాస బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు. 10వ తేదీన భగవద్గీత పోటీలు, 13వ తేదీ సాయంత్రం



భరత నాట్య ప్రదర్శన, 14వ తేదీ సాయంత్రం భగవద్గీత పోటీ విజేతలకు బహుమతి ప్రదానం, 16వ తేదీన శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవం సాయంత్రం 5 గంటల నుండి హరి నామ సంకీర్తనం ,ఉట్టి కొట్టడం, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, గురుపూజ, ప్రవచనం, రాత్రి 11 గంటలకు బాలగోపాలునికి 108కళాశాలతో పంచామృతాభిషేకం, 108 దీపాలతో మహా హారతి ,గోదావరి మాతకు హారతి ,56 రకాల రాజభోగ నివేదన ,తీర్థ ప్రసాద వితరణ,17వ తేదీన శ్రీ నందోత్సవం ఉంటాయని హరిదాస బ్రహ్మచారి తెలిపారు.

## మేడాశ్రీనివాస్ కు రక్షబంధన్ రాఖీనీ కట్టిన బ్రహ్మాకుమ్మరీసు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆర్యాపురం రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం లో రాఖీ పౌర్ణమి పండుగ సందర్భం గా అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ కు రక్షబంధన్ రాఖీ నీ కట్టి ఆత్మీయతను చాటుకున్నారు.ఈ సందర్భంగా మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ



మన భారత దేశ చరిత్రలో అణువణువునా నిక్షిప్తమైన సంప్రదాయ పండుగ, కుల మతాలకు అతీతంగా ప్రతి సోదరి సోదరునికి రాఖీ కట్టి భరోసానిచ్చే రక్షణ కవచం,ఈ రక్షాబంధన్ శుభవేళ మన ఇంట ఆనందాలు వెల్లి విరియాలని ఆశిస్తూ రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో అర్పిసి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రహ్మాకుమారి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్.

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రేమాభిమానాలకు ప్రాతికగా నిలిచే బంధం రక్షాబంధన్ అని సోదర సోదరీమణులు ప్రగాఢ విశ్వాసం. శనివారం రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి సోదరీమణి, తమ సోదరులకు ఆప్యాయత అనురాగాలతో రక్షాబంధన్ కట్టి, హారతులు ఇచ్చి, స్వీట్స్ తినిపించి సోదరుల పరిపూర్ణ ఆశీస్సు తీసుకున్నారు. సోదరులు తమ సోదరీమణులకు శక్తి కొలది



కానుకలిచ్చి, సరదాగా గడిపి సహపంక్తి భోజనాలు చేశారు. తోడబుట్టిన వారితో పాటు మంచి మనసుతో సోదర సోదరి భావం పెంపొందించుకున్న వారందరూ రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరీమణులకు రాఖీ కట్టి, కష్ట సమయాల్లో అండగా నేనుంటానంటూ భరోసా ఇస్తూ, వారిని మనసారా ఆశీర్వదించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా పిల్లల సుందర దృశ్యాలను చూసిన కన్నవారి ఆనందాలకు అవధులు లేవు. కోరుకొండ బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, కోరుకొండ ఎస్సై నాగరాజు, సర్పంచ్ కర్రీ లక్ష్మిసరోజ గణేష్, రక్షక భటులు అందరకు రాఖీ కట్టి, స్వీట్స్ తినిపిస్తూ సోదర సోదరీమణుల బంధం కలకాలం ఉండాలని వారి దీవెనలు తీసుకున్నారు.

## మారేడుబాకలో భారీ అగ్నిప్రమాదం...



**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట మండలం మారేడుబాక గ్రామంలో శనివారం సాయంత్రం సమయంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో శ్రీ లలితాదేవి ఇండస్ట్రీస్ పేరుతో నిర్వహిస్తున్న పిల్లోస్ తయారీ సంస్థ పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. మండపేట ఇంచార్జ్ ఫైర్ అధికారి ఎం వెంకటరావు ఆధ్వర్యంలో మండపేట, రామచంద్రపురం ఫైర్ సిబ్బంది రెండు గంటలు శ్రమించి మంటలను అదుపు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు రూ.40 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. ఇటీవలే బ్యాంకు లోన్ ముగియడంతో ఇన్సూరెన్స్ కూడా లేదని తమ పరిస్థితి ఏంటో అర్థం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## బిల్డర్ బాబి ఆధ్వర్యంలో ఘనంగా యువజన కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం

**ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం**

**గాంధీ కస్తూరిబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు,బన్నులు , బిస్కెట్లు పంపిణీ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** యువజన కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని తూర్పుగోదావరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కరాజు రామారావు ఆదేశాల మేరకు మంగళవారపు పేటలో జరిగిన కార్యక్రమంలో తొలుత బిల్డర్ బాబి యూత్ కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో రక్తదానం చేశారు.అలాగే వీరభద్రపురంలోని గాంధీ కస్తూరిబా సేవా సంఘం స్త్రీల వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బన్నులు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిల్డర్ బాబి మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే దేశాభివృద్ధి సాధ్యమని, మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లోను వెనుబడిందని, పొరుగు దేశాలతో ఘర్షణలు తప్ప మోడీ సాధించిందేమీ లేదని,అమెరికాతో సత్సంబంధాలు నెలకొల్పడంలో ప్రధాని నరేంద్ర మోడీ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.2029 ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ మెజారిటీ సాధించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే దేశానికి మళ్ళీ మంచి రోజులు వస్తాయని బిల్డర్ బాబి అన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మరీదు వెంకట సుధీర్,సున్నం చంద్రశేఖర్, గురుమూర్తి, తుమ్మూరి విజయ్, పిట్టా యర్రయ్య,షేక్ వలీ,షేక్ మహబూబ్,భీమవరపు సాయి,భీమవరపు పవన్,కాదా డేవిడ్,కాకి భాస్కరరావు, కౌజుల సాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ కొత్త రాజకీయం...

**హైదరాబాద్:** జల్సా సినిమాలో డైలాగ్ ఉంటుంది గుర్తుందా.. శత్రువును ఓడించడం అంటే చంపడం కాదు.. గెలవడం.. చాలామందికి ఇది అర్థం కాదు గాని.. దీనిని అర్థమయ్యేలా నిరూపించి చూపిస్తున్నాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్. " కెసిఆర్ ను చర్లపల్లి జైలుకు పంపించడం ఎందుకు.. ఆయనకు ఫామ్ హౌస్ లో ఉండడమే పెద్ద శిక్ష. నన్ను ఓ చిన్న స్థాయి లీడర్ అని అనుకున్నాడు. తొక్కి తొక్కి అధపాతాళానికి పంపించానని అనుకున్నాడు. చివరికి నా చేతిలోనే ఆయన ఓడిపోయాడు. ఇంతకు మించిన శిక్ష ఇంకేం ఉంటుందని" రేవంత్ ఇటీవల వ్యాఖ్యానించడం విశేషం. తెలంగాణ ముఖ్యమంత్రి మాట్లాడిన మాటల ద్వారా కేసీఆర్ ను జైలుకు పంపించే ఉద్దేశం లేదని తెలుస్తోంది. అలాంటి ఉద్దేశం లేని పక్షంలో కమిషన్లను ఎందుకు ఏర్పాటు చేశారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.గొర్రెల పథకం, కాలేశ్వరం, గత ప్రభుత్వం చేపట్టిన వివిధ పనులపై రేవంత్ కమిషన్లను ఏర్పాటు చేశారు. విచారణ అధికారులు ఇప్పటికే కాలేశ్వరం, గొర్రెల కుంభకోణం లో తుది నివేదికలు ఇచ్చారు. ఇందులో అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రి ఓ ఎస్ డి గా పనిచేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. కాళేశ్వరం కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన మురళీధర్, హరి రామ్ నాయక్ ఏసీబీ అదుపులో ఉన్నారు.. ఇంకా ఈ కేసులో మరిన్ని తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని సాక్షాత్తు గులాబీ అధిపతి అన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇంత మందిని అరెస్టు చేస్తున్నప్పటికీ కెసిఆర్ జోలికి తెలంగాణ ముఖ్యమంత్రి వెళ్లకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. "ప్రత్యర్థి కుంగి కృశించి.. నన్ను వదిలేయ్.. ఈ ఓటమిని నేను తట్టుకోలేను. ఈ జాలిని నేను భరించలేను.. అనేతీరుగా కెసిఆర్ విషయంలో రేవంత్ వ్యవహరిస్తున్నారని" రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.రేవంత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు.. అంతకుముందు టిడిపి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కెసిఆర్ టార్గెట్ చేసి వేధించారు. ఇబ్బంది పెట్టారు.

## బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ సర్కార్ ఏం చేయబోతుంది..?

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంపై తీవ్రస్థాయిలో చర్చ జరుగుతోంది. అధికార పార్టీనే కాదు బీఆర్ఎస్, బీజేపీతో పాటు ఇతర రాజకీయ పార్టీలు, కుల సంఘాలు కూడా ఈ అంశంపై తీవ్రంగా స్పందిస్తున్నాయి. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసే దిశగా అడుగులు వేశామని కాంగ్రెస్ చెబుతుండగా?. బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఆరోపిస్తున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై క్లారిటీ లేకపోవటంతో? స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ కూడా ముందుకు సాగటం లేదు. చాలా రోజులుగా ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. మరోవైపు సర్కార్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే ఈసీ నోటిఫికేషన్లు ఇచ్చేందుకు సిద్ధమైంది. కానీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తుండటతో ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగటం లేదు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో బిల్లును పాస్ చేసింది. ఈ బిల్లును కేంద్రానికి పంపింది. కానీ ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర పడలేదు. ఇదే విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు తాజాగానే ఢిల్లీ వేదికగా ధర్నా కూడా చేపట్టింది. సీఎం రేవంత్ తో పాటు కేబినెట్ లోని మంత్రులు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇందులో పాల్గొన్నారు. ఇందుకు పలు రాజకీయపక్షాలు కూడా సంఘీభావం కూడా ప్రకటించాయి.రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లుకు ఆమోదముద్ర రాకపోవటంతో? బీసీ రిజర్వేషన్లపై ఏం చేయాలనే దానిపై సర్కార్ మల్లగుల్లాలను పడుతోంది. ప్రత్యామ్నాయాలపై ఫోకస్ చేస్తోంది. హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు మాసం ముగిసే లోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండటంతో ముందున్న అన్ని మార్గాలను పరిశీలిస్తోంది. కోర్టు విధించిన గడువు దగ్గరపడటంతో? ఎన్నికల వేళ్లే విషయంపై ఆలోచన చేస్తోంది.జీఓ ద్వారా రిజర్వేషన్లు కల్పిస్తే ఎలా ఉంటుందనే దానిపై ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలుస్తోంది. ఇలా చేస్తే ఎవరైనా కోర్టుకు వెళ్తే ప్రక్రియకు బ్రేకులు పడే అవకాశం ఉంటుంది. ఇలా కాకుండా? పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలని చూస్తోంది. ఇది కాకుండా?. ఎన్నికలను కొంత కాలం పాటు వాయిదా వేయవచ్చు. ఇలా చేస్తే స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు ఆగిపోయే ప్రమాదం ఉంటుంది. పైగా రిజర్వేషన్ల అమలు విషయంలో ఎలాంటి ప్రయోజనమూ ఉండదు.మొత్తంగా చూస్తే ఏ క్షణమైనా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సర్కార్ నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అయితే ఇందులో రిజర్వేషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది..? బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తారా..? లేదా..? అనేది తేలాల్సి ఉంది..!

## కాళేశ్వరం బాధ్యత నిర్మాణ సంస్థదే

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా భావించిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో తీవ్రమైన లోపాలు, నిర్లక్ష్యం, ఆర్థిక అక్రమాలు చోటు చేసుకున్నట్లు జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని విచారణ కమిషన్ తేల్చింది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బారేజీల నిర్మాణంలో జరిగిన ప్లానింగ్, డిజైన్, నిర్మాణ సంబంధిత తప్పిదాలపై సుమారు 15 నెలల పాటు జరిపిన విచారణ అనంతరం ఆయన నివేదికను ఇటీవల సమర్పించారు. ఈ నివేదిక ప్రకారం.. పనులపై ఎలాంటి బలమైన పర్యవేక్షణ లేకపోవడం, నాణ్యత నియంత్రణలో విఫలమయినట్లు.. నిర్మాణ సమయంలో అవకతవకలకు తావిచ్చే విధంగా నిర్వహణ సాగినట్లు తేలింది.ఘోష్ కమిషన్ ప్రధానంగా ఎల్అండ్టీ సంస్థపై తీవ్ర విమర్శలు చేసింది. మేడిగడ్డ బారేజ్లో 7వ బ్లాక్ పూర్తిగా దెబ్బతినడంతో, ఆ బ్లాక్ మరమ్మత్తు బాధ్యతను ఎల్అండ్టీనే భరిస్తుందని స్పష్టం చేసింది. తమ ఖర్చుతోనే దాన్ని పునరుద్ధరించాలని, అలాగే ఎల్అండ్టీకి ఎలాంటి పూర్తి ధృవపత్రాలు ఇవ్వకూడదని నివేదిక పేర్కొంది. ఇదే విధంగా అన్నారం, సుందిల్ల బారేజీలకు బాధ్యత వహించిన సంస్థలు కూడా డిఫెక్ట్ లైయబిలిటీ పీరియడ్లో తలెత్తిన లోపాలను తమ ఖర్చుతో పరిష్కరించాలని సూచించింది.కమిషన్ తన నివేదికలో వివిధ స్థాయుల్లో తలెత్తిన లోపాలను వెలుగులోకి తీసుకొచ్చారు. నిర్మాణాల్లో మౌలిక లోపాలు(బ్యారెజ్ పొడవు.. నది వెడల్పు విషయంలో) స్పష్టంగా ఉన్నాయని, ఇవి సాంకేతిక ప్రమాణాలను, నిబంధనలను ఖచ్చితంగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ముఖ్యంగా బ్యారేజీలు పెర్మియబుల్ ఫౌండేషన్ మీద డిజైన్ చేశారని, వాటిని స్టోరేజ్ స్ట్రక్చర్గా వాడారని కమిషన్ పేర్కొంది. మోడల్ స్టడీలు లేకుండానే డిజైన్లను ఆమోదించారని, పనులపై టెక్నికల్ రివ్యూ చేపట్టలేదని తీవ్రంగా ఆక్షేపించారు.ప్రాజెక్టులో నాణ్యత నియంత్రణ పూర్తిగా అదుపుతప్పిన స్థాయిలో ఉందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా సెకంట్ పైల్స్ వంటి కీలక నిర్మాణ భాగాల్లో నాణ్యతా ప్రమాణాలు అనుసరించలేదని స్పష్టం చేశారు. పనుల అనంతరం ఎలాంటి నిర్వహణ జరగకపోవడం, ప్రీ-పోస్ట్ మాన్సూన్ తనిఖీలను పూర్తిగా విస్మరించడం, నిర్వహణ రిపోర్టులు లేకపోవడం? ఇవన్నీ ప్రొటోకాల్ను ధిక్కరించడమే అని కమిషన్ అభిప్రాయపడింది.ప్రాజెక్ట్ వ్యయం కూడా అంచనాలను మించి మూడు రెట్లు పెరిగింది. ప్రారంభంలో రూ. 38,500 కోట్లతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్.. చివరకు రూ. 1,10,248.48 కోట్ల ఖర్చుతో ముగిసింది. ఇది 186 శాతం అధిక వ్యయంగా నమోదైంది. ప్లానింగ్ దశలో నుంచి ఆర్థిక నియంత్రణ పాటిస్తే.. పరిస్థితి ఇంత ఇబ్బందికరంగా మారేది కాదని ఘోష్ తెలిపారు. పలు పనులు పూర్తి కాకముందే ఆయా కంపెనీలకు పూర్తయినట్టు ధృవీకరణ పత్రాలు ఇచ్చారని, ఇది సిస్టమటిక్ ఫెయిల్యూర్గా రిపోర్ట్ ఇచ్చారు.ఇతర అంశాల్లో, ప్రాజెక్ట్కు సంబంధించి ఉన్న సీనియర్ ఇంజినీర్లు సీ మురళీధర్, బీ హరిరామ్, ఏ నరేందర్ రెడ్డి, టి శ్రీనివాస్, ఓంకార్ సింగ్లు కమిషన్ ముందు తప్పుల సమాచారం ఇచ్చినట్టు తేలింది. కొంతమంది నిజాలను దాచారని, కొంతమంది తప్పుడు వివరాలతో కమిషన్ను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించారని నివేదికలో పేర్కొనడం గమనార్హం.

# కాంగ్రెస్‌లోకి గల్లా ఫ్యామిలీ?

గుంటూరు

ఏపీలోకాంగ్రెస్ బలోపేతం దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టిందా? భారీ వ్యూహం రూపొందిస్తోందా? ఈ విషయంలో ఏపీలో అధికార కూటమి కూడా అదే కోరుకుంటుందా? కాంగ్రెస్ పార్టీ బలపడితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీన పడుతుందని అంచనా వేస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా షర్మిల ఉన్నారు. అయితే ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపడకపోవడంపై అనేక ఫిర్యాదులు వెళుతున్నట్లు తెలుస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీలో ఒక బలమైన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీలోకి తెస్తే బాగుంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. వారికి తెచ్చి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే పార్టీ బలోపేతం కావడం ఖాయమని టాక్. ప్రస్తుతం కాంగ్రెస్ నాయకత్వం ఆ కుటుంబంతో చర్చలు జరుపుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. మరోవైపు ఈ విషయంలో కూటమి సైతం అంతర్గతంగా సహకారం అందిస్తున్నట్లు సమాచారం.ఏపీలో కాంగ్రెస్ పార్టీకి ఎనలేని ఆదరణ ఉండేది. సుదీర్ఘకాలం ఈ రాష్ట్రాన్ని పాలించింది కాంగ్రెస్ పార్టీ. కానీ ఎన్టీఆర్ టిడిపిని ఏర్పాటు చేసిన నాటి నుంచి ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటూ వచ్చింది. అయినా సరే టిడిపి ప్రభంజనాన్ని తట్టుకొని మరి నిలబడింది. అయితే ఇలా తట్టుకోవడం వెనుక బలమైన కుటుంబ నేపథ్యం ఉన్న నేతలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు. అందులో పాతూరి రాజగోపాల్ నాయుడు ఒకరు. ఆయన కాంగ్రెస్ పార్టీ కురువృద్ధుడు. కృషికర్ లోక్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి ఎమ్మెల్యే అయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చేరి రెండుసార్లు చిత్తూరు నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. ఆయన వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చారు గల్లా అరుణకుమారి. ఈమె అమర్ రాజా కంపెనీ ఫౌండర్ గల్లా రామచంద్ర నాయుడు భార్య. తండ్రి వారసత్వంగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా అయ్యారు. పదేళ్లపాటు మంత్రిగా కూడా కొనసాగారు. రాష్ట్ర విభజనతో 2014లో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆమె కుమారుడు గల్లా జయదేవ్ 2014, 2019లో గుంటూరు ఎంపీగా గెలిచారు. 2024 ఎన్నికలకు ముందు క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు.ప్రస్తుతం గల్లా కుటుంబం రాజకీయంగా సైలెంట్ గా ఉంది. అయితే ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో ఏ పీసీసీ అధ్యక్షులపై కూడా ఈ స్థాయిలో ఫిర్యాదులు లేనట్లు తెలుస్తోంది. షర్మిల సీనియర్లను కలుపుకొని వెళ్లడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఆమె బాధ్యతలు తీసుకుని దాదాపు రెండేళ్లు అవుతోంది. పార్టీ నుంచి బయటకు వెళ్లిన నేతలే తప్ప.. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే నాయకులు కనిపించడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో గల్లా ఫ్యామిలీని కాంగ్రెస్ పార్టీలోకి తెచ్చి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే మేలన్న నిర్ణయానికి హై కమాండ్ వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ పెద్దలు గల్లా కుటుంబంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీ తప్పకుండా ప్రధాని అవుతారని.. ఏపీలో మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని వారితో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.అయితే ఈ విషయంలో చంద్రబాబుసహకారం కూడా కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్నట్లు అనుమానాలు ఉన్నాయి. గల్లా జయదేవ్ తో పాటు అరుణకుమారి చంద్రబాబుకు సన్నిహితులు. వారి మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. అయితే 2018లో బిజెపితో కటీఫ్ చెప్పింది టిడిపి. 2019 ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూడడంతో తెలుగుదేశం పార్టీ బిజెపికి టార్గెట్ అయింది. ఈ క్రమంలోనే పారిశ్రామికవేత్త అయిన గల్లా జయదేవ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంతోనూ.. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వంతోనూ ఇబ్బందులు పడ్డారు. అందుకే క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై ప్రకటించారు. అయితే ఓ పారిశ్రామికవేత్తగా, చరిష్మ ఉన్న కుటుంబం గా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తీసుకుంటే తప్పకుండా ఆ ప్రభావం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై పడుతుంది. కాంగ్రెస్ పార్టీకి సరైన నాయకుడు వస్తే వైసీపీలో అసంతృప్తి నేతలు సైతం ఆ పార్టీలో చేరే అవకాశం ఉంది. అందుకే ఈ విషయంలో చంద్రబాబు సైతం ఒప్పిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.



# భారత స్వయంసమృద్ధిలో యోగా కీలక పాత్ర

ముంబై : స్వామి రాందేవ్ దార్శనికత లక్షలాది మందికి యోగాను అందించింది. రైతులకు సాధికారత కల్పించింది. ఆయుర్వేదాన్ని ప్రోత్సహించింది. స్వావలంబనను పెంచింది. భారతదేశాన్ని ఆరోగ్యకరమైన, సాంస్కృతికంగా గొప్ప , ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన దేశంగా తీర్చిదిద్దింది. బాబా రామ్‌దేవ్ ప్రతి ఇంటికి యోగాను తీసుకువచ్చారని, కంపెనీ ద్వారా రైతులకు సాధికారత కల్పించారని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించారని పతంజలి ఆయుర్వేదం పేర్కొం ది. భారతదేశాన్ని సాంస్కృతికంగా సంపన్నం చేయడంలో ఆయన సహకారం గణనీయంగా ఉందియోగా గురువుగా ప్రసిద్ధి చెందిన స్వామి రామ్‌దేవ్ భారతదేశాన్ని ఆరోగ్యంగా, స్వావలంబనగా మార్చడానికి ఒక ప్రత్యేకమైన దార్శనికతను అందించారని పతంజలి సంస్థ తెలిపింది. బాబా రామ్‌దేవ్ నాయకత్వంలో, పతంజలి ఆయుర్వేదం యోగా, ఆయుర్వేదాన్ని ప్రోత్సహించడమే కాకుండా భారతదేశ ప్రాచీన సంప్రదాయాలను ఆధునిక అవసరాలతో అనుసంధానించింది. వాటికి కొత్త దిశను ఇచ్చిందని పతంజలి తెలిపిది. ఆరోగ్యకరమైన శరీరం, స్వావలంబన ఆర్థిక వ్యవస్థ ఏ దేశ పురోగతికైనా పునాది అని స్వామి రామ్‌దేవ్ విశ్వసిస్తున్నారు."స్వామి రాందేవ్ , ఆచార్య బాలకృష్ణ నాయకత్వంలో, దేశం ఆరోగ్యం, స్వావలంబనలో ఒక విప్లవాన్ని చూస్తోంది" అని పతంజలి ఆయుర్వేద పేర్కొంది. ఈ సంస్థ యోగాను ప్రతి ఇంటికి తీసుకెళ్లింది, లక్షలాది మంది క్రమం తప్పకుండా సాధన చేయడం ద్వారా వారి శారీరక , మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునేలా చేసింది. ఒత్తిడి, మధుమేహం , గుండె జబ్బులు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడే కపాల్‌భతి , అనులోమ-విలోమ వంటి ప్రాణాయామం, ఆసనాలను స్వామి రాందేవ్ ప్రాచుర్యంలోకి తెచ్చారు. అదనంగా, మూలికా మందులు, సౌందర్య సాధనాలు ,ఆహార పదార్థాలతో సహా పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులు ప్రజలకు సహజ , శీయ



ప్రత్యామ్నాయాలను అందిస్తున్నాయి.""స్వామి రామ్‌దేవ్ స్వప్నం కేవలం ఆరోగ్యానికే పరిమితం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి పతంజలి 'ఫామ్ టు ఫార్మసీ' నమూనాను స్వీకరించింది. దీని కింద ఔషధ మూలికలను రైతుల నుండి నేరుగా సేకరిస్తారు. ఇది రైతుల ఆదాయాలను పెంచడమే కాకుండా సేంద్రీయ వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహించింది. పతంజలి సూక్ష, చిన్న, మధ్య తరహా సంస్థలకుకూడా మద్దతు ఇచ్చింది, చిన్న వ్యాపారాలు పెద్ద మార్కెట్లను పొందే అవకాశాన్ని కల్పించింది." స్వామి రామ్‌దేవ్ దార్శనికత భారతదేశాన్ని ఆయుర్వేదంలో ప్రపంచ నాయకుడిగా మార్చడం కూడా. పతంజలి తన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లలో అందు బాటులో ఉంచడానికి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఆచార్య బాలకృష్ణ 330 కి పైగా పరిశోధనా పత్రాలు, 200 కి పైగా పుస్తకాలు ఆయుర్వేదానికి శాస్త్రీయ పునాదిని అందించాయి" అని పతంజలి ప్రకటించింది. "స్వామి రామ్‌దేవ్ సామాజిక వ్యవస్థాపకత , గ్రామీణాభివృద్ధి చొరవలు ఆయనను లక్షలా ది మందికి ప్రియమైన వ్యక్తిగా చేశాయి. భారతదేశాన్ని ఆరో గ్యకరమైన, స్వావలంబన , సాంస్కృతికంగా సంపన్న దేశంగా మార్చడంలో స్వామి రామ్‌దేవ్ సహకారం గణనీయమైనది. ఆయన ప్రయత్నాలు ప్రజల జీవితాలను మెరుగుపరచడమే కాకుండా స్వదేశీ ఉత్పత్తులు , సహజ నివారణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశం ప్రపంచ గుర్తింపును కూడా బలోపేతం చేశాయి" అని పతంజలి పేర్కొంది.

## రష్యా ఉప ప్రధానితో అజిత్ దోవల్ భేటీ.. మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యా పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమైన దోవల్.. తాజాగా ఆ దేశ ఉప ప్రధాని డెనిస్ మంతురోవ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపినట్లు రష్యా రాయబార కార్యాలయం ప్రకటించింది. పౌర విమానాల తయారీ, రసాయన పరిశ్రమ సహా ఇతర వ్యూహాత్మక రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టుల పురోగతిని ఇరుపక్షాలు సమీక్షించినట్లు పేర్కొంది. కాగా, ఈనెల 7న పుతిన్‌తో దోవల్ భేటీ అయిన విషయం తెలిసిందే. క్రెమ్లిన్ వేదికగా నిర్వహించిన ఈ సమావేశంలో రష్యా భద్రతామండలి సెక్రటరీ సెర్గీ షోయిగు, క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషకోవ్ పాల్గొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లతో భారత్‌పై అమెరికా అధిక సుంకాలు విధించిన వేళ దోవల్ మాస్కో పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు రష్యా అధినేత పుతిన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ ఏడాదిలో స్వదేశంలో భారత్, రష్యా 23వ వార్షిక సమావేశం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన మోడీ.. ఉక్రెయిన్ యుద్ధం పురోగతి విషయమై రష్యా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. 'స్నేహితుడు పుతిన్‌తో సంభాషణ సమగ్రంగా, ఉపయుక్తంగా సాగింది. ఉక్రెయిన్ యుద్ధం తాజా అప్‌డేట్స్ విషయంలో ఆయనకు ఫోన్‌లోనే ధన్యవాదాలు తెలియజేశాను. భారత్, రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై కూడా ఇద్దరం చర్చించాం. అంతేకాదు రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే విషయంలో కట్టుబడి ఉన్నామని పుతిన్‌తో చెప్పాను. ఈ ఏడాది చివర్లో పుతిన్‌ను భారత్‌కు ఆహ్వానించనున్నాను' అని మోడీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై మరోసారి భారత్ తటస్థ వైఖరిని మోడీ స్పష్టం చేశారు. ఇరు దేశాధినేతలు చర్చించుకొని.. శాంతియు తంగా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు.

## సంతకమైనా చేయండి.. క్షమాపణైనా చెప్పండి

ఢిల్లీ

ఓట్ల చోరీపై ఓవైపు కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్న వేళ.. ఎన్నికల సంఘం(ఈసీ) మరోసారి డిక్లరేషన్ సమర్పించాలని రాహుల్ గాంధీని కోరింది. "నిబంధనల ప్రకారం తన వ్యాఖ్యలు వాస్తవమని పేర్కొంటూ రాహుల్ సంతకం చేసి డిక్లరేషన్ సమర్పించాలి. లేదా తాను చేసిన తప్పుడు ఆరోపణలకు క్షమాపణైనా చెప్పాలి" అని ఎన్నికల సంఘంలోని ఓ అధికారి పేర్కొన్నారు. గతేడాది జరిగిన లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని రాహుల్ ఆరోపించిన తర్వాత కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాకు చెందిన ప్రధాన ఎన్నికల కమిషనర్లు.. ఓటర్ల జాబితాల నుంచి తీసివేసిన లేదా మోసపూరితంగా చేర్చిన పేర్ల వివరాలతో పాటు సంతకం చేసిన ఓ డిక్లరేషన్‌ను సమర్పించాలని కాంగ్రెస్ నేతను కోరాయి. పార్లమెంటు సభ్యుడిగా రాజ్యాంగాన్ని కాపాడతానని తానిప్పటికే ప్రమాణం చేశాను కాబట్టి ఎలాంటి డిక్లరేషన్ సమర్పించనని రాహుల్ తెలిపారు. ఈ నేపథ్యంలో మరోసారి ఈసీ.. రాహుల్‌ను డిక్లరేషన్ కోరడం గమనార్హం.

**నమ్మకం లేకుంటే రాజీనామా చేయండి: భాజపా**

ఎన్నికల సంఘం(ఈసీ)పై నమ్మకం లేకుంటే తన ఎంపీ పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని భాజపా డిమాండ్ చేసింది. ఓట్ల చౌర్యంపై ఆయన చేసిన ఆరోపణలను ఈసీకి లిఖిత పూర్వకంగా ఇవ్వకపోవడంపై తీవ్రంగా దుయ్యబట్టింది.

**ఓట్ల దొంగతనంపై ఈసీ దర్యాప్తు చేపట్టాలి: పవార్**

ఓట్ల దొంగతనం ఆరోపణలపై ఈసీ దర్యాప్తు చేపట్టాలని ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు శరద్ పవార్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ సరైన ఆధారాలతోనే ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని పరిశీలించి దర్యాప్తు చేయాల్సిన బాధ్యత ఈసీపై ఉందన్నారు.

## 'ఆర్‌జీ కర్' నిరసనకారులపై లాఠీఛార్జి

కోల్‌కతా

కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ ప్రభుత్వాస్పత్రిలో ట్రెయినీ వైద్యురాలు హత్యాచారానికి గురై ఏడాది నిండిన సందర్భంగా శనివారం నిరసనకారుల ర్యాలీలు రణరంగాన్ని తలపించాయి. కోల్‌కతాలోని రాష్ట్ర సెక్రటేరియట్ 'నబన్న'దిశగా వచ్చే ఆందోళన కారులను అడ్డుకునేందుకు పోలీసులు 10 అడుగుల ఎత్తయిన బారికేడ్లను, పలు అంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. వీటిని దాటేందుకు ఆందోళన కారులు ప్రయత్నించడంతో పోలీసులు లాఠీచార్జి చేపట్టారు. ముందుగా నిర్దేశించిన ప్రాంతం నుంచి కాకుండా రద్దీగా ఉండే పార్క్ స్ట్రీట్ మీదుగా ర్యాలీ సాగడం ఉద్రిక్తతకు కారణమైంది. పోలీసులు అడ్డుతగలడంతో బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి, బీజేపీకి చెందిన పలువురు నేతలు, ఎమ్మెల్యేలు నెహ్రూ రోడ్ క్రాసింగ్‌లో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పోలీసులు చేపట్టిన లాఠీచార్జిలో సువేందు తదితరులు సహా 100 మందికి పైగా గాయపడ్డారు. పోలీసులు తనపై దాడి చేశారని ట్రెయినీ వైద్యురాలి తల్లి ఆరోపించారు. 'ర్యాలీలో పాల్గొన్న నన్ను పోలీసులు కొట్టారు. నా చేతి గాజులు పగిలిపోయాయి. మమల్ని ఎందుకు ఆపుతున్నారు? నా కుమార్తెకు న్యాయం కోసం సెక్రటేరియట్‌కు వెళ్లాలనుకున్నాం'అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. లాఠీచార్జిలో తమ పార్టీ ఎమ్మెల్యేలతోపాటు బాధిత ట్రెయినీ వైద్యురాలి తల్లిదండ్రులకు కూడా దెబ్బలు తగిలాయని సువేందు ఆరోపించారు. 'పోలీసులను కొట్టే సమయం దగ్గరపడింది. మా హై కమాండ్ నుంచి ఆదేశాలు వస్తే చాలు..అప్పుడిక పోలీసులు మమతా బెనర్జీ చాటున దాక్కోవాల్సిందే'అని బీజేపీ నేత, మాజీ క్రికెటర్ అశోక్ దిండా ఆగ్రహంతో అన్నారు. అయితే, నబన్న చుట్టుపక్కల ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు అమల్లోకి ఉన్నాయని పోలీసులు తెలిపారు. వేకువజామున 4 నుంచి రాత్రి 10 గంటల వరు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేశారు. హౌరా బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను నిలిపివేశారు. పెద్ద సంఖ్యలో ఆందోళనకారుల తరలివస్తారన్న సమాచారంతో ముందు జాగ్రత్తగా పోలీసులు పలు చోట్ల వాటర్ కెనన్లను సిద్ధంగా ఉంచారు. కీలకమైన మార్గాల్లో భారీ కంటెయినర్లను అడ్డుగా ఉంచారు. ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను మోహరించారు. కాగా, ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో గతేడాది ఆగస్టులో చోటుచేసుకున్న దారుణం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఘటనలో సంజయ్ రాయ్ అనే పౌర వలంటీర్‌ను సీబీఐ కోర్టు దోషిగా నిర్ధారించింది.

## ప్రధాని మోదీకి రాఖీ కట్టిన చిన్నారులు

-మొదటిపేజీ తరువాయి

అభినందనలు" అని ప్రధాని పేర్కొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమానికి 83 ఏళ్లు నిండిన నేపథ్యంలో ఇందులో పాల్గొన్నవారికి ప్రధాని మోదీ నివాళు లర్పించారు. "బాపు స్ఫూర్తిదాయక నాయకత్వంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ మేం కృతజ్ఞతతో గుర్తుంచుకుంటాం. వారి పోరాటం దేశభక్తి జ్వాలను రగిలించింది. దేశాన్ని ఏకం చేసింది" అని మోదీ 'ఎక్స్'లో రాసుకొచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమకారులకు కాంగ్రెస్ కూడా నివాళులర్పించింది. ఉద్యమ సమయంలో కాంగ్రెస్ అగ్ర నాయకులంతా జైళ్లలో ఉంటే ఆరెస్సెస్ మాత్రం క్విట్ ఇండియా ఉద్యమాన్ని వ్యతిరేకించిందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు.

## ఈసీ కీలక నిర్ణయం.. ఆ పార్టీలకు ఝలక్




ఢిల్లీ: ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. దేశ ఎన్నికల వ్యవస్థ క్రమబద్ధీకరణలో భాగంగా గుర్తింపు పొందని 334 రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం ఝలక్ ఇచ్చింది. ఆ పార్టీలను రిజిస్టర్ పొలిటికల్ పార్టీల జాబితా నుంచి తొలగిస్తూ ఈసీ కీలక నిర్ణయం తీసుకుంది. వరుసగా ఆరేళ్లపాటు ఎన్నికలలో పోటీ చేయని పార్టీలను ఈసీ తొలగించింది. రాజకీయ పార్టీలకు వర్తించే ప్రయోజనాలేవీ వర్తించని స్పష్టం చేసింది. ఏపీకి చెందిన ఐదు పార్టీలు, తెలంగాణలో 13 పార్టీలపై ఎన్నికల సంఘం వేటు వేసింది. కాగా, నిబంధనల ప్రకారం.. కేంద్ర ఎన్నికల సంఘం వద్ద నమోదైన రాజకీయ పార్టీలు ఆరేళ్లలో కనీసం ఒక్క ఎన్నికలోనైనా పోటీ చేయాల్సి ఉంటుంది. కానీ ఈ పార్టీలు 2019 నుంచి ఒక్క ఎన్నికలోనూ పోటీ చేయకపోవడంతో ఈసీ షాక్ ఇచ్చింది. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 334 పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. పేరుకు మాత్రమే పార్టీలు పెట్టినప్పటికీ.. వీటికి ఎలాంటి కార్యాలయాలు లేవంటూ ఈసీ పేర్కొంది. ఇప్పటివరకు దేశంలో 2,854 గుర్తింపు పొందని పార్టీలు ఈసీ వద్ద రిజిస్టర్ అవ్వగా.. తాజా నిర్ణయంతో ఆ సంఖ్య 2,520కి తగ్గిపోయింది. ఎన్నికల సంఘం వద్ద ఉన్న డేటా ప్రకారం.. ప్రస్తుతం దేశంలో ఆరు జాతీయ పార్టీలుగా కొనసాగుతుండగా.. 67 ప్రాం తీయ రాజకీయ పార్టీలు మనుగడలో ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా పారదర్శకత పెంచడం.. అవినీతి, అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం.. దీనిలో భాగంగా నిబంధనలు పాటించని పార్టీలను తొలగించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.

# వ్యాయామం చేసినంత మాత్రానా సన్నబడరా?



బరువు తగ్గడానికి వ్యాయామం చాలా ముఖ్యం అయినప్పటికీ, ఆరోగ్యకరమైన ఆహారం లేకుండా అది పూర్తిగా సాధ్యం కాదు. కేలరీల లోటును సృష్టించడానికి సమతుల్యమైన ఆహారం, వ్యాయామం రెండూ అవసరం. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి, పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం, నిద్ర, ఒత్తిడి నిర్వహణ కూడా ముఖ్యం. బరువు తగ్గడానికి చాలా మంది వ్యాయామంపై మాత్రమే ఆధారపడతారు, కానీ ఇది అసంపూర్ణమైన చర్య. వ్యాయామం శరీరాన్ని చురుగ్గా ఉంచుతుంది. కొవ్వును కరిగించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది, కానీ మీరు మీ ఆహారంపై శ్రద్ధ చూపకపోతే, బరువు తగ్గడం కష్టం. వ్యాయామాలపై మాత్రమే ఆధారపడటం వల్ల బరువు తగ్గడంలో పెద్దగా ఫలితం ఉండదని పరిశోధనలు చెబుతున్నాయి. శరీరాన్ని ఫిట్‌గా, శక్తివంతంగా ఉంచడానికి వ్యాయామం అవసరం, కానీ సరైన ఆహారంతో పాటు లేకపోతే, తప్పుడు ఆహారపు అలవాట్ల కారణంగా కాలిపోయిన కేలరీలు తిరిగి వస్తాయి. అందువల్ల బరువు తగ్గడానికి, వ్యాయామంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించడం కూడా ముఖ్యం. అటువంటి పరిస్థితిలో వ్యాయామంతో మాత్రమే బరువు ఎందుకు తగ్గదని మాకు తెలియజేయండి. బరువు తగ్గడం గురించి మాట్లాడేటప్పుడు, మనకు ముందుగా గుర్తుకు వచ్చేది వ్యాయామం. కానీ వాస్తవం ఏమిటంటే కేవలం వ్యాయామం చేయడం ద్వారా బరువు తగ్గదు. దీని వెనుక ఉన్న కారణం ఏమిటంటే, శరీరంలో బరువు పెరగడానికి అతిపెద్ద కారణం ఎక్కువ కేలరీలు తీసుకోవడం, తక్కువ ఖర్చు చేయడం. వ్యాయామం చేయడం ద్వారా, మనం కొంతవరకు కేలరీలను బర్న్ చేస్తా?ం, కానీ మనం ఆహారం ద్వారా అదే లేదా అంతకంటే ఎక్కువ కేలరీలు తీసుకుంటూ ఉంటే, బరువు తగ్గడానికి బదులుగా, బరువు పెరగవచ్చు. ఉదాహరణకు ఒక గంట జాగింగ్‌లో దాదాపు 400500 కేలరీలు బర్న్ అవుతాయి, కానీ మీరు తర్వాత అధిక కేలరీల చిరుతిండి లేదా ఫాస్ట్ ఫుడ్ తింటే చేసిన కష్టమంతా వృథా. అందువల్ల, బరువు తగ్గడానికి, వ్యాయామం మాత్రమే కాదు, జీవనశైలిలో సమతుల్యత కూడా ముఖ్యం. బరువు తగ్గడానికి ఆహారం, వ్యాయామం రెండింటి సమతుల్యత అవసరమని ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ జాన్ వివరిస్తున్నారు. వ్యాయామం కండరాలను టోన్ చేస్తుంది, జీవక్రియను మెరుగుపరుస్తుంది, శక్తి స్థాయిలను పెంచుతుంది. కానీ ఆహారం శరీరంలో కేలరీల తీసుకోవడం నియంత్రించే ప్రధాన అంశం. మీరు తక్కువ కొవ్వు, తక్కువ చక్కెర, అధిక ఫైబర్, పుష్కలంగా ప్రోటీన్, హైడ్రేషన్ వంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరిస్తే, శరీరానికి అవసరమైన పోషకాహారం లభిస్తుంది, కొవ్వు నిల్వను నివారించవచ్చు. బరువు తగ్గడానికి రోజువారీ కేలరీల లోటు అంటే రోజువారీ కేలరీల తీసుకోవడం ఖర్చు చేసే కేలరీల కంటే తక్కువగా ఉండాలి. దీని కోసం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, సమయానికి తినడం, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండటం, సమతుల్య ఆహారం చాలా ముఖ్యమైనవి. బరువు తగ్గడంలో 70 శాతం ఆహారం నుండి, 30 శాతం వ్యాయామం నుండి సాధ్యం అవుతుది.

# స్ట్రోక్ వచ్చే ముందు శరీరంలో కనిపించే సంకేతాలివే..



చాలా సార్లు మన శరీరం ప్రమాదాలను ముందుగానే గుర్తించి వాటి గురించి సంకేతాలు ఇవ్వడం ప్రారంభిస్తుంది. కానీ తరచుగా మనం చిన్న చిన్న విషయాలను విస్మరిస్తాము. అవి ప్రమాదకరంగా మారతాయి.. స్ట్రోక్ రాకముందే.. శరీరం మీ ప్రాణాలను కాపాడే 4 భయానక సంకేతాలను ఇస్తుంది. మీరు వాటిని సకాలంలో గుర్తించడం ద్వారా.. ప్రమాదాన్ని నివారించవచ్చు. ప్రజలు తరచుగా స్ట్రోక్‌ను అకస్మాత్తుగా జరిగేదిగా భావిస్తారు.. అది జీవితాన్ని క్షణంలో మార్చగలదు. కానీ వాస్తవికత ఏమిటంటే.. స్ట్రోక్ కు ముందు శరీరం తరచుగా ప్రమాద సంకేతాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది. ఈ సంకేతాలు ఎల్లప్పుడూ స్పష్టంగా కనిపించవు.. కానీ తేలికపాటి లక్షణాలు మాత్రమే కనిపిస్తాయి.. స్ట్రోక్ అనేది మెదడుకు రక్త ప్రసరణకు అంతరాయం కలిగించే ఒక తీవ్రమైన వైద్య పరిస్థితి.. దీనివల్ల మెదడు కణాలు దెబ్బతింటాయి లేదా చనిపోతాయి. ఇది ఒక అత్యవసర పరిస్థితి – తక్షణ వైద్య సంరక్షణ అవసరం.. స్ట్రోక్ లేదా బ్రెయిన్ స్ట్రోక్.. వల్ల ఇది మెదడు దెబ్బతినడం, దీర్ఘకాలిక వైకల్యం లేదా మరణానికి కూడా దారితీయవచ్చు. స్ట్రోక్ అనేది అకస్మాత్తుగా వచ్చే వ్యాధి అని అనుకుంటాం.. కానీ వాస్తవం భిన్నంగా ఉంటుంది. స్ట్రోక్ అనేది జీవితాన్ని క్షణంలో మార్చే సంఘటన అని చాలా మంది అనుకుంటారు. కానీ, శరీరం స్ట్రోక్ ప్రమాద సంకేతాలను చాలా ముందుగానే ఇవ్వడం ప్రారంభిస్తుందని పేర్కొంటున్నారు నిపుణులు.. స్ట్రోక్ కు సంబంధించి కొన్ని ప్రారంభ లక్షణాలను సకాలంలో గుర్తించడం ద్వారా .. తీవ్రమైన పరిస్థితిని నివారించవచ్చు. అకస్మాత్తుగా చాలా తీవ్రమైన తలనొప్పి వచ్చి, మందులు తీసుకున్న తర్వాత కూడా ఉపశమనం లభించకపోతే.. వెంటనే వైద్యులను సంప్రదించండి.. ఇంతకు ముందు ఎప్పుడూ అనుభవించని ఆకస్మిక తీవ్రమైన తలనొప్పి మెదడులో రక్తం గడ్డకట్టడానికి సంకేతం కావచ్చు. అన్ని తలనొప్పులు ఒత్తిడి లేదా నీటి కొరత వల్ల సంభవించవు. కొన్నిసార్లు అవి ఇతర వ్యాధుల సంకేతాలు కూడా. మరోవైపు, వికారం, సరిగ్గా చూడలేకపోవడం లేదా తలనొప్పితో వాంతులు వంటి సమస్య ఉంటే, దానిని తేలికగా తీసుకోకండి. కొన్నిసార్లు ఇది మైగ్రేన్ లేదా ఒత్తిడి వల్ల కలిగే తలనొప్పిగా అనిపిస్తుంది.. కానీ తేడా ఏమిటంటే లక్షణాలు మరింత తీవ్రంగా ఉంటాయి. అటువంటి పరిస్థితిలో, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అలాగే, రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోవడం వల్ల కూడా అటువంటి గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ఎటువంటి కారణం లేకుండా ఎక్కిళ్ళు నిరంతరం వస్తుంటే, అది కూడా సాధారణం కాదు. ముఖ్యంగా మహిళల్లో, నిరంతర ఎక్కిళ్ళు.. స్ట్రోక్ హెచ్చరిక సంకేతంగా పరిగణించబడతాయి. శ్వాస, మింగడాన్ని నియంత్రించే మెదడులోని భాగం ప్రభావితం కావడం ప్రారంభించినప్పుడు ఇది జరుగుతుంది. సాధారణంగా ఎక్కిళ్ళు కొంతకాలం తర్వాత ఆగిపోతాయి లేదా వాటంతట అవే నయమవుతాయి.. కానీ అది గంటలు లేదా రోజుల పాటు కొనసాగడంతోపాటు.. బలహీనత, మాట్లాడటంలో సమస్యలు లేదా శరీరంలో వింతగా అనిపిస్తే, మీరు వెంటనే ఆరోగ్య నిపుణుడిని సంప్రదించాలి. ఛాతీ నొప్పి ఎల్లప్పుడూ గుండెపోటుకు కారణం కాదు.. తరచుగా ఇది తేలికపాటి బిగుతు, మంట లేదా అసౌకర్యం వల్ల కూడా వస్తుంది. అదే సమయంలో, కొన్నిసార్లు ఛాతీ నొప్పిని ఆమ్లత్వం లేదా గ్యాస్ కారణంగా భావిస్తారు. కానీ ఛాతీ నొప్పి ప్రతిసారీ సాధారణం కాదు.

# లవంగాన్ని లైట్ తీసుకున్నారో మీరే లాస్ అవుతారు..?



లవంగాల్ని రాత్రిపూట నీళ్లలో నాన బెట్టి ఉదయం నీళ్లు తాగితే మలబద్ధకం ఉండదు. లవంగాల్ని ఎండబెట్టి, పౌడర్ లా చేసి పాలల్లో కల్పి తాగితే ఇమ్యూనిటీ పెరుగుతుంది. లవంగాలు నోటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి.. వీటిని తీసుకోవడం వల్ల నోటి పూతలు, దంతాల వాపు, చిగురువాపు వంటి చిగుళ్ల సంబంధిత సమస్యల పరిష్కారానికి లవంగ నూనె సాయపడుతుంది. లవంగాలలో పుష్కలంగా విటమిన్ లు, మినరల్స్ ఉంటాయి. రోజు రాత్రి పడుకునేటప్పుడు రెండు లవంగాల్ని తినాలని నిపుణులు చెబుతుంటారు. లవంగాలలో జుట్టు రాలడాన్ని నిరోధించే గుణాలు సమృద్ధిగా ఉంటాయి. లవంగాల్ని రాత్రిపూట నీళ్లలో నాన బెట్టి ఉదయం నీళ్లు తాగితే మలబద్ధకం ఉండదు. లవంగాల్ని ఎండబెట్టి, పౌడర్ లా చేసి పాలల్లో కల్పి తాగితే ఇమ్యూనిటీ పెరుగుతుంది. లవంగాలు నోటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి.. వీటిని తీసుకోవడం వల్ల నోటి పూతలు, దంతాల వాపు, చిగురువాపు వంటి చిగుళ్ల సంబంధిత సమస్యల పరిష్కారానికి లవంగ నూనె సాయపడుతుంది. లవంగాల నీళ్లను తాగే వారిలో బెల్లీ ఫ్యాట్లు ఉంటే కంట్రోల్ లోకి వస్తుంది. పీరియడ్స్ సమస్యలు, పెళ్లాయ్యాక కలయక వల్ల కలిగే సమస్యల్ని లవంగం దూరం చేస్తుంది. అందుకే చాలా మంది వంటలలో కూడా లవంగాల్ని తప్పకుండా ఉపయోగిస్తారు. అంతేకాదు.. లవంగాలు యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలతో క్యాన్సర్ నిరోధక లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి క్యాన్సర్స్‌తో పోరాడడంలో దోహదం చేస్తాయి. కడుపులో అల్సర్‌తో బాధపడేవారికి కూడా లవంగాలు తీసుకోవడం మంచిది. ఇది నొప్పి, వాపు నుండి ఉపశమనం కలిగిస్తుంది. లవంగాల్లో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి వేగంగా బరువు తగ్గేందుకు దోహదం చేస్తాయి.

# గొంతు నొప్పితో బాధపడుతున్నారా..?



గొంతు నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఈ సమయంలో ఆహారం తినడం కూడా కష్టం. కానీ కొన్ని ఆహారాలు చికాకును తగ్గించడానికి, మంటను తగ్గించడానికి సహాయపడతాయి. మరికొన్ని లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తాయి. జ్వరం వచ్చినప్పుడు గొంతు నొప్పి సాధారణం. ఈ సమయంలో నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఆహారం కూడా తినలేని పరిస్థితి ఉంటుంది. కానీ కొన్ని ఆహారాలు చికాకు, మంటను తగ్గించడానికి సహాయపడతాయి. కొన్ని లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తాయి. ఈ సమయంలో మీరు తినవలసిన, తినకూడని ఆహారాలను పరిశీలిద్దాం. చికెన్ లేదా వెజిటబుల్ సూప్ వంటి వేడి పదార్థాలు గొంతు నొప్పిని తగ్గించడానికి, పోషకాలను అందించడానికి సహాయపడతాయి. చికెన్ సూప్ తేలికపాటి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. తేనె దాని యాంటీమైక్రోబయల్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో గొంతును కూడా ఉపశమనం చేస్తుంది. ఇది దగ్గును కూడా తగ్గిస్తుంది. ముఖ్యంగా పడుకునే ముందు తినేటప్పుడు. గోరువెచ్చని హెర్బల్ టీ గొంతు కణాలను కూల్ చేస్తుంది. అల్లం, చమోమిలే లేదా గ్రీన్ టీ వంటి టీలు యాంటీమైక్రోబయల్, రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలను కలిగి ఉంటాయి. అరటిపండ్లు, యాపిల్‌సాస్ వంటి మృదువైన, ఆమ్లం లేని పండ్లు గొప్పవి. పెరుగు లేదా కూరగాయలతో స్మూతీలు ఉపశమనం కలిగిస్తాయి. వేయించిన ఆహారాలను నివారించండి. అవి గొంతు పొరను చికాకు పెట్టవచ్చు. మింగడానికి కష్టంగా ఉండే కూరగాయలు నొప్పిని మరింత తీవ్రతరం చేస్తాయి. నారింజ, మ్మకాయలు వంటి వాటి ఆమ్లత్వం గొంతు నొప్పిని మరింత తీవ్రతరం చేస్తుంది. పుల్లని సాస్‌లు, సూప్‌లను నివారించండి. అవి గొంతులో మరిన్ని సమస్యలను కలిగిస్తాయి. మిరపకాయ లేదా వేడి సాస్ వంటివి వాపు, అసౌకర్యాన్ని పెంచుతాయి. కార్బోనేటేడ్ పానీయాలు ఆమ్లత్వం, గొంతు చికాకును పెంచుతాయి. కాఫీ, కెఫిన్ కలిగిన పానీయాలు డీహైడ్రేషన్‌కు కారణమవుతాయి.




# మలబద్ధకంతో ఇబ్బందిపడుతున్నారా?

ఒత్తిడితో కూడిన జీవితం, జంక్ ఫుడ్ అలవాట్ల కారణంగా కడుపు సంబంధిత సమస్యలు వస్తుంటాయి. దీని నుంచి బయట పడటానికి అధిక మంది వైద్యులను సంప్రదిస్తుంటారు. అయితే కొంతమంది దీని గురించి ఎక్కువగా ఆందోళన చెందుతుంటారు. నేటి జీవన శైలి కారణంగా అనేక మంది లైఫ్‌స్టైల్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. వీటిల్లో మలబద్ధకం ముఖ్యమైనది. ఇది ఎక్కువగా పర్యావరణం, ఆహారం వల్ల వస్తుంది. ఒత్తిడితో కూడిన జీవితం, జంక్ ఫుడ్ అలవాట్ల కారణంగా కడుపు సంబంధిత సమస్యలు వస్తుంటాయి. దీని నుంచి బయట పడటానికి అధిక మంది వైద్యులను సంప్రదిస్తుంటారు. అయితే కొంతమంది దీని గురించి ఎక్కువగా ఆందోళన చెందుతుంటారు. కానీ ఈ సమస్యకు పరిష్కారం ఇంట్లోనే నిమిషంలో దొరుకుతుందనే సంగతి మీకు తెలుసా. ఈ కింది రెండు చిట్కాలతో ఈ సమస్యను సులువుగా పరిష్కరించవచ్చు. వంటగదిలో దొరికే రెండు పదార్థాలు మలబద్ధకం సమస్యను చిటికెలో నివారిస్తుంది. అదే జీలకర్ర నీరు, సోంపు నీరు. జీలకర్ర కడుపు ఆరోగ్యానికి ఓ వరం. దాని నీరు తాగడం వల్ల కడుపులో గ్యాస్, గుండెల్లో మంట, మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది ఉబ్బరం, అపానవాయువు నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. జీలకర్ర కడుపులోని వాయువును బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. ఆమ్లత్వాన్ని కూడా తగ్గిస్తుంది. జీలకర్ర సహజ యాంటాసిడ్‌గా పనిచేస్తుంది. ఇది కడుపు చికాకును తగ్గిస్తుంది. మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇందులో ఫైబర్ ఉంటుంది. ఇది ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచుతుంది. జీవక్రియను కూడా పెంచుతుంది. జీలకర్ర నీరు జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో 1 టీస్పూన్ జీలకర్ర వేసి మరిగించాలి. సగం నీరు మిగిలిపోయాక, దానిని వడకట్టి గోరువెచ్చగా ఉన్నప్పుడే తాగాలి. వీలైతే జీలకర్రను రాత్రంతా నానబెట్టి, ఉదయం ఖాళీ కడుపుతో తాగడం మంచిది.మౌత్ ఫ్రెషనర్‌గా తినే సోంపు గింజలు జీర్ణక్రియకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. వీటి ప్రభావం వల్ల కడుపు చల్లబరుస్తుంది. అందువల్ల కడుపు చికాకుకు ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఆమ్లత్వం, గుండెల్లో మంట నుంచి ఉపశమనం కలిగిస్తుంది. సోంపు నీరు కడుపు వేడి, గుండెల్లో మంటను తగ్గిస్తుంది. సోంపు నీరు అజీర్ణాన్ని తగ్గిస్తుంది. ఇందులో జీర్ణ ఎంజైమ్‌లను సక్రియం చేసే పదార్థాలు జీర్ణ సమస్యలను నివారిస్తుంది. కడుపు నొప్పి నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. ఇందులో ఫైబర్ కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది.

## బిజినెస్

### మధ్యతరగతికి శాపంగా మారిన ఏఐ



ఏఐ వల్ల లాభాలు ఎన్నో కానీ ఉద్యోగాలకు మాత్రం ఏఐ ఎసరు పెడుతున్న సంగతి తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కంపెనీలలో ఇప్పటికే భారీగా ఉద్యోగాలు కోతకు గురయ్యాయి. టీసీఎస్, అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్ ఇలా పేరు మోసిన కంపెనీల్లో ఇటీవల భారీగా లే ఆఫ్స్ జరిగాయి. కొన్ని కంపెనీలలో ఒకేసారి 12వేల నుండి 15వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఇక ఏఐతో మరింత ప్రమాదం పొంచి ఉందని గూగుల్ మాజీ ఉద్యోగి మో గౌదత్ వెల్లడించారు. ఓ పాడ్ కాస్ట్ లో ఆయన మాట్లా డుతూ... 2027 వరకు పరిస్థితులు చాలా మారిపోతాయన్నారు. ఏఐ గణనీయమైన మార్పులు తీసుకువస్తుందని చెప్పారు. ముఖ్యంగా మధ్యతరగతి పతనానికి ఏఐ దారి తీస్తుందని నమ్ముతున్నా అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. టాప్ 1శాతంలో లేకపోతే మీరు రైతు అవుతారు, మధ్యతరగతి అనేదే ఉండదు అని చెప్పారు. 2027 నాటికి ఉన్నత విద్యావంతులైన వ్యక్తులు కూడా నిరుద్యోగులుగా మారవచ్చుని, దీనివల్ల ప్రస్తుత మధ్యతరగతిపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉందన్నారు. 2027 నాటికి ప్రస్తుతం 350 మందితో పనిచేసే స్టార్టప్ కంపెనీలు కేవలం ముగ్గురితో పనిచేస్తాయని చెప్పారు. గతంలో పారిశ్రామికీకరణ కారణంగా మాన్యువల్ స్థానంలో యంత్రాలు వచ్చాయని, ఇప్పుడు విద్యావంతులైన ఉద్యోగుల స్థానంలో ఏఐ ఆటోమేషన్ వస్తుందన్నారు.

### తగ్గనున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఈఎంఐలు




దేశీయ అతిపెద్ద ప్రైవేట్ రంగ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన కస్టమర్లకు భారీ ఊరట కల్పించింది. బ్యాంక్ తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసీఎల ఆర్)ను తగ్గిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది.సవరించిన రేట్లు ఆగస్టు 7 నుంచే అమల్లోకి వచ్చాయని వెల్లడించింది. బ్యాంకు నిర్ణయంతో వినియోగదారులు తీసుకునే గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై ఈఎంఐల భారం తగ్గనుంది. ఎంపిక చేసిన రుణాల కాలవ్యవధులపై బ్యాంకు ఎంసీఎల్ఆర్‌ను 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. రిటైల్ రుణాలపై ప్రభావం చూపే ఏడాది కాలపరిమితి కలిగిన ఎంసీఎల్ఆర్ మాత్రం 30 బేసిస్ పాయింట్లు తగ్గించింది. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, సవరించిన తర్వాత రుణాల రేట్లు 8.55 శాతం నుంచి 8.75 శాతం మధ్య ఉంది. ఇదివరకు 8.60 శాతం నుంచి 8.80 శాతం మధ్య ఉండేది. కొత్త రేట్లకు సంబంధించి.. ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్ 8.55 శాతానికి, 3 నెలల ఎంసీఎల్ఆర్ 8.60 శాతానికి, 6 నెలల ఎంసీఎల్ఆర్ 8.70 శాతానికి, ఏడాది ఎంసీఎల్ఆర్ 9.05 శాతం నుంచి 8.75 శాతానికి తగ్గించింది. 2 ఏళ్ల ఎంసీఎల్ఆర్ 8.75 శాతం స్థిరంగా ఉంచింది. మూడేళ్ల ఎంసీఎల్ఆర్ 8.75 శాతానికి తగ్గించింది.

# చిన్న పరిశ్రమలకు శరాఘాతం

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ)లకు శరఘాతంగా మారాయి.యుఎస్ విధించిన 50 శాతం భారీ సుంకాలతో ఎంఎస్ఎంఇ ఎగుమతిదారులు తీవ్ర ఆందోళనకు గురి అవుతోన్నారు. ఇప్పటికే వేసిన సుంకానికి మరో 25 శాతం పెంచడంతో మొత్తం 50 శాతానికి చేరిన విషయం తెలిసిందే. ట్రంప్ చర్యలు అత్యంత షాకింగ్‌గా ఉన్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఇఒ) పేర్కొంది. "ట్రంప్ చర్యలు భారత ఎగుమతులకు తీవ్రమైన ఎదురుదెబ్బ. యుఎస్ మార్కెట్‌కు వెళ్తున్న మన ఎగుమతులలో దాదాపు 55 శాతం నేరుగా ప్రభావితమవుతాయి. ఎగుమతిదారులపై ఖర్చు భారం పెరగనుంది. దీనివల్ల తక్కువ సుంకాలను ఎదుర్కొనే దేశాల ఎగుమతిదారులతో పోలిస్తే మన ఎగుమతిదారులు 30-35 శాతం పోటీతత్వ నష్టాన్ని చవి చూడాల్సి ఉంటుంది.' ఎఫ్ఐఇఒ డైరెక్టర్ జనరల్ అజరు సహారు తెలిపారు. అధిక టారిఫ్‌లు ముఖ్యంగా టెక్స్‌టైల్స్, మెరైన్ ఉత్పత్తులు (రొయ్యలు), లెదర్ రంగాలను తీవ్రంగా దెబ్బతీయనున్నాయి. ఆగస్టు 7 నుంచే తొలి దశ 25 శాతం సుంకాలు అమల్లోకి రావడంతో ఇప్పటికే అనేక ఆర్డర్లు నిలిచిపోయాయని పారిశ్రామిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కొత్త సుంకాలతో భారతీయ వస్తువులు అమెరికాలో అత్యధిక దిగుమతి సుంకం రేటును ఎదుర్కొంటున్నాయి. ఇది బ్రెజిల్‌తో సమానంగా ఉంది. "ఎంఎస్ఎంఇలు నడిపే అనేక రంగాలకు ఈ ఆకస్మిక వ్యయాలు, టారిఫ్‌ల పెరుగుదలను భరించడం సాధ్యం కాదు. లాభాలు ఇప్పటికే తక్కువగా ఉన్నాయి. ఈ అదనపు దెబ్బ వల్ల ఎగుమతిదారులు దీర్ఘకాల క్లయింట్‌లను కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ అధిక సుంకాలతో దేశీయ ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ మార్కెట్‌లను వెతుక్కోవాల్సి ఉంటుంది." అని అజరు సహారు పేర్కొన్నారు. యుఎస్ సుంకాలు సుమారు



47.6 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులను నేరుగా ప్రభావితం చేస్తాయి. ఇది భారతదేశ ఎగుమతులలో 55 శాతానికి సమానం. అందులోనూ ఎంఎస్ఎంఇలపై అధిక ప్రభావం ఉండనుందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. అధిక టారిఫ్‌లు టెక్స్‌టైల్స్, మెరైన్ ఉత్పత్తులు, లెదర్ రంగాల్లోని లక్షలాది మంది ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపనుందని ఆ పరిశ్రమ వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. టెక్స్‌టైల్ తయారీలో 40 లక్షల మంది, దుస్తుల ఉత్పత్తిలో 1.11 కోట్ల మంది ఉపాధి పొందుతున్నారని అంచనా. ఈ సుంకాల వల్ల ఆర్డర్లు నిలిచిపోవడానికి తోడు టారిఫ్‌లు పెరగడం వల్ల ఎంఎస్ఎంఇలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొం టాయి. గత ఆర్థిక సంవత్సరం 2024-25లో 5.3 బిలియన్ డాలర్ల వస్త్రాలు, తోలు, పాదరక్షలకు సంబంధించి 1 బిలియన్ డాలర్ల విలువ చేసే ఎగుమతులు జరిగాయి. ఆయా రంగాల్లో యుఎస్ చర్యలతో భారత్‌లోని లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సుంకాలు తగ్గకపోతే భారీగా ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఎఫ్ఐఇఒకు చెందిన ఓ ప్రతినిధి పేర్కొన్నారు. "అధిక సుంకాలు టెక్స్‌టైల్, దుస్తుల ఎగుమతి దారులకు భారీ ఎదురుదెబ్బ. అదే విధంగా వియత్నాం, బంగ్లాదేశ్‌లతో పోటీపడే సామర్థ్యాన్ని భారీగా బలహీన పర్చనుంది." అని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ (సిఐటిఐ) ఛైర్మన్ రాకేష్ మెహ్రా పేర్కొన్నారు. దీనిపై తక్షణ ప్రభుత్వ జోక్యం అవసరమని అన్నారు.

## అమెరికాలో భారత పచ్చళ్ల వ్యాపారం విలువ రూ. 20 వేల కోట్లు

భారతదేశం సుగంధ ద్రవ్యాలకు పుట్టినిల్లు. భారత్ ప్రపంచంలో అతిపెద్ద సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిదారుగా మాత్రమే కాకుండా, అతిపెద్ద ఎగుమతిదారుగా కూడా నిలుస్తోంది. భారతదేశం ప్రతియేటా సుమారు రూ. 20,000 కోట్ల విలువైన పచ్చళ్ళు, పాపడ్‌లు, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలను విదేశాలకు ఎగుమతి చేస్తోంది. ముఖ్యంగా కెనడా, యుకె, అమెరికాలో ఈ ఉత్పత్తులకు భారీగా డిమాండ్ ఉంది. 2023-24లో రూ. 36,958.80 కోట్ల విలువైన స్పైసెస్ ను ఎగుమతి చేయగా.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తొలి ఆరునెలల్లోనే భారత్ రూ. 29,016 కోట్ల (ఖూవి 3.36 బిలియన్) విలువైన సుగంధ ద్రవ్యాలను ఎగుమతి చేసి రికార్డ్ నెలకొల్పింది. 2027 నాటికి 10 బిలియన్ డాలర్ల ఎగుమతిని భారత్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. వీటిలో ఒక్క అమెరికానే రూ. 5,136 కోట్ల (ఖూవి 594.82 మిలియన్) విలువైన స్పైసెస్ ను దిగుమతి చేసుకోగా.. రూ. 2,766 కోట్ల (ఖూవి 320.36 మిలియన్) విలువైన సుగంధ ద్రవ్యాలను యూకే దిగుమతి చేసుకుంది. అమెరికాలో వీటి డిమాండ్ ప్రతియేటా 10% పెరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయి. అమెరికా, కెనడా, యుకెలతో సహా అన్ని యూరప్ దేశాల్లో భారతీయ పచ్చళ్లకు, పాపడ్‌లకు డిమాండ్ ఎక్కువే. అక్కడి మార్టుల్లో ఇవి హాట్ కేకుల్లా అమ్ముడవుతాయి. చాలాసార్లు ఔట్ ఆఫ్ స్టాక్ బోర్డులు కూడా దర్శనం ఇస్తాయి. అయితే ఇందుకు గల ప్రధాన కారణం భారత్ నుంచి విదేశాలకు పెరుగుతున్న భారీ వలసలు అంటున్నారు నిపుణులు. అలాగే విదేశీయుల్లో భారతీయ రుచుల పట్ల ఆసక్తి, ఆరోగ్యకరమైన సేంద్రీయ ఆహార ఉత్పత్తుల పట్ల పెరుగుతున్న ఆదరణ కూడా కారణమే అంటున్నారు. ఉదాహరణకు కెనడాలో భారతీయ రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లలో మామిడి, నిమ్మ వంటి పచ్చళ్ళు, భారత్ నుంచి ఎగుమతయ్యే బియ్యం, పాపడ్‌లకు గిరాకీ ఎక్కువగా ఉంది. అలాగే యుకెలో కూడా పచ్చళ్ళు, పాపడ్‌లు బ్రిటిష్-ఇండియన్



వంటకాలలో ప్రధాన భాగంగా మారాయి. భారత్ తన నిర్దిష్ట లక్ష్యాన్ని చేరాలంటే ఈ రంగంలో ఎదురయ్యే సవాళ్లు, అంతర్జాతీయ ఆహార భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఎగుమతులు ఉండటం, మార్కెట్ అడ్డంకులను అధిగమించాల్సిన అవసరం ఇంకా ఉన్నట్టు తెలుస్తోంది.

# చరిత్ర సృష్టించిన న్యూజిలాండ్..
# ప్రపంచంలోనే తొలి జట్టుగా రికార్డు

జింబాబ్వే పర్యటనలో ఉన్న న్యూజిలాండ్ క్రికెట్ జట్టు పసికూనకు చుక్కలు చూపిస్తోంది. తొలి టెస్టులో ఆతిథ్య జింబాబ్వేను 9 వికెట్ల తేడాతో చిత్తు చేసిన కివీస్ టీమ్.. రెండో టెస్టులోనూ అదరగొడుతోంది. శుక్రవారం నాటి రెండో రోజు ఆట ముగిసే సరికి ఏకంగా 476 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

**125 పరుగులకే ఆలౌట్**

కాగా బులవాయో వేదికగా గురువారం మొదలైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన జింబాబ్వే తొలుత బ్యాటింగ్ చేసింది. కివీస్ బౌలర్లు ఆకాశమే హద్దుగా విజృంభించడంతో 125 పరుగులకే కుప్పకూలింది. జింబాబ్వే బ్యాటర్లలో ఓపెనర్ బ్రెండన్ టేలర్ (44), వికెట్ కీపర్ బ్యాటర్ టఫాజ్వ త్సింగా (33 నాటౌట్) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరు చేశారు. మిగిలిన వారిలో నిక్ వెల్చ్ (11), సీన్ విలియమ్స్ (11) మాత్రమే పది పరుగుల స్కోరు దాటాడు. కివీస్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ ఐదు వికెట్లతో చెలరేగగా.. జకారీ ఫౌల్క్స్ నాలుగు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. మాథ్యూ ఫిషర్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం తమ తొలి ఇన్నింగ్స్ మొదలుపెట్టిన న్యూజిలాండ్ భారీ స్కోరు దిశగా



పయనిస్తోంది.

**కాన్వే, రచిన్, నికోల్స్ భారీ శతకాలు**

ఓపెనర్లలో డెవాన్ కాన్వే (245 బంతుల్లో 153) శతక్కొట్టగా.. విల్ యంగ్ (%ఔఅశ్రీశ్రీ ˜శీబఅస్త్ర%) హాఫ్ సెంచరీ (74)తో రాణించాడు. నైట్ వాచ్‌మన్‌గా వచ్చిన బౌలర్ జేకబ్ డఫీ మాత్రం 36 పరుగులే చేయగలిగాడు. అయితే, హెన్రీ నికోల్స్, రచిన్ రవీంద్ర కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. రచిన్ కేవలం 139 బంతుల్లోనే 165 పరుగులతో అజేయంగా ఉండగా.. నికోల్స్ 245 బంతుల్లో 150 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఫలితంగా రెండో రోజు ఆట పూర్తయ్యేసరికి 130 ఓవర్లలో న్యూజిలాండ్ కేవలం? మూడు వికెట్ల నష్టానికి 601 పరుగుల భారీ స్కోరు సాధించింది. జింబాబ్వే కంటే తొలి ఇన్నింగ్స్‌లో 476 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

**ప్రపంచంలోనే తొలి జట్టుగా**

కాన్వే, నికోల్స్, రచిన్‌ల భారీ సెంచరీల కారణంగానే ఇది సాధ్యమైంది. ఈ క్రమంలోనే న్యూజిలాండ్ క్రికెట్ జట్టు సరికొత్త చరిత్ర లిఖించింది. విదేశీ గడ్డ మీద ఓ టెస్టు మ్యాచ్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో ముగ్గురు ఆటగాళ్లు 150కి పైగా వ్యక్తిగత స్కోర్లు సాధించడం ఇదే తొలిసారి. తద్వారా ప్రపంచంలో ఈ ఘనత సాధించిన మొదటి జట్టుగా కివీస్ అవతరించింది. ఇక ఓవరాల్‌గా ఈ జాబితాలో ఇంగ్లండ్ (1938 లో ఓవల్ వేదికగా ఆస్ట్రేలియా మీద మూడు 150ం స్కోర్లు), టీమిండియా (శ్రీలంక మీద కాన్పూర్‌లో మూడు 150ం స్కోర్లు) న్యూజిలాండ్ కంటే ముందు వరుసలో ఉన్నాయి.

## ఆకాశ్‌దీప్‌ను నిషేధించాలి.. బెన్ డకెట్ కోచ్ డిమాండ్

భారత్-ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ ముగిసింది. కానీ, చివరి టెస్ట్ వివాదం ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదు. సిరీస్ 2-2 తేడాతో డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ సమయంలో మైదానంలో ఆటగాళ్ల మధ్య చాలా విభేదాలు కనిపించాయి. అయితే, కెన్నింగ్టన్ ఓవల్‌లో జరిగిన ఐదవ మ్యాచ్‌లో జరిగిన ఘటనపై ఇంకా చర్చ సాగుతూనే ఉన్నది. ఇది టీమిండియా బౌలర్ ఆకాశ్ దీప్‌కు సంబంధించింది. అయితే, ఇందులో ఫాస్ట్ బౌలర్ తప్పేం లేకపోయినా ఇంగ్లిష్ ప్లేయర్ బెన్ డకెట్ కోచ్ ఆకాశ్ దీప్‌ను నిషేధించాలని డిమాండ్ చేస్తున్నాడు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఓవల్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో డకెట్‌ను ఆకాశ్ దీప్ అవుట్ చేశాడు. ఆ తర్వాత పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో ఆకాశ్ దీప్ డకెట్ భుజంపై చేసి వేసి మాట్లాడడం కనిపించింది. ఈ సమయంలో ఆకాశ్ దీప్ నవ్వుతూ ఏదో చెప్పాడు. ఇద్దరూ మంచి స్నేహితుల్లా కనిపించారు. ఈ సిరీస్‌లో డకెట్‌ను




ఆకాశ్‌దీప్ పలుసార్లు అవుట్ చేశాడు. పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో డకెట్ వద్దకు చేరుకోవడంతో కేఎల్ రాహుల్ ఆకాశ్ను దూరం తీసుకువెళ్లాడు. సిరీస్ ముగిసిపోయినా ఇందుకు సంబంధించి వివాదం కొనసాగుతున్నది. పలువురు క్రికెట్ పండితులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆకాశ్‌దీప్ అలా చేసి ఉండకూడదని పేర్కొంటున్నారు. అయితే, బ్యాట్స్‌మెన్ అవుట్ అయినప్పుడు చాలా కోపంగా ఉంటారని పేర్కొంటున్నారు. ఆకాశ్‌పై ఐసీసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాజాగా డకెట్ వ్యక్తిగత కోచ్ జేమ్స్ నాట్ మాత్రం కొన్ని మ్యాచుల నుంచి నిషేధించాలని టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐసీసీని డిమాండ్ చేశారు. ఇదంతా సిరీస్‌లో భాగమైనా.. యువ ఆటగాళ్లు ఇలాంటి వాటి నుంచి ప్రేరణ పొందకుండా ఉండేందుకు ఆకాశ్‌దీప్‌పై నిషేధం విధించాలని.. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదన్నారు. ఈ సిరీస్‌లో డకెట్ 51.33 సగటుతో 462 పరుగులు చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 82.94గా ఉన్నది. డకెట్ చాలా ప్రశాంతమైన బ్యాట్స్‌మెన్ అని.. చాలాపోటీతత్వం అతనిలో ఉందని నాట్ తెలిపారు.

## స్పోర్ట్స్

### టీ20 వరల్డ్‌కప్-2026లో ఆసీస్ ఓపెనర్లు వీరే



వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్-2026 టోర్నమెంట్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా తమ ఓపెనింగ్ జోడీని ఖరారు చేసింది. కెప్టెన్ మిచెల్ మార్ష్‌తో పాటు ట్రవిస్ హెడ్ వరల్డ్‌కప్ దాకా ఓపెనర్లుగానే కొనసాగుతారని స్పష్టం చేసింది. సీఏ తరఫున కెప్టెన్ మిచెల్ మార్ష్ ఈ విషయాన్ని వెల్లడించాడు.

గొప్ప అనుబంధం

"నేను, హెడీ (ట్రవిస్ హెడ్) సుదీర్ఘకాలం పాటు ఓపెనర్లుగానే ఉంటాము. మేమిద్దరం కలిసి ఎన్నో మ్యాచ్‌లు ఆడాము. మా మధ్య గొప్ప అనుబంధం ఉంది" అని మిచెల్ మార్ష్ తెలిపాడు. సౌతాఫ్రికాతో సొంతగడ్డపై పరిమిత ఓవర్ల సిరీస్‌కు ముందు మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశాడు. కాగా వన్డేల్లో ఓపెనింగ్ జోడీగా ట్రవిస్ హెడ్- మిచెల్ మార్ష్‌కు మంచి రికార్డే ఉంది. ఐదు ఇన్నింగ్స్‌లో కలిపి 70.50 సగటుతో వీరిద్దరు కలిసి 282 పరుగులు రాబట్టారు. ఇక అన్ని ఫార్మాట్లలో కలిపి 504 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఇదిలా ఉంటే.. 2021 టీ20 ప్రపంచకప్ టోర్నీలో మార్ష్ మూడో స్థానంలో బరిలోకి దిగి అదరగొట్టాడు. న్యూజిలాండ్‌తో ఫైనల్లో 50 బంతుల్లో 77 పరుగులతో అజేయంగా నిలిచి.. జట్టును విజేతగా నిలిపాడు. తద్వారా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సొంతం చేసుకున్నాడు. ఆ తర్వాత.. డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ నేపథ్యంలో మార్ష్ ఓపెనర్‌గా ప్రమోట్ అయ్యాడు. అయితే, ఇటీవల వెస్టిండీస్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో బ్యాటర్ (81 పరుగులు)గా విఫలమైనా కెప్టెన్‌గా మాత్రం రాణించాడు. మార్ష్ సారథ్యంలో ఆసీస్ 5-0తో వెస్టిండీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. కాగా గతేడాది వార్నర్ రిటైర్ అయిన తర్వాత.. మ్యాట్ షార్ట్,గ్లెన్ మాక్స్‌వెల్, జేక్ ఫ్రేజర్-మెగర్క్.. ఇలా చాలా మందిని ఓపెనర్లుగా ట్రై చేసింది ఆస్ట్రేలియా. అయితే, చివరకు మార్ష్- హెడ్ జోడీని ఫైనల్ చేసింది.

ప్రమాదకరంగా ఆసీస్ బ్యాటింగ్ ఆర్డర్

ఆతిథ్యం ఇవ్వనున్న టీ20 ప్రపంచకప్-2026 టోర్నీకి మార్ష్- హెడ్ ఆసీస్ ఓపెనర్లుగా ఖరారు కాగా.. డేంజరస్ బ్యాటర్లతో జట్టు మొత్తం పటిష్టంగానే కనిపిస్తోంది. ఇటీవల వెస్టిండీస్ పర్యటనలో 37 బంతుల్లోనే శతకం బాదిన టిమ్ డేవిడ్.. ఆస్ట్రేలియా తరఫున అంతర్జాతీయ టీ20లలో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. మరోవైపు.. 23 ఏళ్ల మిచెల్ ఓవెన్ అరంగేట్రంలోనే 26 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. వీరితో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ కామెరాన్ గ్రీన్ ఆల్‌రౌండ్ ప్రతిభతో ఆకట్టుకున్నాడు. ఇక గ్లెన్ మాక్స్‌వెల్, జోష్ ఇంగ్లిస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఏదేమైనా ఈసారి ఆసీస్ ప్రపంచకప్ టోర్నీలో ప్రత్యర్థులకు గట్టిపోటీనివ్వడం ఖాయం అనిపిస్తోంది.

# కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గురుకుల విద్యార్థినులు





కోమటిరెడ్డి లక్ష్మి జన్మదినం సందర్భంగా గురుకుల పాఠశాలలకు 40 వేల వ్యయంతో సీలింగ్ ఫ్యాన్ ట్యూబ్ లైట్లు చార్జింగ్ లైట్లు అందజేసిన యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి

**మునుగోడు :** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి జన్మదినం, ,యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవాల తోపాటు నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి సోదరి ప్రశాంతి జన్మదినం సందర్భంగా, ఈ రోజు మునుగోడు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల విద్యాలయం,బోడంగిపర్తిలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర విద్యాలయాలకు, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి తమ స్వంత నిధులతో రూ.40,000 వ్యయంతో 20 సీలింగ్ ఫ్యాన్లు, 20 ఎల్ఈడి ట్యూబ్ లైట్లు, అలాగే విద్యుత్ అంతరాయం జరిగినా హాస్టల్ విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండటానికి 20 ఛార్జింగ్ లైట్లు అందజేశారు. ఈ సందర్భంగా బాలికల విద్యాలయంలో విద్యార్థినులు పలువురు నాయకులకు రాఖీ కట్టి రక్షాబంధన్ విద్యార్థులు కేక్ కట్ చేసి కోమటిరెడ్డి లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బానబోయిన రాము యాదవ్, మునుగోడు మండల మాజీ కో-ఆప్షన్ మెంబర్ ఎండి. అన్వర్, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాల మణికంఠ, మునుగోడు మండల యూత్ అధ్యక్షుడు బెల్లి పూర్ణచందు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెరుకుపల్లి వెంకన్న, జనిగల ముత్యాలు,సాగర్, గ్రెగొరీ, తీర్పారి ఆంజనేయులు, తిగుల్ల స్వామి, రసమల్ల వెంకన్న, యువజన కాంగ్రెస్ నాయకులు నక్క వెంకన్న, కట్కూరి మహేష్,లవ్ కుమార్, ఈద పవన్, దుబ్బా ప్రభాకర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ మణికొండ ఆధ్వర్యంలో పౌర్ణమి కార్యక్రమాలు




**గండిపేట్ :** వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ మణికొండ ఆధ్వర్యంలో పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఈ మేరకు మధ్యాహ్నం శనివారం సత్యనారాయణ స్వామి వ్రతం, ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మణికొండవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు అసోసియేషన్ ప్రెసిడెంట్ వౌలం యాదగిరి తెలిపారు.

## రాఖీ కట్టేందుకు పులివెందుల నుంచి వచ్చిన చెల్లెలు



**గండిపేట్ :** సూర్య ప్రతినిధి రక్షాబంధన్ అనగానే అన్నచెల్లెల అనుబంధం గుర్తుకు వస్తుంది. రాఖీ పండుగ రాగానే అన్న ఎక్కడ ఉన్నా రాఖీ కట్టాలని చెల్లెలకి అక్కలకి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ పులివెందుల నుంచి హైదరాబాద్‌కు అన్న శ్రీకాంత్ కోసం వచ్చి రాఖీ కట్టిన చెల్లి వర్షితరెడ్డి. రాఖీకి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకోని ఆనందంతో చెల్లి రాఖీ కట్టగానే సంతోషంగా ఉండిపోయిన కుటుంబ సభ్యులు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**ఖమ్మం :** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నలకు తమ్ముళ్లకు రాఖీలు కట్టేందుకు సుదూర ప్రాంతాల నుండి మహిళలు పిల్లలు తరలివచ్చి వారి తో బుట్టువులకు ప్రేమతో రాఖీలు కట్టారు. స్వీట్స్ తో వారి ప్రేమను చాటుకున్నారు. వారి సోదరులు ప్రేమతో అందించిన బహుమానాలను స్వీకరించారు. ఈ ఆన్లైన్ కాలంలో సైతం అన్నాచెల్లెళ్ల అక్క తమ్ముళ్ల మధ్య బంధం యధావిధిగా కొనసాగుతూ ఉండటం గొప్ప విషయం. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామంలో ఆశిక్ రిషిక్ లకు ఫౌజియా సాజియా లు రక్షాబంధన్ పురస్కరించుకొని రాఖీలు కట్టారు.

# మానవత్వం లేని బీజేపీ

-గాజాలో మారణహోమానికి మతం రంగు పులిమే చర్యలు
-శాంతి ర్యాలీపై బీజేపీ నేత సుధాకర్రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం
-ప్రజలను తప్పుదోవ పట్టించేలా చౌకబారు రాజకీయాలు
-భారత విదేశాంగ విధానానికి భిన్నంగా మోడీ వైఖరి
-విలేకరుల సమావేశంలో అఖిలపక్షాల నేతలు సున్నా, పువ్వాళ్ల, దండి, పగడాల, గోకినేపల్లి,




**ఖమ్మం :** పాలస్తీనాలో ఇజ్రాయిల్ సృష్టిస్తున్న మారణ హెూమాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచశాంతిని కోరుతూ ఈనెల 7వ తేదీన ఖమ్మంలో నిర్వహించిన శాంతి ర్యాలీకి అపూర్వ జనాదరణ రావటాన్ని బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని అఖిలపక్షాల నేతలు సీపీఐ(ఎం) సీపీఐ సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శులు సున్నా నాగేశ్వరరావు దండి సురేష్ గోకినేపల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ అన్నారు. మానవత్వాన్ని మరిచి బీజేపీ జాతీయ నేత పొంగులేటి సుధాకర్రెడ్డి శాంతి ర్యాలీపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత అత్యంత దారుణమైన మారణ హెూమాన్ని గాజాలో ఇజ్రాయిల్ సృష్టిస్తోందన్నారు. ఇప్పటికే 80 వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినా మానవత్వం లేకుండా బీజేపీ వ్యాఖ్యలు చేస్తుండటాన్ని ఖండించారు. ఖమ్మంలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిలపక్షాల నేతలు మాట్లాడారు. బీజేపీకి మనస్సు...మానవత్వం లేదు బీజేపీర్ మనస్సు మానవత్వం లేదని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ప్రపంచశాంతిని కాంక్షిస్తూ ఖమ్మంలో ర్యాలీ నిర్వహిస్తే బీజేపీ నేత పొంగులేటి సుధాకర్రెడ్డి ఓట్ల కోసం ప్రచారమంటూ చౌకబారు వ్యాఖ్యలు చేయటం అర్థరహితమని ఖండించారు. దేశం రాష్ట్రం జిల్లాల్లో ఉన్న సమస్యల్లో వేటిపై బీజేపీ పోరాటాలు చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ఆందోళనలు చేయటంలో కమ్యూనిస్టులను మించిన పార్టీలు ఏవైనా ఉన్నాయా అన్నారు. ఇజ్రాయిల్ మారణహోమంలో భాగంగా గాజా ప్రజలపై బాంబులు వేయటమే కాకుండా ఆకలితో మాడుస్తున్నారని సహాయక చర్యలు చేపట్టకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి ప్రదాత మహాత్మాగాంధీ సైతం పాలస్తీనా ప్రజలకు మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. భిన్నంగా వ్యవహరించటం అత్యంత దారుణమన్నారు. పాలస్తీనాకు 149 దేశాలు మద్దతిస్తే మోడీ ప్రభుత్వం ఇజ్రాయిల్ తో అంటకాగుతోందన్నారు. యుద్ధానికి కావాల్సిన పరికరాలు మనదేశం నుంచి సరఫరా చేస్తుండటం దుర్మార్గమన్నారు. బీజేపీకి మతం తప్ప ఏ సమస్య పట్టదన్నారు. తానే భారత్- పాకిస్తాన్ యుద్ధాన్ని ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటే మోడీ ఎందుకు ఖండించటం లేదన్నారు. భారత ఆర్థికవ్యవస్థ మృత ఆర్థిక వ్యవస్థ అని వ్యాఖ్యానించినా ఖండించటం లేదన్నారు. దిగుమతులపై అమెరికా 50 శాతం పన్నులు పెంచినా బీజేపీకి పట్టడం లేదని తెలిపారు. ప్రయివేటు విద్యాసంస్థల విద్యార్థులు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్న విషయాన్ని బీజేపీ నేతలు గ్రహించాలన్నారు. బీజేపీది గాడ్సే మనస్థత్వం...బీజేపీది గాడ్సే మనస్థత్వం అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. ప్రాణనష్టం జరిగినప్పుడు స్పందించాల్సింది పోయి అనుచిత వ్యాఖ్యలు చేయటం బీజేపీ నేతలకే చెల్లిందన్నారు. బీజేపీ వెలివేసిన పార్టీ... ఆదో పాసిస్ట్ పార్టీ అని సీపీఐ(ఎంఎల్) మాస్లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు వ్యాఖ్యానించారు. హిట్లర్ పంథాను అనుసరించే పార్టీ అన్నారు. ఓట్ల దొంగతనం చేసి అధికారంలోకి వచ్చిన పార్టీగా పేర్కొన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో ఎలాంటి పాత్రలేని పార్టీ బీజేపీ అని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ వ్యాఖ్యానించారు. బీజేపీకి ఏనాడూ ప్రజా సమస్యలపై పోరాడిన నేపథ్యం లేదన్నారు. విధ్వంసాలు చేసి ప్రాణాలు తీయటాన్ని ఖండిస్తూ ప్రదర్శన చేస్తే సున్నితమైన విషయాన్ని రాజకీయం చేయటం బీజేపీకే చెల్లిందని బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అన్నారు. కమ్యూనిస్టులు ఏ అధికారం కోసం పోరాటాలు చేస్తున్నారో చెప్పాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో ఇజ్రాయిల్ యుద్ధకాండకు వ్యతిరేకంగా లక్షలాది మంది ప్రజలు రోడ్ల మీదకు వచ్చి శాంతి ర్యాలీలు నిర్వహిస్తుంటే కనిపించటం లేదా? అని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో అఖిలపక్షాల నేతలు వై. విక్రమ్ అవుల అశోక్ శింగు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యల సాగుకు అమెరికా షాక్

**ఏలూరు :** అమెరికా రొయ్యల దిగుమతులపై అదనంగా 25% సుంకం విధించడంతో భారతదేశంలోని ఆక్వా రైతులకు, వ్యాపారులకు భారీ దెబ్బ తగిలింది. ఈ కొత్త సుంకాల వల్ల దేశంలో రొయ్యల సాగు రంగం భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన నెలకొంది. మన రొయ్యల ధరలు పెరిగితే, ఈక్వెడార్ లాంటి దేశాలు ఆ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ సంక్షోభం నుంచి బయటపడాలంటే భారత్ ఎలాంటి చర్యలు తీసుకోవాలి?ఇప్పటికే మన దేశ రొయ్యల ఎగుమతులపై అమెరికా 8% వరకు యాంటీ-డంపింగ్, కౌంటర్‌వైలింగ్ సుంకాలను విధిస్తోంది. ఇప్పుడు కొత్తగా విధించిన 25% సుంకం కలవడంతో మొత్తం పన్ను భారం 33%కి పెరిగింది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న ఈ టారిఫ్‌లను ప్రకటించడానికి ముందు ఈ సుంకం కేవలం 7.5% మాత్రమే ఉండేది. 2011 నుంచి 2023 వరకు, భారత రొయ్యల సాగు రంగం ఏటా సగటున 18% వృద్ధిని నమోదు చేసింది. ఈ అద్భుతమైన వృద్ధికి ప్రధాన కారణం ఎగుమతులే. ముఖ్యంగా అమెరికా నుంచి ఉన్న అధిక డిమాండ్ ఈ వృద్ధికి కీలక పాత్ర పోషించింది. 2023-24లో భారతదేశం అమెరికాకు ప2.5 బిలియన్ల విలువైన రొయ్యలను ఎగుమతి చేసింది. ఇది అమెరికా మొత్తం రొయ్యల దిగుమతుల్లో దాదాపు 38% వాటా. ఈక్వెడార్ (21%), ఇండోనేషియా (17%), వియత్నాం (11%) మన తర్వాత స్థానాల్లో ఉన్నాయి.అయితే, ఇప్పుడు పోటీ తీవ్రంగా మారింది. ఈక్వెడార్ ప్రస్తుతం 18% సుంకాన్ని మాత్రమే ఎదుర్కొంటోంది. ఇండోనేషియాకు 35% నుంచి 25.3%కి, వియత్నాంకు 46% నుంచి 20%కి సుంకాలు తగ్గాయి.భారత్‌కు మాత్రం సుంకం 33%కి చేరడంతో, మన అతిపెద్ద పోటీదారు అయిన ఈక్వెడార్‌తో పోలిస్తే 14-15 శాతం ప్రతికూలత ఏర్పడింది. ఈ భారీ సుంకాల అంతరం అమెరికా మార్కెట్‌లో మన పోటీతత్వాన్ని, వాటాను తగ్గించే ప్రమాదం ఉంది. దీనివల్ల మన ఎగుమతిదారులు, ప్రాసెసింగ్ కంపెనీలు, రైతులపై తీవ్ర ఒత్తిడి పడుతుంది.ఈ సుంకాల పెంపుకు ముందే భారత దేశంలో రొయ్యల రైతులు అధిక ఉత్పత్తి ఖర్చులతో సతమతమవుతున్నారు. మొత్తం ఉత్పత్తి ఖర్చులో 60% వరకు రొయ్యల మేతకే పోతుంది. గత మూడేళ్లలో మేత ధరలు 25-30% పెరిగాయి. దీనికి కారణం చేపల పిండి, సోయాబీన్ వంటి మేత పదార్థాల ధరలు పెరగడం, రూపాయి విలువ తగ్గడం.తెల్ల రొయ్య సాగు చేసే చిన్న, మధ్య తరగతి రైతులకు సగటు ఉత్పత్తి ఖర్చు కిలోకు ?280- ?300కి చేరింది. అయితే, కిలో సగటు అమ్మకపు ధర ?340 నుంచి ?360 మధ్య ఉంది. దీంతో లాభాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఒకవేళ అమ్మకపు ధర ?280 కన్నా తగ్గితే, చాలా మంది రైతులు నష్టాల్లో కూరుకుపోతారు.ప్రస్తుతం పండుగల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఎగుమతి కోసం స్టాక్ చేస్తున్న నేపథ్యంలో, భారత ఎగుమతిదారులు ఈ అదనపు సుంకాల భారాన్ని భరించాల్సి రావచ్చు. ఇది వారి లాభాలను మరింత తగ్గిస్తుంది. చివరికి ఈ ప్రభావం తక్కువ లాభాలతో పనిచేస్తున్న రైతులపై పడుతుంది.ఈ సంక్షోభం దేశంలో రొయ్యల సాగుకు కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. మన రాష్ట్రం దేశంలో మొత్తం రొయ్యల ఉత్పత్తిలో 82% కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. ఆ తర్వాత ఒడిశా, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, గుజరాత్ వంటి రాష్ట్రాలు ఉన్నాయి.ఇది కేవలం తీర ప్రాంతాలకే పరిమితం కాదు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద హర్యానా, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో ఉప్పునీటి ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహిస్తున్నారు. ఈ రాష్ట్రాల్లోని రైతులు తమ లవణీయత గల భూములను సాగుకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఎగుమతులు నిలిచిపోతే, కొత్తగా ఈ రంగంలోకి వచ్చిన ఈ రైతులు అమెరికా సుంకాలు తగ్గించడం కోసం ప్రభుత్వం చర్చలు జరపడం ఒక మార్గం. ఒకవేళ అధిక సుంకాలు కొనసాగితే, భారత్ ఈ సంక్షోభాన్ని ఒక హెచ్చరికగా తీసుకోవాలి.రొయ్యల ఎగుమతి మార్కెట్లను విస్తరించుకోవాలి. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవాలి, దేశీయంగా రొయ్యల వినియోగాన్ని ప్రోత్సహించాలి.అమెరికాను మించి తూర్పు ఆసియా, యూరోపియన్ యూనియన్, యూకే, పశ్చిమ ఆసియా లాంటి మార్కెట్లపై దృష్టి పెట్టాలి. ఇటీవల భారత్-యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలోని సుంకాల ప్రయోజనాలను ఉపయోగించుకుని యూకేకు రొయ్యల ఎగుమతులను పెంచుకునే అవకాశం ఉంది.రొయ్యలకు బ్రాండింగ్ కల్పించి, విదేశీ మార్కెట్లలో అభివృద్ధి చేయడంలో మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ కీలక పాత్ర పోషించవచ్చు. చిన్న రైతులకు రుణ సౌకర్యాలు, బీమా సౌకర్యాలు మెరుగుపరచాలి.దేశంలో రొయ్యల వినియోగాన్ని పెంచడం కూడా అంతే అవసరం. రొయ్యల పోషక విలువలను ప్రచారం చేయడం ద్వారా భారతీయ మాంసాహార ప్రియులకు చేరువ చేయవచ్చు.

# గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ విస్తరణ





**తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కార్యాలయాన్ని ప్రారంభించారు**

శేరిలింగంపల్లి

విస్తరణతో హైదరాబాద్ ప్రపంచ సాంకేతిక ఇన్నోవేషన్ కేంద్రంగా ఉన్న స్థానం మరింత బలపడింది, అని డి. శ్రీధర్ బాబు, ఐటీ, ఈ సీ, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన వ్యవహారాల శాఖ మంత్రి, తెలంగాణ ప్రభుత్వం, %హూజాజూూఎం% విస్తరించిన గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభిస్తూ అన్నారు. సర్వీస్ ఆధారిత కంపెనీలను నడపడం తేలిక, కానీ ప్రొడక్ట్ ఆధారిత కంపెనీలు ఎక్కువ సవాళ్లు ఎదుర్కొంటాయి. హైదరాబాద్ టెక్ హబ్‌గా పెరుగుతున్న గుర్తింపు ప్రశంసనీయం.సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ ఎగుమతుల్లో తెలంగాణను అగ్రస్థానంలో ఉంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని తెలిపారు. కంపెనీలు యూనికార్న్ స్థాయిని సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కృత్రిమ మేధస్సు సాంకేతికత, పరిపాలనపై వేగంగా చూపుతున్న ప్రభావాన్ని ప్రస్తావిస్తూ, విద్యార్థులు వృత్తి నిపుణుల కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కోర్సులను అందించే ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.గతంలో మూడు మాత్రమే ఉన్న యూనికార్న్లు ఇప్పుడు హైదరాబాద్‌లో 30-40కి పెరిగాయని,400 సీట్లు ఉన్న ఈ కొత్త కార్యాలయం సామర్థ్యం భవిష్యత్తులో 4-6 రెట్లు పెరిగి రాష్ట్రం, నగరానికి మరింత గుర్తింపును తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.యూకే ప్రధాన కేంద్రంగా ఉన్న ఈ గ్లోబల్ ఒరాకిల్ భాగస్వామి,ఐటీ సేవల సంస్థ, హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న 200 మంది సిబ్బందిని వచ్చే రెండు సంవత్సరాల్లో 500 మందికి పైగా పెంచాలని ప్రణాళికలు ప్రకటించింది.ఈ విస్తరణలో భాగంగా అత్యాధునిక 400 సీట్ల సామర్థ్యంతో కూడిన కొత్త సౌకర్యాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌లో జోడించడం ద్వారా, హైదరాబాద్‌ను ఒరాకిల్ క్లౌడ్, ఇ ఆర్ పి, ఏఐ ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫర్మేషన్ సర్వీసులకు వ్యూహాత్మక కేంద్రంగా మరింత బలపరిచింది. కోలాబొరేటివ్ ఇన్నోవేషన్ పాడ్స్, సెక్యూర్ డెలివరీ జోన్స్, హైబ్రిడ్ వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో కూడిన ఈ కొత్త సెంటర్, ఏపీఏసీ, ఈఎంఈఏ, నార్త్ అమెరికా ప్రాంతాల కస్టమర్లకు అధిక నాణ్యత,విస్తృతమైన భవిష్యత్తుకు సిద్ధమైన సొల్యూషన్లను అందించే సామర్థ్యాన్ని పెంచుతుంది.ఈ ఇన్నోవేషన్ సెంటర్ మా ప్రయాణంలో ఒక పెద్ద మైలురాయి.ఇది మాకు గ్లోబల్ కస్టమర్లకు మరింత సమర్థవంతంగా మద్దతు ఇవ్వడమే కాకుండా, కొత్త సాంకేతికతలలో మార్పును నడిపే స్థితిని కల్పిస్తుంది, అని ప్రవీణ్ రెడ్డి బద్దం,ఛైర్మన్, అన్నారు.ఈ పెట్టుబడి కేవలం పరిమాణం గురించే కాదు అధిక నాణ్యత, చురుకైన, ప్రభావవంతమైన పరిష్కారాలను అందించడమే లక్ష్యం.ప్రపంచ దృష్టితో ఆలోచించి, స్థానికంగా అమలు చేసే భవిష్యత్తు సిద్ధ బృందాన్ని మేము నిర్మిస్తున్నాము అన్నారు.

# మేడారానికి రైలు దిశగా అడుగులు



**వరంగల్ :** మేడారానికి రైలు మార్గం వేయాలని.. అది కూడా మణుగూరు నుంచి వేయాలని ఎంపీ ఈటెల రాజేందర్ కేంద్రానికి రిక్వెస్ట్ చేశారు. 15 ఏళ్ల నుంచి ఈ ప్రతిపాదన ఉందని.. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించి నిర్ణయం తీసుకోవాలని ఈటెల కోరారు. ఈ రైల్వే లైను అందుబాటులోకి వస్తే.. విజయవాడ, ఖమ్మం, కొత్తగూడం నుంచి వచ్చే వారికి ప్రయాణ సమయం, ఖర్చులు తగ్గే అవకాశం ఉందంటున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర.. తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి గాంచింది. రెండేళ్లకు ఒకసారి జరిగే వన దేవతల జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక.. పక్క రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. సుమారు కోటికి మందికి పైగా భక్తులు.. తల్లులను దర్శించుకుని.. మొక్కులు చెల్లించుకుంటారు. నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహిస్తారు. ఈ వేడుక కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ కూడా కేటాయిస్తుంది. ఈక్రమంలో తాజాగా పార్లమెంటు సమావేశంలో మేడారం జాతర గురించి కీలక అంశం చర్చకు వచ్చింది. మేడారానికి రైలు మార్గం మరోసారి తెర మీదకు వచ్చింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.. మేడారానికి రైలు మార్గం వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే ఈ ప్రతిపాదన ఇప్పటిది కాదు.. గత 15 ఏళ్ల నుంచి సాగుతుంది. భద్రాద్రి జిల్లా మణుగూరు నుంచి తాడ్వాయి(మేడారం) మీదుగా రాఘవపురం వరకు కొత్త రైల్వే లైను వేయాలని ఈటల రాజేందర్ కోరారు. బుధవారం నాడు పార్లమెంట్‌లో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ఆయన ప్రస్తావించారు. అలానే మేడారాన్ని జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని రిక్వెస్ట్ చేశారు.మేడారానికి రైల్వే లైను ప్రతిపాదన గత 15 ఏళ్లుగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం గనుక దీనికి అనుమతిస్తే.. వరంగల్‌లో ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాల అభివృద్ధితో పాటుగా సింగరేణి నుంచి బొగ్గు, ఇతర అటవీ ఉత్పత్తులను రవాణా చేయడం సులభం అవుతుంది. దీనితో పాటుగా వరంగల్, కాజీపేట రైలు మార్గాలు సైతం మణుగూరుకు కలిసే అవకాశం ఉంది. పైగా ఈ రైల్వే లైను ప్రతిపాదన ఆమోదం పొందితే మణుగూరు నుంచి తాడ్వాయి వరకు ఇకో టూరిజం అభివృద్ధికి బాటలు పరిచినట్లు అవుతుంది.ఈ రైల్వే లైను అందుబాటులోకి వస్తే.. ఇతర రాష్ట్రాల నుంచి మేడారం జాతరకు వచ్చే భక్తులకు సమయం, ఖర్చులు తగ్గుతాయి. ఖమ్మం, కొత్తగూడెం, విజయవాడ నుంచి జాతరకు వచ్చే భక్తులు వరంగల్ నుంచి కాకుండా.. డైరెక్ట్‌గా మణగూరు నుంచి మేడారం వేళ్లే అవకాశం లభిస్తుంది. ఈ రైల్వే లైను కోసం కేంద్రం సర్వే జరపగా.. మూడు మార్గాలను ప్రతిపాదించారు. దీనిలో ఏదో ఒకదానికి కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉందంటున్నారు. ఈ రైల్వే లైన్‌కున్న ప్రధాన అడ్డంకి ఏదంటే.. అటవీ శాఖ నుంచి భూములు సేకరించడమే అంటున్నారు అధికారులు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

తాడిబోయిన రామస్వామి యాదవ్



శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలో గల వివేకానంద సేవా సంఘం వృద్ధుల ఆశ్రమంలో మెడికవర్ హాస్పిటల్స్,చందానగర్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం గం. 9.00 ల నుండి మధ్యాహ్నం గం. 1.00 వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, దంత, రక్తపోటు, షుగర్, పల్స్, ఈ.సి.జీ. ప్యాప్స్మియర్ ( గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) మొదలగు పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ భార్గవ్ (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ అబ్రహం లింకన్ (ఆంకాలజిస్టు), డాక్టర్ షమీర్(కొ డెంటల్) తదితరులు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ...మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు అని అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం కావున,కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం, యోగ,ధ్యానము,నడక,కనీసం 40 నిమిషాలు చేయాలి.సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్,పాలు,పాల ఉత్పత్తులు,చేపలు,గ్రుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాల ని తెలిపారు.సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్,పొగాకు,పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల ని తెలిపారు. అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి,వారి సూచనలు, సలహాలు పాటించి, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు.మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాల ని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో ఆశ్రమ నిర్వాహకులు సుందర ప్రసాద్, సంఘ సేవకుడు వెంకట్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, విష్ణు ప్రసాద్,హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరంలో వృద్ధులు,పిల్లలకు 90 మందికి వైద్యసేవఅందించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు.

## అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి పండుగ

అబ్దుల్లాపూర్ మెట్టు



అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి పండుగ. తనకు ఏ కష్టం వచ్చినా నేనున్నాను అనే నమ్మకాన్ని తన సోదరుడు కల్పిస్తాడనే ధీమాతో సోదరి, తన సోదరి ఆశీస్సులు తనపై అన్నివేళలా ఉంటే అన్నింటిలో విజయం సాధిస్తానని బలమైన విశ్వాసం సోదరుడు కలిగి ఉంటాడు. ఇది రాఖీ పండుగకు ఉన్న ప్రత్యేకత. రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలో నివసిస్తున్న మహిళలు, యువతులు, విద్యార్థినీలు తమ సోదరుడికి రాఖీ కట్టి స్వీట్లు తినిపించి అతనిపై తనకున్న ఆప్యాయతను తెలియజేశారు. అలాగే వారు కూడా తమ సోదరికి ధన రూపంలో లేదా వస్తు రూపంలో ఏదైనా కానుకను అందజేసి ఆమె ఆశీర్వాదాలు తీసుకున్నారు. హయత్ నగర్ లోని శుభోదయ కాలనీలో దార్ల.అక్షిత అనే చిన్నారి తన సోదరుడు దార్ల. హర్షవర్ధన్ కు రాఖీ కట్టి స్వీట్లు తినిపించింది.ఈ సందర్భంగా ఆ బాలుడు తన సోదరి కాళ్ళకు నమస్కారం చేసి తన సోదరి ఆశీర్వాదం తీసుకున్నాడు.

# హైదరాబాద్ నగరానికి ఏమైంది?

హైదరాబాద్

ఎంత మంది పాలకులు మారినా ఏమున్నది గర్వకారణం.. ఒక్క భారీ వర్షానికే హైదరాబాద్ మునుగుతున్నది నిజం అని హైదరాబాదీలంతా నెత్తినోరు కొట్టుకుంటున్న పరిస్థితి. విశ్వనగరం అంటూ నాలాలు మూసేసి.. చెరువులను కబ్జా చేసి.. ఎక్కడికక్కడ నీటి ప్రవాహాలకు అడ్డంగా నిర్మాణాలు ఇల్లు కట్టడంతో చిన్న వానకే హైదరాబాద్ మునుగుతోంది. భారీ వర్షాలకు ఇక హైదరాబాద్ అంతా జలమయం అవుతోంది.హైదరాబాద్ నగరాన్ని మరోసారి భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. నగరవ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమవుతోంది. ముఖ్యంగా మూసీ నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు అధికారులు హై అలెర్ట్ జారీ చేశారు.వరుసగా కురుస్తున్న వర్షాలతో హిమాయత్‌సాగర్ జలాశయంలోకి భారీగా వరద నీరు చేరుతోంది. జలాశయం పూర్తిగా నిండటంతో అధికారులు గేట్లు ఎప్పుడైనా తీయొచ్చని హెచ్చరికలు జారీ చేశారు. దీనివల్ల మూసీ నదిలోకి నీటి ప్రవాహం మరింతగా పెరగనుంది. దీంతో మూసీ పరివాహక ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశాలు ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మూసీ పరివాహక ప్రాంతమైన చంద్రాయణగుట్ట, ఎగ్జిబిషన్ గ్రౌండ్, అంబర్‌పేట, మలక్‌పేట, ముసరాంబాగ్, చాదర్ ఘాట్, కాచిగూడ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అత్యంత జాగ్రత్త వహించాలన్న విజ్ఞప్తి చేశారు. అవసరమైతే తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి అత్యవసర సహాయం అవసరమైనా వెంటనే హెల్ప్‌లైన్ నంబర్ 040-21111111 ను సంప్రదించవచ్చని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. ఈ నంబరుకు ఫోన్ చేస్తే వరద ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకొని తక్షణ సహాయం అందిస్తాయి.

**ఈ జాగ్రత్తలు తీసుకోవాలి**

ముంపు ప్రాంతాల్లో ఉండే వారు ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. విద్యుత్ సరఫరా పరికరాల నుండి దూరంగా ఉండాలి. ప్రభుత్వ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి. పిల్లలను ఒంటరిగా బయటకు పంపకూడదు. అవసరమైతే ఎలాంటి సంకోచం లేకుండా హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలిహైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మీ జాగ్రత్తే మీ రక్షణ. సహాయానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది.



# రవితేజ 'మాస్ జాతర' టీజర్ వచ్చేది అప్పుడే..




మాస్ మహారాజ కథానాయకుడు రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర' శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగస్టు 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. నేడు రాఖీ పండుగా సందర్భంగా మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ టీజర్‌ను ఆగస్టు 11న ఉదయం 11.08 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.




# ఫీల్ గుడ్ లవ్ స్టోరీ 'మరొక్కసారి' ఫస్ట్ లుక్

నరేష్ అగస్త్య, సంజనా సారథి ప్రధాన పాత్రల్లో నటించిన ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ 'మరొక్కసారి'. బి.చంద్రకాంత్ రెడ్డి నిర్మాత. నితిన్ లింగుట్ల దర్శకత్వం వహించాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా.. పోస్ట్ ప్రొడక్షన్ పనులను కంప్లీట్ చేసుకుంటోంది. ఈ క్రమంలోనే తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. 'మరొక్కసారి' మూవీకి భరత్ మాంచిరాజు సంగీతాన్ని అందించారు. అందమైన ప్రేమకథా చిత్రానికి విజువల్స్ మరింత అందాన్ని తీసుకురాబోతోన్నాయి. ఈ చిత్రాన్ని కేరళ, సిక్కిం, టిబెట్ సరిహద్దు ప్రాంతాల్లో చిత్రీకరించారు. 5,430 మీటర్ల ఎత్తులో ఉండే గురుడోంగ్మార్ నదిలో షూటింగ్ చేసిన ఏకైక, మొట్టమొదటి భారతీయ సినిమాగా 'మరొక్కసారి' నిలిచింది.

# పెద్దితో స్టెప్పులేసేది ఈ పిల్లే



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చివరిగా గేమ్ ఛేంజర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. టాప్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలైంది.. కానీ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. బాక్సాఫీస్ దగ్గర ఫ్లాప్ గా నిలిచిన ఈ సినిమా తర్వాత చరణ్ ఫ్యాన్స్ ఆయన నుంచి అదిరిపోయే పాన్ ఇండియా హిట్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబు తో కలిసి సినిమా అనౌన్స్ చేశాడు చెర్రీ. సుకుమార్ దగ్గర శిష్యరికం చేసిన బుచ్చిబాబు తొలి సినిమాతోనే సంచలన విజయాన్ని సొంతం చేసుకున్నాడు. కొత్త హీరో,కొత్త హీరోయిన్ తో తెరకెక్కిన ఉప్పెన సినిమా ఏకంగా రూ. 100కోట్లకు పైగా కలెక్ట్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఆతర్వాత చాలా గ్యాప్ తీసుకున్న బుచ్చి బాబు ఇప్పుడు చరణ్ తో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా రూరల్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిస్తున్నాడు. అలాగే ఈ మూవీ పెద్ది అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. మొన్నామధ్య పెద్ది నుంచి టైటిల్ గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. అదేవిధంగా ఈ సినిమాలో చరణ్ కు జోడీగా బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ జెట్ స్పీడ్ తో జరుగుతుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ కు సంబంధించిన వార్త చాలా రోజులుగా సోషల్ మీడియాను షేక్ చేస్తుంది. చరణ్ తో స్పెషల్ సాంగ్ చేయడానికి ఓ స్టార్ హీరోయిన్ ను సెలక్ట్ చేశారనేది ఆ వార్త. అయితే ఆమె ఎవరు అన్నది ఇంతవరకూ రివీల్ కాలేదు.. దాంతో ఎవరికి నచ్చిన హీరోయిన్ పేరు వారు రాసుకుంటున్నారు. చరణ్ తో స్టెప్పులేయడానికి బాలీవుడ్ నుంచి హీరోయిన్ ను దింపుతున్నారని కొందరంటుంటే మరికొందరేమో మన టాలీవుడ్ స్టార్ హీరోయినే చరణ్‌తో డాన్స్ చేయనుందని బల్ల గుద్ది చెప్తున్నారు. ఆ లిస్ట్ లో కాస్త గట్టిగా వినిపిస్తున్న పేరు సమంత. ఇప్పటికే ఈ చిన్నది పుష్ప రాజ్ పక్క "ఉ అంటావా మామ.." అంటూ ఊపేసింది. దాంతో ఇప్పుడు చరణ్ పక్కన కూడా ఈ అమ్మడే స్టెప్పులేసేది అని చెప్తున్నారు. ఇండస్ట్రీ ఇన్ సైడ్ టాక్ కూడా అదే.. దాంతో ఫ్యాన్స్ కాస్త గట్టిగానే ఫిక్స్ అయ్యారు. ఇక రెహామాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో ఆ స్పెషల్ సాంగ్ ను ఉత్తరాంధ్ర స్టైల్ లో ఉంటుందని మరో టాక్..



# ఓనం లిరికల్ సాంగ్ రిలీజ్

'క' సినిమాతో అసలు సిసలైన హిట్ కొట్టిన కిరణ్ అబ్బవరం దిల్‌రూబా చిత్రంతో బాక్సాఫీస్ వద్ద చతికిలపడ్డాడు. ప్రస్తుతం ఇతడు కె– ర్యాంప్ సినిమా చేస్తున్నాడు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ పతాకాలపై రాజేష్ దండా, శివ బొమ్మక్ నిర్మిస్తున్నారు.

ఓనం సాంగ్..

నేడు (ఆగస్టు 9) రాఖీ పండగను పురస్కరించుకుని కె– ర్యాంప్ నుంచి ఓనమ్ లిరికల్ వీడియో సాంగ్ రిలీజ్ చేశారు. 'ఇన్‌స్టా ఆపేశానే.. ట్విటర్ మానేశానే.. నీకే ట్యాగ్ అయ్యానే మలయాళీ పిల్ల..' అన్న లిరిక్స్‌తో పాట మొదలైంది. చేతన్ భరద్వాజ్, సాహితి చాగంటి ఈ పాట ఆలపించారు. చేతన్ భరద్వాజ్ సంగీతం అందించాడు. సురేంద్ర కృష్ణ లిరిక్స్ సమకూర్చాడు. పాట కలర్‌ఫుల్‌గా ఉంది. కిరణ్ ఎనర్జిటిక్‌గా డ్యాన్స్ చేశాడు. కె ర్యాంప్ సినిమా విషయానికి వస్తే.. ఈ మూవీ అక్టోబర్ 18న విడుదల కానుంది.

# సీమంతం గ్లింప్స్.. రక్తపు మడుగులో గర్భిణీ



టీ.ఆర్ డ్రీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'C–మంతం' ఈ మూవీ నుంచి గ్లింప్స్‌ను చిత్ర బృందం శనివారం (ఆగస్టు 9న) విడుదల చేసింది. ఈ గ్లింప్స్ ఇప్పటికే సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. క్లాసిక్ థ్రిల్, ఎమోషనల్ డెప్త్ కలగలిసినట్లుగా కనిపించే ఈ గ్లింప్స్‌లో విజువల్స్, నేపథ్య సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా గర్భిణీ మహిళ చేతులు వెనక్కి కట్టిన దృశ్యం.. రక్తపు మడుగు ఒళ్లు గగుర్పొడిచే విధంగా ఉంది. దర్శకుడు సుధాకర్ పాణి ఈ సినిమాను కొత్తగా చూపించడానికి ప్రయత్నించారని గ్లింప్స్‌తోనే అర్థమవుతోంది ప్రశాంత్ టాటా నిర్మాతగా, గాయత్రీ సౌమ్య గుడిసెవా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సంగీత దర్శకుడు ఎస్. సుహాస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ గ్లింప్స్‌కు మరింత బలాన్ని చేకూర్చింది. ఈ మూవీ త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com